ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 355, పేజీలు : 12 వెల : 6.50

లక్నోలో కూలిన భవనం ముగ్గురు మృతి 9లో

ఈ రిపబ్లిక్‌డే పెరేడ్‌లో అన్నీ ప్రత్యేకతలే

# పశుసంక్షేమానికి గట్టి చర్యలు



## పశుసంవర్ధక రంగంలో విప్లవాత్మక మార్పులు
### పోస్టుల భర్తీకి వేగంగా కార్యాచరణ
### ప్రత్యేక అంబులెన్స్‌లు, సంచార వైద్యసేవలు: సిఎం జగన్

**విజయవాడ, జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** పాడిపశువులకు మెరుగైన వైద్యం,పుష్టికరమైన దాణా అందించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.దేశంలో మరే రాష్ట్రంలోని రీతిలో విప్లవాత్మక సం స్కరణలను పశుసంవర్ధక రంగంలో తీసుకుని వచ్చామన్నారు. అనారోగ్య,ఇతర ఆపత్కర పరిస్థితుల్లో పశువులకు అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇప్పుడున్న అత్యవసర సంచార వాహనాలకు తోడుగా మరిన్ని వెహికిల్స్ అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో కియోస్క్ ద్వారా పశుదాణా,మందులు ఇవ్వాలన్నారు. సీడ్,ఫీడ్,మెడికేషన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దాణా, విత్తనం విషయంలో నాసిరకానికి ఆస్కారం ఉండకూడదన్నారు. ఫీడ్,సీడ్ కియోస్క్‌ల ద్వారా రైతులకు ఇప్పటికే మందులను అందజేస్తున్నట్లు తెలిపారు.రైతులకు ఏదీ అవసరమో తెలియజేయాలన్నారు. నకిలీలకు అడ్డకట్ట వేయాలన్నారు.వైఎస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు అందిస్తున్న పశువుల కు ఇనాఫ్ ట్యాగ్ చేయించాలన్నారు.వైఎస్సార్ పశు నష్టం పథకం వివరాలు రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు.ఇదే సం దర్భంలో ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయం బీమా క్లెయిమ్స్ పరిష్కరించాలన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు,పశుసంవర్ధక శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇందుకు సంబం ధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. దీనిపై సీఎంవో అధికారులు దీనిపై జిల్లా కలెక్టరుల్లో సమన్వయం చేసుకోవాలన్నారు.వారికి స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.రైతు భరోసా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటరు 155251 పనిచేస్తున్నది,లేనిది ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేయాలన్నారు.గ్యారేంటీ,టెస్టెడ్, క్వాలిటీ అని ప్రభుత్వం ముద్రవేసి ఇస్తున్నామన్నారు.వీటిలో నాణ్యత లోపిస్తే అధికారులే బాధ్యత వహించాలన్నారు.వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ వెటర్నరీ ల్యాబ్స్ ఏర్పాటు వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు.ఇందుకు సంబంధించి కూడా భవనాలన్ని సిద్ధం కావాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కొత్తగా 21 ల్యాబ్ టెక్నిషియన్లు,21 ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టుల భర్తీకి సీఎం ఆమోదం తెలిపారు. వెటర్నరీ, అగ్రికల్చర్, హార్టికల్చర్ వీటన్నింటికి ఒకే కాల్‌సెంటరు,ఒకే నెంబరు ఉండాలన్నారు.108 తరహాలో పశువులకు వెటర్నరీ వైద్యసేవలను అందించేందుకు అంబులెన్స్‌లు అందుబాటులో ఉండాలన్నారు.నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ ఉండాలన్నారు నాడు,నేడు కింద రాష్ట్రంలోని అన్ని పశువైద్యశాలలను ఆధునీకరించాలని, అవసరమైన చోట నూతన నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.మత్స్యశాఖపై సీఎం జగన్ సమీక్షిస్తూ మత్స్యకార భరోసాను అర్హులైన అందరికి వర్తింపచేయాలన్నారు.అర్హులెవ్వరు ఈ పథకం కింద మిగిలిపోకూడదన్నారు.విశాఖ ఫిషింగ్‌హార్బర్ ఆధునీకరణపైన ఆధునీకరణ వేగంగా చేపట్టాలన్నారు. ఏపీ పిషరీస్ యూనివర్సిటి ఏర్పాటు పనులు వేగవంతంగా జరగాలన్నారు. మే నెలాఖరు నాటికి మత్స,వ్యవసాయ ఉత్పత్తులు స్థానిక వినియోగాన్ని వృద్ధి చేసే విధంగా చర్యలను చేపట్టాలన్నారు. జలశయాల్లో కేజ్ కల్చర్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఫేజ్-1కింద నిర్మించతలపెట్టిన జువ్వ దిన్నె, ఉప్పాడ, నిజాంపట్టణం, మచిలీపట్టణంల్లో పిషింగ్ హార్బర్ల పనులను వెంటనే మొదలు పెట్టాలన్నారు.ఫేజ్-2కింద బుడగట్లపాలెం, కొత్తపట్నం, బియ్యపుతిప్ప, పూడిమడక, మంచినీళ్ళపేటల్లో కొత్త పిషింగ్ హార్బర్ పనుల ప్రారంభ ప్రణాళికలను తక్షణం రూపొందించాలన్నారు. నాడు, నేడు పరిధిలోగుర్తించిన పశుసంవర్ధక ఆస్పత్రులకు నూతన ≫2




# ఆస్కార్‌కు చేరువలో.. 'నాటు.. నాటు'

### ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలోకి
### నామినేషన్ రేసులో 10 భారత్ చిత్రాలు

**లాస్‌ఏంజెల్స్,జనవరి 24:** భారీ టెక్నాలజీ విలువలతో దేశవిదేశాల్లోప్రకంపనలు సృష్టించిన ఎస్ఎస్ రాజమౌళి సినిమా ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటు పాటకు ఆస్కార్ అవార్డు లభించింది. ఇప్పటికే అమెరికాలో గోల్డెన్‌గ్లోబ్ అవార్డులు సొంతంచేసుకున్న ఈ పాటకు ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులుపెరిగారు. 95 అస్కార్ నామినేషన్స్‌లో నిలిచినసినిమాల జాబితాను మంగళవారం ఆస్కార్‌నిర్వాహకులుప్రకటించారు. ఈ జాబితాలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమానుంచి నాటునాటు పాట ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌గా నామినేట్ అయింది. ఇటీవలే కాలిఫోర్నియా వేదికగాజరిగిన గోల్డెన్‌గ్లోబ్ అవార్డుల్లో ఈ చిత్రంలోని నాటునాటుపాటకి ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌కేటగిరీలో మొదటి బహుమతిలభించిన సంగతి తెలిసిందే. చంద్రబోస్ రాసిన ఈ పాటకు ప్రముఖ సంగీతదర్శకుడు ఎంఎం కీరవాణి సంగీత దర్శకత్వం వహించారు. కేవలం గోల్డెన్ గ్లోబ్ అవార్డు ఒక్కటే కాదు. రెండు రోజుల క్రితం జపాన్ 46వఅకాడమీ అవార్డుల్లో ఔట్‌స్టాండింగ్ ఫారిన్ ఫిల్మ్ కేటగిరీలోనూ ≫2

# ఆరుగురికి జీవిత ఖైదు

### బడన్నపల్లి చెన్నారెడ్డి హత్యకేసు

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా ధర్మవరం మండలంలోని బడన్నపల్లి గ్రామానికి చెందిన ఎర్రగుంట చెన్నారెడ్డికి, కపాడం సూర్యనారాయణ కుటుంబాల మధ్య కక్ష్యలు ఉన్నాయి. 30 సంవత్సరాల క్రితం కపాడం సూర్య నారాయణ తండ్రి కపాడం నాగన్నను హత్య చేశారు. అందులో ఎర్రగుంట చెన్నారెడ్డి కూడా ముద్దాయిగా ఉన్నాడు. ఆ హత్య కేసును గతంలో కొట్టి వేయడం జరిగింది. చెన్నారెడ్డి గ్రామంలో స్టోర్ డీలర్‌గా ఉంటూ, వైఎస్‌ఆర్‌సిపి పార్టీ నాయకునిగా ఉన్నాడు. కపాడం సూర్యనారాయణ తన కొడుకులైన కపాడం గంగాధర్‌కు, నాగరాజుకు తన తండ్రి అయిన నాగమ్మను చంపిన చెన్నారెడ్డిపై కక్ష్య తీర్చుకోవాలని, రెచ్చగొట్టేవారు. ఆ క్రమంలో 29/11/2017 తేదీన బడన్నపల్లి గ్రామంలోని రామాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎర్రగుంట చెన్నారెడ్డితో కపాడం సూర్యనారాయణ అతని కుమారులు కపాడం గంగాధర్, కపాడం నాగరాజు, సూర్యనారాయణ భావగారైన దాసరి పెద్దన్న, అతని కుమారులు దాసరి శివయ్య, దాసరి గంగా ప్రసాద్, వాగ్వాదానికి దిగి నిన్ను చంపితే నీకు దిక్కెవరొస్తారో చూస్తాం అని హెచ్చరించడం జరిగింది. దాన్ని మనసులో పెట్టుకుని సూర్యనారాయణ, చెన్నారెడ్డిని మనం చంపకపోతే అతను గంగాధర్‌ను చంపుతాడు అని అందరూ కలిసి మాట్లాడుకుని చెన్నారెడ్డి హత్యకు ప్లాన్ చేశాడు. అందులో భాగంగా 6/12-2017న ఉదయం 9 గంటల సమయంలో చెన్నారెడ్డి తన టివిఎస్ మోపెడ్‌లో యూరియా బ్యాగుతోపాటు తోటకు పోతున్న విషయాన్ని గమనించి అతనిపై ఆరుగురు రెండు మోటారు సైకిళ్లలో వెంబడించి, చెన్నారెడ్డి తోట వద్ద అటకాయించి, కొడవళ్లతో ఇష్టాను సారంగా నరికి హత్య చేస్తుండగా, ఆ పొలంలో పనిచేస్తున్న చెన్నారెడ్డి భార్య భాగ్యలక్ష్మి, ≫2

# సంపదంతా వైన్స్, మైన్స్‌లోనే..



మంగళవారం కర్నూలులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్

### తీవ్ర ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం
### ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న సర్కార్
### మంచి పాలన అందించడంలో జగన్ విఫలం
### కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి దేవాన్స్ చౌహాన్

**కర్నూలు బ్యూరో,జనవరి 24,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించడంలో వైఫల్యం చెందారని కేంద్ర కమ్యూనికేషన్‌శాఖ మంత్రి దేవాన్స్ చౌహన్ అన్నారు. రెండురోజులు రాయలసీమ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి దేవాన్స్ చౌహన్ కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పర్యటించారు. మంగళవారం కర్నూలులోని ఏపి గెస్టహౌస్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడారు. జగన్ ప్రభుత్వం అంత ఫ్రీ ప్రభుత్వం అయిందని ఎద్దేవ చేశారు. ఇక్కడి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. కేంద్రం నుంచి వచ్చిన ఫండ్స్‌ను పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు వాడుకుంటుందని ఆరోపించారు. గ్రామ అబివృద్ధికి ఇచ్చిన కేంద్రం నిధులను ఈ ప్రభుత్వం కనీసం సమాచారం ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా వాడుకుందని విమర్శించారు. ఈ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందన్నారు. చివరికి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజారిందన్నారు. పరిపాలన అస్తవ్యస్తంగా తయారు కావడంతో రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వంపై మండిపడుతున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఒక్క సీట్ కూడా రాదని ఏపి ప్రజలు బిజెపికి మద్దతుగా నిలుస్తారని పేర్కొన్నారు. కేంద్రం లక్షల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి నిదులు ఇచ్చినా ఈ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తచేయలేదు కదా కనీస వసతులు కూడా కల్పించలేకపోయిందని దుయ్యబట్టారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని అయితే కేంద్రం ఇస్తున్న నిధులను ఈ ప్రభుత్వం సక్రమంగా వాడుకోవడం లేదన్నారు. ఆయుష్మాన్ కార్డు ఇవ్వకుండా ఆరోగ్యశ్రీ ఇచ్చారని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేదన్నారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాయలసీమ డిక్లరేషన్‌లో చెప్పినట్లు కేంద్రప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సిద్దేశ్వరం వద్ద కేంద్రం చేపడుతున్న ప్రాజెక్టు స్థానంలో తీగల వంతెన బదులు బ్రిడ్జి కమ్ బ్యారేజీ కావాలని ప్రజలు డిమాండ్‌కు కేంద్రం సుముకంగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదని టీజీ తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి కనీవినీ ఎరుగని రీతిలో సహకరిస్తుందని అయితే కేంద్రం పథకాల పేర్లు మార్చి రాష్ట్రం వాడుకోవడంపై కేంద్రం సీరియస్‌గా ఉందన్నారు. ఇక బిజెపి,జనసేన సంబంధాలు ఇప్పటిదాకా బాగానే ఉన్నాయని అధిష్టానం కూడా క్లియర్‌గా చెప్పడం జరిగిందని టీజీ స్పష్టత ఇచ్చారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, పార్థసారథి, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## జిఒ-1పై హైకోర్టు తీర్పు వాయిదా

**విజయవాడ, జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రహదారులపై,వీధి మలుపుల్లో అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు,ర్యాలీలు అనుమతి లేకుండా నిర్వహించకూడదంటూ విడుదల చేసిన జీవో నెం1పై మంగళవారం రాష్ట్ర హైకోర్టులో వాదనలు ముగిసాయి.ఈ కేసులో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత కుమార్ మిశ్రా ప్రకటించారు.జీవో నెంబరు1పై సస్పెన్షన్‌ను కొనసాగించాలని ఫిర్యాదు సిపిఐ రామకృష్ణ న్యాయవాది హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు.ఇందుకు ధర్మాసనం నిరాకరించింది. వేకేషన్ బెంచ్ ఈ కేసులో ఈ నెల 23 వరకు అంటే నిన్నటి వరకు స్టేను విధించింది,నిన్నటితో గడువు ముగిసింది.ఈ గడువు పెంపుకు ధర్మాసనం నిరాకరించింది.అంతే కాకుండా ఇది అత్యావసరంగా చేపట్టాల్సిన కేసు కాదని వేకేషన్ కోర్టు నిర్ణయాన్ని తప్పుపడుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. రోడ్‌షోల మీద, ర్యాలీ మీద ప్రభుత్వం ఎలాంటి నిషేదం విధించలేదని, నడిరోడ్డు మీద భారీగా జనాన్ని సమీకరించవద్దని మాత్రమే చెప్పిందన్నారు.ప్రజా రక్షణకు సంబంధించి ప్రభుత్వానికే పూర్తి అధికారమని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గుర్తు చేసారు.

# వాణిజ్య పన్నుల ఉద్యోగులు నలుగురిపై సస్పెన్షన్ వేటు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాణిజ్య పన్నుల విభాగానికి చెందిన నలుగురు ఉద్యోగులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది.ఈ విషయాన్ని వాణిజ్య పన్నుల శాఖా కమిషనర్ గిరిజా శంకర్ ప్రకటించారు. ప్రసాద్, మోహకుమార్, సంధ్య, గడ్డం ప్రసాద్‌లు వాణిజ్య పన్నుల విభాగంలో ఏసీటీవోలుగా పని చేస్తున్నారు. అవినీతికి చిరునామాలుగా మారిన వీరిపై వారి ఉద్యోగ పరిధిలో పలు ఆరోపణలు వచ్చాయి.లిఃత పూర్వక ఫిర్యాదులు ఉన్నతాధికారులకు అందాయి,పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.కొందరు ఏసీబీకి ఫిర్యాదు చేసారు.

ఈ నేపథ్యంలో వీరిపై విభాగపరంగా అంతర్గత విచారణను ఉన్నతాధికారులు నిర్వహించారు.దాదాపుగా వీరిపై వచ్చిన ఆరోపణలన్ని రుజువు కావడంతో వారిని సస్పెండ్ చేయాలని వాణిజ్యపన్నుల శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ ఆదేశాలను అనుసరించి నలుగురిని సస్పెండ్ చేసామని గిరిజా శంకర్ తెలిపారు.నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్‌తో వాణిజ్య పన్నుల శాఖలోని పలువురు సిబ్బందిలో వణుకు పుట్టింది.పలువురు అవినీతి ఆరోపణలు ఎదుర్కోంటున్నారు. వారిపైన అంతర్గత విచారణ జరుగుతుంది.

# 'లడ్డూ' కౌంటర్లకు భద్రత హుష్?




### సిసికెమెరాలతోనే సరిపెట్టేస్తున్న టిటిడి
### కార్పొరేషన్ నూతన సిబ్బందికి తెలియని మెలకువలు!!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే ప్రాధాన్యత,పవిత్రత ఉన్న "లడ్డూ"ప్రసాదాలు విక్రయశాల కౌంటర్లకు భద్రత తీసికట్టుగా తయారైంది. లడ్డూలు విక్రయించామా...ఆదాయం గడించామా!?అనే ధోరణిలో తిరుమలతిరుపతి దేవస్థానం అధికారులు కూడా పాలనసాగిస్తున్నారనే విమర్శలు భక్తుల నుంచేగాక భద్రత వర్గాల్లో కూడా వెల్లువెత్తుతోంది. లడ్డూవితరణశాలలో పూర్తిగా సిసికెమెరాలు ఏర్పాటుచేసి, వాటి పర్యవేక్షణతోనే లొసుగులు సరిచేసి కౌంటర్లు నిర్వహిస్తున్నారు. లడ్డూకౌంటర్లలో గతంలో ఓ ప్రైవేట్ ఏజెన్సీకి చెందిన ఉద్యోగులు విధులు నిర్వహించారు. వీరికితోడు పోటువిభాగం క్రింద టిటిడి శాశ్వత ఉద్యోగులు లడ్డూకౌంటర్లను, విధులు నిర్వహించే సిబ్బంది సేవలను పర్యవేక్షిస్తూ చిన్నచిన్న సూచనలు చేసేవారు. ఆ తరువాత ఏకంగా రెండు నెలలు శాశ్వత ఉద్యోగులను డిప్యూటేషన్‌పై లడ్డూ కౌంటర్లలో సేవలకు నియమించి లడ్డూలు భక్తులకు విక్రయించేలా చూశారు. వీరికున్న అనుభవం, అవగాహనతో లడ్డూకౌంటర్లకు వెనుకవైపు గేట్లు మూసివేసి తాళం వేసుకుని విధుల్లో ఉంటూ ముందువైపు కౌంటర్లలో లడ్డూలు విక్రయాలు, అం దించేవారు. ఇటీవల ఏకంగా లడ్డూకౌంటర్ల నిర్వహణను శ్రీలక్ష్మీశ్రీనివాస మాన్‌పవర్ కార్పొరేషన్‌ద్వారా నియమించుకుని లడ్డూకాంప్లెక్స్‌ల్లో విధులు నిర్వహింపజేస్తున్నారు. తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూ వితరణశాలలో గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి అంతస్తులో కలిపి దాదాపు 62వరకు కౌంటర్లు ఉన్నాయి. ఈ కౌంటర్లలో 12 వరకుకౌంటర్లు వివిధ రకాల అవసరాలకు సిసికెమెరాల కమాండ్ రూమ్‌లుగా, కవర్లు,కలకండ విక్ర యాలు, నిర్వహణ కార్యాలయంగా వినియోగిస్తున్నారు. మిగిలిన 50వరకు కౌంటర్లలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో 15,16కౌంటర్లు టిటిడి ఉద్యోగులకోసం, మొదటి అంతస్తులో 44,45 కౌంటర్లు ఆర్జితసేవల భక్తులకు చిన్నలడ్డూలు, పెద్ద లడ్డూలు,వడలు విక్రయించేందుకు నిర్వహిస్తున్నారు. ఇక ఉన్న కౌంటర్లలో మొదటిఅంతస్థులో 33నుంచి 45వరకు ఓవైపు,46నుంచి 62వరకు కౌంటర్లు మరోవైపు ఉన్నాయి. ఈ అన్ని కౌంటర్లలో కూడా భక్తులకు లడ్డూ లు విక్రయాలు జరుగుతాయి. రెండుషిఫ్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఆయా డ్యూటీవేళల్లో లడ్డూలువిక్రయించిన నగదును సంబంధిత అధికారులకు జమచేసి వెళతారు. అప్పటివరకుకౌంటర్లలోని సిబ్బందిదే నగదు, లడ్డూల జవాబుదారీ బాధ్యత.

**అవగాహనలేని కార్పొరేషన్ నూతన సిబ్బంది:** సహజంగానే తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులు ఇష్టదైవమ్ దర్శనం చేసుకుని ,కోరినన్ని లడ్డూలు పట్టుకెళ్ళామా అనే ధ్యాసతోనే ఉంటారు. ఇలా ఒక్కోకౌంటర్‌లో 25వరకు ట్రేలు అందిస్తుంటారు. 25 ట్రేలలో 1200వరకు లడ్డూలు ఉంటాయి. వీటిని విక్రయించిన నగదును డ్యూటీ ముగిసేవరకు కౌంటర్ సిబ్బంది తన కౌంటర్లలోని టేబుల్‌ర్యాక్‌లలో భద్రపరచుకోవాలి. ఈ నగదును జాగ్రత్తగా గమనిస్తూ భక్తులకు లడ్డూలు అందించాల్సి ఉంటుంది. కానీ సాయంత్రం 3 గంటలకు షిఫ్టుకు విధులకు వచ్చిన సిబ్బంది మాత్రం అర్థరాత్రి 1గంట వరకు లడ్డూలు విక్రయిస్తుంటారు. కొన్ని సందర్భాల్లో మాత్రమే 12గంటల నుంచి తెల్లవారుజామున 3.30గంటల వరకు కౌంటర్లు మూసివేసి సిబ్బంది కౌంటర్లలోనే తాళంవేసుకుని విశ్రాంతి తీసుకోవడం జరుగు ≫2



మంగళవారం జగిత్యాల జిల్లా మల్యాలలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం అభిమానులకు అభివాదం చేస్తున్న పవన్ కల్యాణ్

# బిజెపి కాదంటే ఒంటరి పోటీ

### తెలుగు ప్రజల కోసం తుది దాకా పోరాడుతా
### కొండగట్టు ఆలయంలో 'వారాహి'కి పూజలు జరిపిన పవన్ కల్యాణ్

**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం తాను తుది శ్వాసవరకు పనిచేస్తానని జనసేన అధినేత పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖపుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం తన ప్రచారరథం వారాహికి వాహన పూజలను వేద పండితులతో శాస్త్రోత్సకంగా నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను గతంలో కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకున్న అనంతరం వెళ్తున్న క్రమంలో పెద్ద విద్యుత్ తీగల ప్రమాదం ఉండి బయటపడ్డానని ఈ సంఘటనలో తాను సురక్షితంగా బయటపడడం శ్రీఆంజన్న స్వామివారి దయవల్లనే తిరిగి తెలంగాణ తల్లి గడ్డపై పునర్జన్మను పొందినట్లుగా పేర్కొన్నారు. తాను ఎంతగానో విశ్వసించే శ్రీ స్వామివారి సన్నిధిలోనే తన వారాహి వాహన పూజలు నిర్వహించేందుకు వచ్చానని ఆయన అన్నారు. ఎంతో పోరాట పటిమ కలిగిన తెలంగాణ ప్రాంత ప్రజలు, ఏపిలోని ప్రజల అభివృద్ధి కోసం జనసేన పోరాటం చేస్తుందని, ఏపిలో పొత్తుల అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తాము బిజెపితోనే ఉన్నామని, ఉంటామని, లేదంటే 2024లోఒంటరిగానైనా పోటీచేసి తీరుతామని పవన్‌కళ్యాణ్ వెల్లడించారు.ప్రజాస్వామ్యం ≫2



# ఆరోగ్య వర్సిటీ కొత్త రిజిస్ట్రార్‌గా రాధికా రెడ్డి

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా రాధికారెడ్డిని నియమించారు. ప్రభుత్వం ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.ఆమె విజయవాడ ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాలలో మానసిక వైద్య నిపుణురాలిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆమె డిప్యూటేషన్‌పై ఒంగోలు రిమ్స్‌లో డైరెక్టర్ ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం జాయింట డైరెక్టర్‌గా వెళ్లారు. గతంలో వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి రిజిస్ట్రార్ శంకర్ పనిచేసేవారు.గత ఏడాది జూలైలో ఆయన తన పదవికి స్వచ్ఛందంగా పనిచేసారు.దాంతో ప్రభుత్వం ఈ పోస్టు భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఐదుగురు వైద్యులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసారు.వారిలో అర్హత, అను భవం ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని ≫2




మంగళవారం న్యూఢిల్లీలో ఏరోఇండియా అపెక్స్ కమిటీ సమావేశంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ తదితరులు

# పశుసంక్షేమానికి గట్టి చర్యలు

≫భవనాలు,ఇప్పటికే వున్నవాటి ఆధునీకరణకు సంబంధించిన పనుల పురోగతిపై నివేదిక ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు.వైఎస్సార్ కడప జిల్లా ఊటుకూరులో కడక్‌నాథ్ పౌల్ట్రీ ఫాంను పునరుద్దరించాలనే ప్రతి పాదనపై తగిన రీతిలో స్పందించాలన్నారు.రాష్ట్రంలో ఈ వేస విలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అన్ని చర్యలను చేపడుతున్నట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.విజయవాడ,కృష్ణపట్నంలలో నిర్మాణంలో ఉన్న థర్మల్ యూనిట్లను వేగంగా పూర్తి చేయాలన్నారు.రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్తు ఆక్వా రైతులకు రాయితీపై ఇస్తున్న కరెంటు, ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్న కరెంటు సరఫరాపై అధికారులతో సీఎం జగన్ సమీక్షిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటికి నిధులను సకాలంలో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్న 15 యూనిట్లకు ఎటువంటి ఆవాంతరాలు లేకుండా చూసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదే శించారు. ఏపీ డెయిరీ డెవలప్‌మెంటు ఫెడరేషన్ కిందఉన్న డెయిరీలన్నీ కుదాపూర్తిగా నిర్వీర్యం అయిపోయాయన్నారు.అమూల్ భాగస్వా మ్యం ద్వారా ఈ పాడి పరిశ్రమరంగంలో మంచి మార్పులను వస్తాయని ఆశిస్తున్నామన్నారు. బదులు,బలహీనవర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.అందులో భాగంగానే వెఎస్సా ఆర్ చేయూత పథకాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నట్లు వెల్లడిం చారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు చెందిన 45 ఏళ్ళు నిండిన మహిళలకు వైఎస్సా ఆర్ చేయూత కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.చేయూత కింద నాలుగేళ్లలో ఒక్కొక్కరికి రూ.75వేలు ప్రయోజనం లభిస్తోందని తెలిపారు.45నుంచి 60ఏళ్లలోపు మహిళలకు ఏడాదికి రూ.18,500ల ప్రయో జనం లభిస్తుంది. రాజకీయ ఆర్థిక రంగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషనులు కల్పిం చారు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులు, పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల వికాసానికి కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే పాడిరంగాన్ని అభివృద్ది చేస్తుందన్నారు.ఈ రంగంలో ప్రధాన పాత్ర మహిళలది ఉయినందున వారికి వివిధ దిశల్లో ప్రోత్సాహన్ని ఇస్తామన్నారు.గ్రామీణాభివృద్ధి విస్తారంగా నిధులు కేటాయించామన్నారు. తమిళనాడు తరహాలో మొబైల్ యాంబులెటరీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అది .కారులు సీఎం జగన్‌కు వివరించారు. పశుసంవర్ధక రంగం అభివృద్ధికి ఉద్దేశించిన కార్యక్రమాల కార్యచరణను వేగవంతం చేయా లని సీఎం అధికారులకు కీలకాదేశాలు అందజే సారు.పశు సంవర్ధక శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చేందు చేపట్టిన కార్య చరణ వేగవంతంగా ఉండాలి.పశువైద్యసేవలు మెరుగ్గా ఉండాలని సీఎం అధికారులను సూచిం చారు. రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ఖాళీలుగా ఉన్న 6099 వెటర్నరీ డాక్టర్ల(వీహెచ్ఏ) పోస్టులను తక్షణం భర్తీ అంశం కార్యచరణలో ఉందన్నారు. ప్రజావసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉండకూడదన్నారు. ఉత్పత్తి రంగానికి ఇబ్బంది తలెత్తకూడ దన్నారు.ప్రభుత్వ పశువైద్యులు విధిగా నిర్ణయించిన తమకు నిర్ణయించిన షేడ్యూల్డ్‌ను అనుసరించి రైతు భరోసా కేంద్రాల్లో సేవలను అందించాలని ఆదేశించారు.

# 'నాటు..నాటు'

≫ అవార్డును ఆర్ఆర్ఆర్ దక్కించుకుంది. అవతార్:2, టాప్‌గన్, మావెరిక్ వంటి భారీ చిత్రాల్ని వెనక్కినెట్టి మరీ ఆర్ఆర్ఆర్ మూవీ అత్యుత్తమ విదేశీ చిత్రం కేటగిరీలో అవార్డునుసాధించింది. ఆస్కార్ నామినేషన్ రేసులో భారత్‌కిచెందిన మొత్తం 10 సినిమాలునిలిచాయి. రిషబ్‌శెట్టి నటించిన కాంతర సినిమా ఉత్తమచిత్రం, ఉత్తమనటుడు కేటగిరీల్లో ఆస్కార్‌నామినేషన్‌రేసులో నిలిచినా నిరాశే ఎదురైంది. ఆస్కార్ అవార్డులప్రధానోత్సవ కార్యక్రమం మార్చి 12న లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరగనుంది. ఆస్కార్‌నామి నేషన్స్ రేసులోనిలిచిన భారత సినిమాలు ఆర్ఆర్ఆర్, కాంతార, రాకెట్రీ, ఛల్లోషో, గంగూభాయికతి యావాడి, విక్రాంత్‌రోణ, దినంబి ఎఫెక్ట్, మి వసంతరావ్, తుజ్యాసాథీకహీహై, ఇరవిన్‌నిళల్ చిత్రాలు ఉన్నాయి. ఆర్ఆర్ఆర్‌లోని నాటునాటుపాటతో పాటు ఇదే కేటగిరీలో హోల్డ్‌మై హ్యాండ్(టాప్‌గన్ మావెరిక్), దిసీజ్‌లైఫ్(ఎవ్రిథింగ్, ఎవ్రీవేర్, ఆల్‌ఎట్ ఇన్స్), అప్లాజ్ (టెల్‌ఇట్‌లైక్‌ఎ ఉమన్; లిఫ్ట్‌మీ అప్(బ్లాక్‌పాంథర్: వకాండా ఫరెవర్)గీతాలు కూడా ఆస్కార్ తుదినామినేషన్లలో చోటుసాధించాయి. ఆర్ఆర్ఆర్‌లోని నాటునాటుపాటను రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలు ఆలపించారు. ఈ పాటకు ప్రేమ్‌రక్షిత్ సమకూర్చి నృత్యరీతులు ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణపొందాయి. మొత్తం 300 కిపైగా చిత్రాలు జాబితా కాగా ఉత్తమ ప్రమాణాలున్న చిత్రాలను ఓటింగ్ ద్వారా ఆస్కార్‌సభ్యులు తుది జాబితాకు ఎంపికచేసారు. రిజ్ అహ్మద్, అల్లిసన్ విలియమ్స్ వ్యాఖ్యాతలుగా కాలిఫోర్నియా వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. లగాన్‌తర్వాత మరో భారతీయ చిత్రం ఆస్కార్ అవార్డుకు నామినేట్‌కావడం గమనార్హం. అలాగే డాక్యుమెంటరీ ఫీచర్‌కేటగిరీలో షానూక్‌సేన్, ఆల్‌దట్‌బ్రెత్స్ డాక్యుమెంటరీ షార్ట్‌సబ్జెక్ట్ విభాగంలో ది ఎలిఫెంట్ విష్పర్స్ నామినేట్ అయ్యాయి.

ఉత్తమ చిత్రంగా అవతార్ దివే ఆఫ్ వాటర్, టాప్‌గన్: మావెరిక్, ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్, ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్, ఎల్విస్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్, దిఫేబుల్ మ్యాన్స్, టార్, ట్రయాంగిల్ ఆఫ్ శాడ్‌నెస్, ఉమెన్‌టాకింగ్ చిత్రాలునిలిచాయి. ఇక ఉత్తమ దర్శకుడుగా దిబన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్ చిత్రదర్శకుడు మార్టిన్‌మెక్‌డొనాగ్, ఎవ్రీథింద్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్ దర్శకుడు డానియెల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్‌లు దిఫేబుల్ మ్యాన్స్ స్టీవెన్ స్పీల్‌బర్గ్, టార్ దర్శకుడు టడ్‌ఫీల్డ్, ట్రయాంగిల్ ఆఫ్‌శాడ్‌నెస్ రూబెన్ ఆస్టాండ్‌లు నిలిచారు. ఇక ఉత్తమ నటుడుగా ఆస్టిన్ బట్లర్(ఎల్విస్), కొలినఫ్రారెల్ (దిబాన్షీస్ ఇనిషెరిన్), బ్రెడెన్ ఫ్రాసెర్(దివేల్), పాల్ మెస్కల్ (ఆఫ్టర్‌సన్), బిల్‌నిగీ(లివింగ్)లు నిలిచారు. ఉత్తమ నటిగా కేట్ బ్లాంషెట్(టార్), అన్నా డె ఆర్మాస్(బ్లాండ్), ఆండ్రియా రైజ్‌బరో(టులెస్లీ), మిషెల్ విలియమ్స్ (దిఫేబుల్‌మ్యాన్స్), మిషెల్ యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్) ఒరిజినల్‌సాంగ్స్ కేటగిరీలో నాటునాటునాటు (ఆర్ఆర్ఆర్ తెలుగు), అప్లాజ్ టెల్ ఇట్ లైక్ ఎ వుమన్, హోల్డ్‌మై హ్యాండ "(టాప్‌గన్ మార్వెరిక్), లిఫ్ట్‌మీ అప్ బ్లాక్‌పాంథర్, ది ఈజ్ ఎ లైఫ్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్) పాటలకు దక్కింది.

ఉత్తమ సహాయ నటుడుగా బ్రెన్డాన్ గ్లెసన్ దిబన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్, కాజ్‌వేలో బ్రెయిన్ టైరీ హెన్రీ, దిఫేబుల్‌మాన్స్‌లో జడ్‌హిర్చ్, దిబన్షీస్‌ఆఫ్ ఇనిషెరిన్ బేరీ కియోఘాన్, ఎవ్రీథింగ్ చిత్రంలో కిహుయ్ క్వాన్‌లు ఎంపికయ్యారు. ఉత్తమ సహాయనటిగా ప్లాక్‌పాంథర్ వకండ ఫరెవర్ చిత్రంలో అంజెలా బాస్సెట్, దివేల్ చిత్రంలో హాంగ్‌చ్యూ,ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్ చిత్రంలో కెర్రీ కాండన్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్‌సినిమాలో జామీలీ కర్టిస్, ఇదేసినిమాలో స్టెఫానీలకు దక్కాయి. ఇక ఉత్తమ కాస్ట్యూమ్స్ పరంగా మ్యారీ జోఫ్రెస్ బేబీలాన్, బ్లాక్ ఫాంథర్ రూథ్‌కార్టర్, ఎల్విస్‌లోని కేథరిన్ మార్టిన్, ఎవ్రీథింగ్‌ఎవ్రివేర్‌చిత్రంలోని షెర్లీ కురాట, మిసెస్ హారిస్ గోస్‌టు పారిస్ లో జెన్నీ బియావాన్‌లకు దక్కాయి. ఇక ఉత్తమ సౌండ్ ఎఫెక్ట్స్‌లో ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్, అవతార్ దివే ఆఫ్ వాటర్, ది బ్యాట్‌మాన్, ఎల్విస్, టాప్‌గన్ మావరిక్‌చిత్రాలకు లభించింది. ఇక ఉత్తమ స్క్రీన్‌ప్లేపరంగా మార్టిన్ మెక్‌డొనాగ్, డానిఎల్ క్వాన్, డానిఎల్ స్కీనెర్ట్, స్టీవెన్ స్పీల్‌బర్గ్, టోనీ కుష్నర్, టడ్‌ఫీల్డ్, రూబెన్ ఆస్టాండ్‌లకు లభించింది.

# 'లడ్డూ'కౌంటర్లకు భద్రత హుష్?

≫ తుంది. దీనివల్ల అటు నగదు, ఇటు లడ్డూప్రసాదాలు భద్రత ఉంది. ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా ,కౌంటర్లకు తాళం వేయకపోయినా లడ్డూలు,నగదు అపహరణకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లడ్డూకౌంటర్ల వితరణశాల పూర్తిగా సిసికెమెరాల నిఘాతోనే సరిపెట్టేస్తున్నారు. చిన్నచిన్న తప్పిదాలు, అజాగ్రత్త పెద్ద నష్టానికేగాక తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లే అవకాశం ఉందని టిటిడి పెద్దలు ఇప్పటివరకు గ్రహించలేకపోతున్నారు. తాజాగా సోమవారం అర్ధరాత్రి తిరుమలలోని లడ్డూవిక్రయ కౌంటర్ 36లో సుమారు 2లక్షల రూపాయలు నగదు అపహరణ జరిగింది. మధ్యాహ్నం వరకు ఈ విషయాన్ని టిటిడి ఆలయ వర్గాలు గోప్యంగానే పోలీసులకు ఫిర్యాదు చేయడం, సిసి కెమెరా పుటేజీలు పరిశీలించడం జరిగింది. తీరా నగదు చోరీకి పాతనేరస్తుడు సీతాపతి పాల్పడ్డాడని పోలీసులు గుర్తించారు. అయితే కౌంటర్‌లో కొత్తగా విధులు నిర్వహిస్తున్న యువ సిబ్బందికి ఇదీ మాయనిమచ్చలా మారింది.



# సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన సిఐడి చీఫ్ సంజయ్

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీ సిఐడి చీఫ్‌గా ఇటీవల ఎస్.సంజయ్‌ను ప్రభుత్వం నియమించింది. నూతనంగా నియమితులైన ఆయన సిఎం క్యాంపు కార్యాలయం సిఎం జగన్‌ను కలిసారు.



# గవర్నర్‌కు గణతంత్ర వేడుకల ఆహ్వానం అందించిన సిఎస్ జవహర్ రెడ్డి

**విజయవాడ, జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి గణతంత్ర దినోత్సవ ఆహ్వానాన్ని అందించారు. మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌కు వచ్చిన సిఎస్‌కు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా స్వాగతం పలికారు. నగరం లోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా ప్రాంగణంలో జనవరి 26వ తేదీ నిర్వహించనున్న 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించి, ఆహుతులనుద్దేశించి ప్రసంగించాలని ఆయన గవర్నర్‌కు విన్నవించారు. రాష్ట్రగ అభివృద్ధికి చిహ్నంగా ఆయా శాఖల శకటాలు సైతం కవాతులో పాల్గొననున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్,రాజ్‌భవన్ ఉప కార్యదర్శి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వర్సిటీ కొత్త రిజిస్ట్రార్‌గా రాధికా రెడ్డి

≫రాధికా రెడ్డిని రిజిస్ట్రార్‌గా ఆరోగ్య విశ్వవిద్యాలయం పాలక మండలి సిఫార్సు చేసింది.పాలక మండలి ప్రతిపాదనకు రాష్ట్రప్రభుత్వం ఆమోదముద్రవేసింది.ఆమెను రిజిస్ట్రార్‌గా నియమించింది.రాధికారెడ్డి మానసిక వైద్యని పుణురాలిగా ప్రసిద్దురాలు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:24/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 287963
2nd Prize Rs.7000/- 02812
3rd Prize Rs.3500/-
03247 09488 32491 43745 61301
74587 84507 92225 96015 96900
4th Prize Rs.200/-
0210 2072 2522 2528 3266 4199 5056
7309 8068 9273
5th Prize Rs.100/-
1820 2787 3988 4235 5712 6636 7649
8096 8906 9996
6th Prize Rs.50/-
0001 1873 3028 4738 5801 7503 9151
0024 1874 3254 4789 5820 7511 9394
0215 2032 3640 4853 5831 7630 9514
0421 2055 3672 4900 5928 7713 9597
0536 2204 3703 5011 5931 7967 9626
0564 2216 3726 5070 5994 8037 9705
0590 2366 3730 5109 6293 8053 9895
0619 2412 3768 5135 6620 8088 9912
0736 2614 3802 5229 7075 8437 9945
0787 2616 3898 5324 7103 8557 9966
0841 2644 4037 5371 7262 8566
0902 2649 4064 5467 7318 8668
0984 2800 4464 5520 7356 8934
1234 2886 4639 5640 7426 9005
1360 2910 4695 5734 7444 9035

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 765478
2nd Prize Rs.7000/- 50116
3rd Prize Rs.3500/-
24661 25563 26089 27233 37320
40786 45158 58039 60829 72048
4th Prize Rs.200/-
1004 3009 3243 3570 3798 4654 4943
7956 8493 8838
5th Prize Rs.100/-
0561 1109 1406 3200 3727 5446 5487
6711 8265 8800
6th Prize Rs.50/-
0045 1537 2725 4339 6474 7448 9285
0087 1559 2784 4570 6520 7574 9353
0205 1589 2927 4599 6557 7797 9466
0709 1633 3058 4645 6567 7799 9519
0736 1692 3078 4922 6765 7940 9638
0938 1872 3111 4925 6972 8111 9782
0971 1900 3208 4933 7013 8223 9812
1077 1901 3589 5015 7120 8259 9827
1085 1993 3740 5100 7130 8323 9862
1326 2066 3764 5575 7180 8368 9985
1351 2167 4019 5850 7218 8387
1395 2185 4171 5876 7366 8446
1419 2294 4177 6016 7383 8770
1451 2472 4295 6033 7401 8905
1504 2710 4310 6090 7417 9193

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:24/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 162947
2nd Prize Rs.7000/- 95824
3rd Prize Rs.3500/-
02936 06666 12874 13126 21975
59075 65201 78394 82420 85047
4th Prize Rs.200/-
0041 1132 1768 2629 3895 6248 6792
7445 7528 8247
5th Prize Rs.100/-
0530 0720 1870 3558 4204 3480 6066
6306 6861 7844
6th Prize Rs.50/-
0178 1456 2686 4613 6340 7952 8925
0319 1525 2722 4643 6342 7992 8986
0324 1527 3237 4745 6538 8125 9107
0353 1625 3439 4882 6628 8138 9138
0384 1722 3461 4944 6719 8155 9435
0647 1746 3469 4961 6880 8341 9453
0814 1748 3562 5102 7148 8431 9513
0822 1815 3639 5226 7247 8438 9701
0828 1842 4117 5289 7415 8443 9956
0859 2025 4133 5443 7444 8563 9984
1064 2223 4365 5621 7455 8614
1077 2236 4383 5783 7462 8619
1095 2247 4450 5832 7579 8632
1115 2267 4528 6048 7602 8768
1440 2317 4546 6332 7925 8783

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 719536
2nd Prize Rs.7000/- 75319
3rd Prize Rs.3500/-
13798 17321 36089 37038 56233
73040 79387 81392 92970 99018
4th Prize Rs.200/-
1586 1592 2165 2463 3314 3807 4115
4595 4726 7730
5th Prize Rs.100/-
0718 1190 1535 2795 5855 6560 6644
6961 8692 9905
6th Prize Rs.50/-
0067 1575 2547 3684 5452 7124 9097
0117 1644 2616 3726 5461 7125 9108
0204 1690 2655 4016 5491 7259 9213
0260 1749 2771 4124 5522 7303 9320
0392 1760 2898 4404 5529 7499 9459
0413 1862 2920 4411 5844 7551 9501
0462 1892 3002 4434 5983 7783 9608
0755 1977 3137 4448 6420 8163 9626
0764 2017 3146 4541 6544 8234 9679
0856 2074 3213 4561 6652 8256 9852
1197 2081 3224 4943 6688 8354
1251 2083 3269 5061 6740 8572
1286 2212 3300 5108 6954 8852
1399 2254 3306 5143 6975 8902
1501 2330 3448 5346 7011 8954

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:24/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 663482
2nd Prize Rs.7000/- 47053
3rd Prize Rs.3500/-
18137 27674 29046 30900 35980
55114 60829 61862 87248 96392
4th Prize Rs.200/-
0421 0772 2353 3430 3573 6590 7943
8374 9185 9424
5th Prize Rs.100/-
0384 0399 1222 2030 2102 3031 3771
4370 9306 9527
6th Prize Rs.50/-
0088 1572 2993 4642 5830 7608 9165
0313 1596 3221 4654 5856 7694 9289
0339 1625 3248 4702 5939 7800 9345
0410 1670 3268 4740 5982 7841 9384
0484 1771 3314 4805 6164 7954 9402
0582 1772 3601 4871 6294 7986 9895
0615 1931 3691 4920 6502 8018 9920
0637 2022 3759 4949 6517 8022 9938
0641 2076 3919 5283 6546 8145 9957
0708 2136 3934 5583 6772 8699 9981
0888 2454 4019 5606 7173 8709
0899 2549 4209 5735 7432 8938
0950 2553 4452 5755 7501 8995
1042 2724 4554 5792 7506 9089
1444 2850 4569 5825 7549 9116

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 523259
2nd Prize Rs.7000/- 35819
3rd Prize Rs.3500/-
11205 12291 25316 33459 65846
73416 73927 80396 93979 95312
4th Prize Rs.200/-
1467 2044 2501 3083 3193 3591 6057
7693 8224 9853
5th Prize Rs.100/-
1827 2110 3513 3567 3774 4219 7690
9095 9507 9955
6th Prize Rs.50/-
0163 1719 3258 5270 6556 7909 9529
0181 1806 3273 5334 6629 7950 9714
0313 1815 3570 5347 6776 7975 9716
0338 2083 3653 5564 6804 7980 9734
0403 2473 3810 5813 6983 8192 9746
0829 2511 4179 5900 7041 8498 9758
0862 2587 4216 5950 7085 8782 9786
0947 2610 4283 5960 7091 8786 9802
0987 2658 4414 6036 7099 8915 9957
1188 2693 4475 6209 7186 9040 9993
1243 2723 4537 6334 7254 9043
1270 2989 4600 6358 7346 9144
1362 3042 4617 6371 7383 9185
1365 3085 4864 6377 7476 9224
1715 3161 5125 6449 7644 9339

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:24/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 259228
2nd Prize Rs.7000/- 38942
3rd Prize Rs.3500/-
02520 06150 15378 20405 28064
46142 62952 68970 97963 99939
4th Prize Rs.200/-
0667 2702 3400 4442 4642 5855 6693
7468 8289 9209
5th Prize Rs.100/-
0133 1769 5913 6076 6102 6284 6924
8192 8453 9933
6th Prize Rs.50/-
0020 1172 2534 3696 4877 5867 8350
0088 1241 2552 3788 4879 5959 8419
0182 1302 2588 3888 4979 6009 8477
0232 1440 2630 3993 5082 6050 8571
0345 1452 2636 4065 5124 6200 8626
0363 1568 2794 4103 5279 6329 8643
0371 1574 2812 4207 5284 7510 9482
0601 2004 2867 4415 5310 7635 9682
0716 2164 2871 4496 5330 7668 9690
0735 2166 3081 4536 5331 7718 9806
0798 2187 3112 4574 5371 7776
0816 2220 3314 4614 5460 7803
1055 2243 3377 4621 5489 7889
1139 2395 3524 4673 5642 8154
1157 2436 3645 4685 5725 8280

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 947386
2nd Prize Rs.7000/- 45941
3rd Prize Rs.3500/-
00889 32763 33896 34892 35754
45506 55758 56368 87456 87667
4th Prize Rs.200/-
1389 2427 2519 3024 3593 4725 4790
5629 7063 9041
5th Prize Rs.100/-
0005 1450 1737 3989 4002 4493 4600
5281 5681 7642
6th Prize Rs.50/-
0134 1421 2988 3964 5602 7200 8864
0151 1545 3022 4192 5818 7290 8963
0187 1684 3026 4263 5878 7647 9082
0280 1991 3035 4286 5995 7692 9324
0467 2117 3043 4313 6219 7724 9347
0538 2212 3094 4645 6288 7734 9397
0626 2263 3190 4680 6361 7827 9619
0728 2366 3290 4969 6524 7929 9822
0740 2409 3369 5041 6581 8091 9853
0847 2435 3416 5075 6660 8192 9977
0988 2458 3464 5103 6704 8210
1044 2461 3695 5187 6752 8639
1071 2663 3703 5198 6855 8660
1092 2773 3845 5456 7163 8694
1362 2960 3893 5495 7196 8779

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:24/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 132613
2nd Prize Rs.7000/- 28483
3rd Prize Rs.3500/-
03951 07474 17538 26541 27134
35076 57197 58236 61465 67089
4th Prize Rs.200/-
0262 0304 0834 2568 3113 3579 4396
5978 6434 7752
5th Prize Rs.100/-
1523 3233 3348 4205 4814 6782 7023
7395 8410 8688
6th Prize Rs.50/-
0056 1876 3198 4679 5867 7596 9218
0084 1924 3285 4711 6130 7721 9452
0117 1961 3388 4741 6164 7892 9467
0192 2172 3412 4755 6219 7904 9496
0478 2174 3591 4836 6278 8043 9537
0548 2197 3707 4983 6385 8193 9583
0650 2324 3755 5025 6695 8256 9668
0721 2585 3766 5112 6709 8470 9708
0887 2705 3806 5176 6744 8530 9760
0952 2843 3842 5302 6760 8614 9843
1140 2852 4036 5376 7020 8632
1411 2918 4175 5513 7330 8711
1584 2919 4259 5672 7394 8806
1594 3060 4335 5684 7462 8945
1620 3103 4452 5840 7588 9072

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 334671
2nd Prize Rs.7000/- 63210
3rd Prize Rs.3500/-
11574 20495 39437 55577 56799
56942 68492 73429 81166 82979
4th Prize Rs.200/-
0545 0907 2999 3338 4514 5400 6941
7386 8070 9102
5th Prize Rs.100/-
0727 2522 3843 4273 5451 5512 5746
6420 7449 9540
6th Prize Rs.50/-
0067 1707 3041 4324 5712 7121 8987
0165 1758 3059 4487 5834 7273 8990
0225 1786 3205 4730 5902 7394 9188
0236 1824 3235 4848 6069 7447 9260
0253 1855 3272 4955 6172 7536 9508
0335 1859 3366 4976 6201 7645 9545
0596 1943 3550 5073 6499 7993 9737
0605 1950 3605 5141 6520 8037 9888
0950 1956 3606 5361 6577 8099 9892
0951 2019 3687 5488 6607 8115 9893
0998 2042 3711 5529 6638 8123
1181 2527 3756 5540 6860 8220
1219 2532 3801 5545 6984 8431
1259 2547 3894 5645 7039 8741
1469 2960 4075 5673 7095 8840

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:24/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 153510
2nd Prize Rs.7000/- 64917
3rd Prize Rs.3500/-
18465 29534 31650 31735 42909
53340 64244 75844 86675 97429
4th Prize Rs.200/-
1253 3032 4763 6254 7087 7157 8403
8569 8804 9446
5th Prize Rs.100/-
1659 3740 4403 4568 4899 6482 6697
7585 7746 8745
6th Prize Rs.50/-
0039 1375 2793 4148 5228 7995 9181
0093 1377 2906 4222 5257 8093 9292
0127 1445 3095 4297 5400 8341 9302
0411 1458 3127 4385 5523 8529 9364
0598 1615 3169 4486 5563 8613 9403
0642 1741 3241 4630 6255 8663 9509
0643 1876 3258 4700 6553 8799 9608
0670 2001 3383 4774 6614 8869 9741
0793 2089 3617 4789 6672 8870 9867
0906 2267 3758 4888 6762 8886 9883
0923 2284 3761 4928 7011 8888
1165 2337 3810 4939 7213 8900
1279 2461 3842 5089 7296 8917
1285 2470 3884 5129 7754 9175
1307 2693 4064 5219 7923 9177

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 728378
2nd Prize Rs.7000/- 41520
3rd Prize Rs.3500/-
17560 28111 28735 39609 41285
52106 63207 74389 85585 96530
4th Prize Rs.200/-
0635 3053 6477 7000 7039 7581 8295
8427 8999 9674
5th Prize Rs.100/-
0238 0696 0750 2282 2981 3553 4095
4907 6123 6157
6th Prize Rs.50/-
0004 1703 2947 4455 5632 7199 9230
0007 1716 3096 4681 5651 7487 9344
0067 1718 3429 4693 5679 7732 9366
0163 1837 3496 4695 5782 7827 9379
0229 1844 3611 4780 5808 8290 9520
0332 1902 3618 4841 5899 8440 9544
0364 2084 3626 4846 5939 8623 9721
0475 2142 3700 4929 6271 8689 9722
0737 2149 3866 4998 6420 8754 9821
0830 2400 3877 5021 6441 8774 9937
0913 2505 3938 5050 6597 8818
0933 2566 4016 5209 6599 8821
0997 2628 4129 5466 6799 8890
1093 2682 4156 5532 6954 8942
1345 2942 4178 5570 6969 9189

# ఆరుగురికి జీవిత ఖైదు

≫ అతని అక్క శాంతమ్మ, అన్నకొడుకు ఎర్రగుంట రాఘవరెడ్డి కేకలు వేసుకుటూ చంపొద్దండి అని అరుస్తూ రాగా, చెన్నారెడ్డిని పై పేర్కొన్న ఆరుగురు వ్యక్తులు హత్య చేసి, తిరిగి మోటార్ సైకళ్లతోపాటు పారిపోయినారు. చెన్నారెడ్డి భార్య భాగ్యలక్ష్మి అలియాజ్ భాగ్యమ్మ ఫిర్యాదులో ధర్మవరం రూరల్ పోలీసులు సిఆర్ నెం.118/2017 అండర్/సె 302 ఆర్/డబ్ల్యూ, 34 ఐపిసిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కపాడం గంగాధర్, కపాం సూర్యనారాయణ, దాసరి పెద్దన్న, దాసరి శివయ్య, దాసరి గంగా ప్రసాద్, కపాడం నాగరాజు, హత్యానంతరం పై ఆరుగురికి ఆశ్రయం ఇచ్చినందుకు మిడతల రామాంజినేయులు, బాలగొండ చంద్రశేఖర్ అను వ్యక్తులపై కూడా చార్జి షీటు యు/ఎస్ 302, 212 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి క్రింద దాఖలు చేశారు. అది ఎస్‌సి 397/2018గా జిల్లా సెషన్స్ కోర్టులో నమోదై, ప్రాసిక్యూషన్ తరుపున 7 మంది సాక్షులను విచారించగా, ముద్దాయిల తరుపున సాక్షి విలేకరి సంద్ర రమేష్‌ను విచారించగా, నేరం రుజువు కావడంతో ముద్దాయిలు కపాడం గంగాధర్, కపాడం సూర్యనారాయణ, దాసరి పెద్దన్న, దాసరి శివయ్య, దాసరి గంగాప్రసాద్ అలియాజ్ ప్రసాద్, కపాడం నాగరాజు (ఎ1 నుంచి ఎ6)లకు జీవితకాలపు కిన కారాగార శిక్ష విధిస్తూ, ఒక్కొక్కరికీ 5వేలు జరిమానా విధజంచడమైంది. కాగా, కపాడం గంగాధర్, కపాడం నాగరాజులు ఇద్దరు కపాడం సూర్యనారాయణ కొడుకు, దాసరి శివయ్య దాసరి గంగా ప్రసాద్ అలియాజ్ ప్రసాద్ ఇద్దరు దాసరి పెద్దన్న కుమారులు ఈ కేసులు 7, 8 ముద్దాయిలైన మిడతల రామాంజినేయులు, బాలగొండ చంద్రశేఖర్‌లపై నేరం రుజువు కానందున వారిపై కేసు కొట్టి వేస్తూ జిల్లా సెక్షన్స్ జడ్జి జి.శ్రీనివాస్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున రాచమల్లు హరినాథరెడ్డి వాదించారు. ఈ కేసులో సిఐ జి.శివరాముడు సమగ్ర దర్యాప్తు జరిపి ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చార్జి షీటు దాఖలు చేశారు.



కొండగట్టులో వారాహి వాహనానికి పూజలు చేస్తున్న పవన్ కల్యాణ్

# బిజెపి కాదంటే ఒంటరి పోటీ

≫ లో ఓటు హక్కు ఎంతో విలువైందని ఓట్లు చీలకుండా పౌరులు తమ ఓటు ఆయుధాన్ని సద్వినియోగం జరగాలని, వారం రోజుల్లో ఎన్నికలపై స్పష్టత వస్తే పొత్తులపై ఆలోచిస్తామన్నారు. పొత్తుల విషయంలో అన్ని పార్టీలు మల్లగుల్లాలు పడుతున్నాయని, ఎన్నికలు ప్రకటించే వరకు ఈ సందిగ్ధత తేలిపోతుందన్నారు.

**రెండు రాష్ట్రాల ఎన్నికల్లో నిలబడతాం:** రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం జనసేన వచ్చే ఎన్నికల్లో ఎన్నికల బరిలో ఉంటుందని కూడా ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసమే జనసేన పనిచేస్తుందని, సామాన్యుల కోసం తాను ఉన్నానని, ప్రజలు విజయం సాధించే వరకు పోరాటం సాగుతుందని పవన్ అన్నారు.

**జై తెలంగాణ నినాదం ఇచ్చిన పవన్:** తాను ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డ తెలంగాణ తల్లికి, నాపై దయ ఉంచిన కొండగట్టు అంజన్న స్వామివారికి పాదాభివందనాలంటూ జై తెలంగాణ నినాదాలు ఇచ్చారు పవన్ కళ్యాణ్. తెలంగాణ రాష్ట్రంలో కూడా మీ అందరి కోసం పనిచేస్తా, ఎన్నికలలో పోటీ చేస్తాం అని కూడా ఆయన ప్రకటించారు. తన పోరాట ఉద్యమాన్ని విజయవంతం చేయాలని శ్రీ స్వామివారి ను వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**దుష్టుల నుంచి ప్రజలను రక్షించేందుకే వారాహి:** దుష్టులనుండి ప్రజల రక్షించేందుకే వారాహి పేరు పెట్టి వాహనాన్ని కొండగట్టుకు తీసుకువచ్చి అంజన్న ముందు పూజలు జరిపించినట్లు, ప్రజల కోసం జనసేన వెంట ఉంటుందన్నారు.

## వారం - వర్జ్యం

**25-1-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తె శ్రవణం

చవితి సా.06-19; పూర్వాభాద్ర రా.01-53

వర్జ్యం ఉ.09-12 ల 10-43

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ ఖర్చులధికం.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సొంతింటి స్వప్నం సాకారమవుతుంది.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. వాహన యోగం.

**కన్య:** స్త్రీలకు బాగుంటుంది. వృత్తి వ్యాపారస్తులకు సామాన్యంగా ఉంటుంది.

**తుల:** దూర ప్రాంత ప్రయాణ సూచన. శుభ వార్తలు వింటారు. నూతన గృహ యోగం.

**వృశ్చికం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**మకరం:** బ్యాంకు రుణాలు మంజూరు. చిరకాల కోరిక తీరుతుది.

**కుంభం:** స్థిరాస్తి లభిస్తుంది. శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు.

**మీనం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వృథా కాలక్షేపం చేస్తారు

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



రాజవొమ్మంగిలో మీడియాతో మాట్లాడుతున్న సబ్ డిఎఫ్ఓ భరణి

## 2.63 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అడవుల పరిరక్షణకు చర్యలు :సబ్‌డిఎఫ్ఓ భరణి

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ గల ఏడు మండలాల్లో 2.63 వేల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయని రంపచోడవరం సబ్‌డిఎఫ్ఓ భరణి అన్నారు. జిల్లాల విభజన తరువాత రంపచోడవరం డివిజన్‌గా ఏర్పాటు చేసారు. రంపచోడవరం, ఇందు కూరుపేట, సూరిడికొండ, అడ్డతీగల, మారేడుమిల్లి, రాజవొమ్మంగి అటవీప్రాంతాలన్నీ రంపచోడవరం డివిజన్ పరిధిలోకి వస్తాయన్నారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో గల ఉర్లకులపాడు అటవీసర్వర్, చెరుకుంపాలెం టేకు ప్లాంటేషన్లను ఆమె పరిశీలించారు. అనంతరం రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయంలో అటవీ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. అడవుల పరిరక్షణతో పాటు ప్రవేటు పొలాల్లో పట్టం ప్రకారం పొలాల్లో చెట్లను నరికితే నిబంధనల ప్రకారం అనుమతులు పొందాలని అవగాహన కల్పించాలన్నారు. పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ సాధారణ అడవులు పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. డివిజన్‌లో అడవులను సంరక్షించడానికి 11 బేస్ క్యాంపులు పనిచేస్తున్నాయన్నారు. అడవుల్లో ప్లాస్టిక్ వస్తువులు వెళ్ళకుండా తగుచర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మారేడుమిల్లిలో పర్యాటక ప్రాంతమైన గుడిసెలో ప్లాస్టిక్ లేకుండా ప్రత్యేక ఏర్పాటు చేసామని వెల్లడించారు. వన సంరక్షణ సమితులు కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఉర్లకులపాడు, ఇందుకూరుపేటలలో అటవీసర్వర్‌లు ఉన్నాయని అన్నారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో 10 హెక్టార్లలో టేకు వనాలను ఈఏడాది పెంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి రేంజర్ మడకం అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసర్లు డి. యస్. యస్. మూర్తి, బాలాజీ, రాము, అర్జునుడు, బీట్ ఆఫీసర్లు ఆనంద్‌బాబు, సత్య నారాయణ, ఈశ్వరకుమారి, రామకృష్ణ, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాపాడడమే తప్ప కాజేయటం చేత కాదు!

### దేవస్థానం భూములపై ధర్మకర్తల మండలి స్పష్టీకరణ

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని ఆస్తులను కాపాడటం, భూములకు రక్షణ కల్పించటమే తప్ప కాజేయటం తమ పార్టీకి చేత కాదని ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహచరులు మంగళవారం స్పష్టం చేసారు. దేవస్థానం భూములను కాపాడాలని తెలుగుదేశం ఆందోళన చేయటంతో స్పందించిన ధర్మకర్తల మండలి మంగళవారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని భూములు వైకాపా నాయకులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

స్వాహాచేస్తున్నారని ఆందోళనలు చేయటం గమనిస్తే కొత్త రకం డ్రామా మొదలెట్టారని ధ్వజమెత్తారు. దేశం నాయకులపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. దేవస్థానం భూములకు సంబంధించి పూలతోట వివాదం ఈ నాటిది కాదన్నారు. శ్రీకాళహస్తీశ్వరునికి సంబందించిన సెంటు భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా కాపాడటమే శాసనసభ్యులుమధుసూధనరెడ్డి ధర్మకర్తల మండలి కర్తవ్యమని స్పష్టం చేసారు.

**నందనవనం వివాదం కోర్టులో :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెన్నైకు చెందిన రామనాథం శెట్టియార్ నందనవనం ట్రస్టు పేరిట సుమారు 4 ఎకరాలు శివయ్యకు దానంగా అందించారని ఇందులో స్వామి నిత్యపూజలకు పుష్పాలు పండించి వాడాలన్నది దాత లక్ష్యంగా ఉందని వివరించారు. అయితే ఈ భూములు తమకు సంబంధించినదని ఆరుగురు కోర్టుకు వెళ్ళగా ఐదుమందికి సంబంధించిన అప్పీల్‌ను కోర్టు తిరస్కరించినట్లు వివరించారు. మరో అప్పీల్ చిరంజీవులు నాయుడుది పెండింగ్‌లో ఉందన్నారు. న్యాయపరంగా దానిని కూడా పరిష్కరించుటకు దేవస్థానం ప్రయత్నిస్తుందన్నారు. ఈ భూములను స్వాధీనం చేసుకొని ఆ భూముల్లో పూలను పండించి ఉపయోగించుటకు ప్రయత్నిస్తున్నామని వివరణ ఇచ్చారు.ఇక్కడ పండించే పూలతో స్వామి అమ్మవార్లకు పూలంగి సేవలు అమలుచేయటానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.అయితే తెలుగుదేశం అసత్య ప్రచారం చేస్తున్నారని ఖండించారు.ఈ భూవివాదం 2012లో మొదలైందని అప్పట్లో అధికారంలో తెలుగుదేశం ఉందని అప్పటిలో ఎంఎల్‌ఏగా దేశం నాయకుడు గోపాలకృష్ణారెడ్డి ఉన్నారన్నారు.మరి సమస్య ఏర్పడినపుడు ఆయన ఎందుకు పట్టించుకోలేదు? ఎందుకు పరిష్కరించలేదని ధర్మకర్తల మండలి ప్రశ్నించింది.ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ధర్మకర్తల మండలి దేవుని భూముల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టిందని వివరించారు.కైలాసగిరుల చుట్టూ సిమెంటు రోడ్డు నిర్మించటమే కాకుండా దేవస్థానం భూముల చుట్టూ ప్రహారీగోడ నిర్మిస్తామని ఒక్క సెంటు దేవుని మాన్యం కూడా అన్యాక్రాంతం కానివ్వమని స్పష్టం చేసారు.

**పొన్నేరి భూముల పరిరక్షణకు చర్యలు:** తమిళనాడులోని పొన్నేరి భూములకు సంబంధించి తెలుగుదేశం హాయాంలో కొందరు రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు దారి ఇచ్చారన్నారు. దాంతో నేడు భూములు కాపాడలేని దుస్థితి చోటు చేసుకుందని ధర్మకర్తల మండలి స్పష్టం చేసింది.రియల్ ఏస్టేట్ వ్యాపారులకు దారి సదుపాయం కల్పించటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు.తమిళనాడు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ఈ భూముల క్లాసిఫికేషన్ మార్చి స్వాహా చేయాలని ప్రయత్నించారని అయితే తాము అడ్డుకున్నామని దేవాదాయశాఖ ద్వారా తమిళనాడు ప్రభుత్వానికిఈ భూములు తమకు సంబంధించినవిగా స్పష్టం చేసామన్నారు.ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మెన్‌తో పాటు సభ్యుడు సాధన మునస్వామి,జయశ్యామ్ ప్రత్యేకాహ్వానితులు పాలమంగళం లీలా,పాలమంగళం రవి,పసల కుమారస్వామి, గోపిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం దేవస్థానంలో జరిగిన శంకరశతకం ఆవిష్కరణ దృశ్యం

## శివ తత్వం మనోల్లాసం

### 'హాస్యబ్రహ్మ' శంకరనారాయణ శంకరశతకం ఆవిష్కరణ

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** శివతత్వం మనోల్లాసమని, అలౌకికానందామృతమని గుంటూరు హిందు కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎల్లా ప్రగడ మల్లిఖార్జునరావు అన్నారు.హాస్య బ్రహ్మ శంకరనారాయణ విరచిత శంకర శతకాన్ని రాయరమ్య కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్ రమ్య అధ్యక్షతన శ్రీశైలం ధర్మపథం వేదికపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్,లవన్న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎల్లా ప్రగడ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ శతకంలోని పద్యాలన్ని శివతత్వ సారంతో నిండి ఉన్నాయన్నారు.శ్రీశైల భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి వారి మహిమను వివరించే రీతిలో శతకంలో పద్యాలు ఉన్నాయన్నారు.ఆవిష్కకర్త లవన్న శంకరనారాయణ గతంలో కుడా ఇదే వేదికపై వినాయక శతకం ఆవిష్కరించడం, ఇప్పుడు శంకర శతకాన్ని కుడా ఆవిష్కరించడం సంతోషదాయమన్నారు. శివలీలామృతంలో విశిష్టత శతకంలోని పద్యాలు వివరించాయన్నారు.సంఘ సేవకురాలు అక్కినేని లక్ష్మి, ఆచార్య ఎన్.సాంబశివరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడీ రచించిన 'పరీక్షా యోధులు'

### ఆవిష్కరించిన గవర్నర్ హరిచందన్

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** శారీరక దారుఢ్యంతో పాటుగా, మానసిక విజ్ఞానాన్ని అందించే దిశలో విద్య ఉండాలని ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ అన్నారు.ఆలోచనాత్మక,గుణాత్మక చదువు విద్యార్థులకు అవసరమన్నారు.ప్రధాని మోడీ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండే రచనలు చేసారన్నారు.అవి విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయడంలో మార్గదర్శకంగా ఉంటాయన్నారు.విజయవాడ నగరంలో గవర్నర్ రాజ్ భవన్ లో ప్రధాని మోడీ రచించిన పరీక్షా యోధులు(ఎగ్జామ్స్ వారియర్స్‌కు తెలుగు అనువాదం) పుస్తకాన్ని ఉండాలని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హరిచందన్ మాట్లాడుతూ యోగాశనాలతో సమ్మిళితమైన ఈ పుస్తకం సరదాగా సంభాషించినట్లుగా ఉండటం ఒక ప్రత్యేకతన్నారు.పరీక్షల సమయంలోనే కాక,జీవితంలో ఎదుర్కొనే అనేక విషయాలకు అత్యుత్తమ నేస్తం వంటిదన్నారు.బోధన మాదిరిగా కాకుండా వాస్తవికంగా ఆలోచనలు రేకెత్తించేలా విద్యార్థులకు ఈ పుస్తకం మార్గదర్శిగా నిలుస్తుదనడంలో సందహం లేదన్నారు.విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు అనేక చిట్కాలను అందిస్తూ ఆచారణాత్మకంగా, ఆలోచనా త్మకంగా ప్రధాని మార్గనిర్దేశనం చేసారన్నారు.పరీక్షల పట్ల అతిగా ఆందోళన చెందటం,దానిని జీవన్మరణ సమస్యగా భావించడం అవసరం లేదన్నారు. సమర్ధత,జ్ఞాపక శక్తి మనలో ఉండాలంటే కొద్ది పాటు చిట్కాలు చాలు నన్నారు.ఇవన్ని మన మధ్యలో ఉండేవే గతంలో ఉన్నత విద్యావంతులు అను సరించినవే అన్నారు.యోగాశనాల ద్వారా శరీరం బలిష్టం కావడంతో పాటు మనస్సు విరామం చెందుతుందన్నారు.దీని వలన మనస్సుపై వత్తిడి తగ్గుతుం దన్నారు.పరీక్షలు మన సమర్ధతకు నిదర్శనమే ఆలోచనాత్మకంగా, అవగాహనతో చదువు నేర్చుకోవడం ద్వారా వాటిని తెలికగా ఎదుర్కో వచ్చు నన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న 1000మందికి పైగా విద్యార్థులకు రాజ్‌భవన్ తరపున పరీక్షా యోధులు పుస్తకాలను పంపిణీ చేసారు. విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు(విద్య), ఎ,సాంబశివరెడ్డి, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




ప్రధాని మోడీ రచించిన 'పరీక్షా యోధులు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, తదితరులు

## విదేశాలనుంచి అప్పుగా తెచ్చిన 100లక్షల కోట్లు ఎక్కడికెళ్లాయి?




కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

### కేంద్రమాజీ మంత్రి చింతామోహన్
### దేశంలో పెరిగిన ఆర్థిక అసమానతలు
### 75 యేళ్లలో సాధించింది ఇదేనా..?
### రాష్ట్రంలో సిఎం జగన్ సినిమా క్లోజ్
### లోకేష్‌ను సిఎంగా చూడాలని చంద్రబాబుకు ఉబలాటం

**కుప్పం, జనవరి 24 ప్రభాతవార్త :** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఇతర దేశాల నుంచి అప్పుగా తెచ్చిన 100లక్షల కోట్ల రూపాయలు ఎక్కడి కెళ్లాయని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ప్రశ్నించారు. మంగళవారం కుప్పం మండలం కంగుంది, బోదగుట్టపల్లిలో భారత్ జోడో యాత్ర నిర్వహించిన అనంతరం ఆయన కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని 75 ఏళ్లలో సాధించిన ప్రగతి ఇదేనా అని ప్రశ్నించారు. పేదవాడు మరింత పేదవాడిగా మారుతున్నాడన్నారు. గతంలో నెహ్రూ, ఇందిరాగాంధీలు సైతం అప్పులు తెచ్చి ప్రాజెక్టులు నిర్మించారని భాజపా ప్రభుత్వం తెచ్చిన అప్పులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు పౌరసరఫరాల ద్వారా పేదలకు ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని పేదలకు ప్లాస్టిక్ బియ్యంను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. అసలు జిల్లాల్లో కలెక్టర్లు ఏమయ్యారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిఎం జగన్ సినిమా క్లోజ్ అయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు 20 సీట్లు మాత్రమే వస్తాయని జోస్యం చెప్పారు.పులివెందుల వైకాపా పాలనలో ఎస్సీ, ఎస్టీలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎవరూ సంతోషంగా లేరని ఇది జగన్ మూడున్నర ఏళ్లలో సాధించిన ప్రగతి అని విమర్శించారు. ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల పనిచేసిన చంద్రబాబు తన కుమారుడు నారా లోకేష్‌ను సిఎం చేయాలని ఉబలాట పడుతున్నారన్నారు. కుప్పానికి ఆయన చేసింది ఏమని ప్రశ్నించారు. పేదలకు సరైన పక్కా ఇళ్ల కూడా కుప్పంలో లేవని, రోజా పదివేలమంది నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. తాను తిరుపతిలో టిడ్కో ఇళ్ల తెచ్చానని, సెజ్‌లు తెచ్చానని ఇలా చంద్రబాబు కుప్పంలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణాలకు బిల్లులు చెల్లించడం లేదన్నారు. లబ్ధిదారులు వడ్డీకి అప్పులు తెచ్చి అంతో ఇంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి తలదాచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఫైనాన్స్ కార్పోరేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామాల్లో సర్పంచులు వీధిలైట్లు మార్చే స్థితిలో సైతం లేకుండా కన్నీటిపర్యం తమవుతున్నారన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయని ఎస్సీ, ఎస్టీల పరిస్థితి అగమ్యగోచర ంగా మారిందనా న్నరు. రాష్ట్రంలో ఫ్లెక్సీ బ్యానర్లను నిషేధించడం సరికాదనా న్నరు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసి వంద సీట్లు గెలుచుకోవడం ఖాయమన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట రమణబాబు, నేతలు మురుగన్, పళని తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి అజాగ్రత్త! తిరుమల లడ్డూకౌంటర్‌లో రూ.2లక్షల నగదు చోరీ



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో ప్రాధాన్యత ఉన్న తిరుమల లడ్డూకౌంటర్లలో కొత్తగా విధుల్లో చేరిన కార్పొరేషన్ సిబ్బందిలో ఒకరు చిన్నపాటి నిర్లక్ష్యం...అజాగ్రత్త కారణంగా లడ్డూలు విక్రయించగా వచ్చిన నగదు 2లక్షల రూపాయలు చోరీ జరిగింది. సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈ చోరి జరగడంతో విధుల్లో కునుకుతీసిన సిబ్బందితలకు చుట్టుకుంది. ఇటీవల తిరుమలలో లడ్డూకౌంటర్ల నిర్వహణకు టిటిడి కార్పొరేషన్ క్రింద కొంతమంది సిబ్బందిని నియమించుకుంది. ఈ సిబ్బందిలో పుత్తూరుకు చెందిన ఒకరు సోమవారం సాయంత్రం 3గంటలకు 36వ నంబర్ కౌంటర్‌లో విధుల్లో నిమగ్నమయ్యాడు. నిరంతరాయంగా సోమవారం అర్ధరాత్రి వరకు లడ్డూలు విక్రయించగా వచ్చిన 2లక్షల రూపాయల వరకు నగదును కౌంటర్‌లోని లాకర్‌లో భద్రపరిచాడు, తదనంతరం అక్కడే విశ్రాంతి తీసుకుని నిద్రించాడు. ముందుచూపుతో కౌంటర్ వెనుకవైపు గేట్‌కు తాళంవేయకపోవడంతో అర్ధరాత్రి దాటిన తరువాత కౌంటర్‌లోని నగదును చోరీ చేశాడు. మంగళవారం తెల్లవారుజామున 4గంటలకు యధావిధిగా విధులు నిర్వహించేందుకు సిద్ధమయ్యాడు. ఆ సమయంలో కౌంటర్ తెరచి వుండటం, నగదు కనిపించకపోవడంతో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఆ ప్రాంతంలోని సిసిటివి పుటేజీల ఆధారంగా కౌంటర్‌లోంచి నగదును చోరీచేసుకెళ్ళినట్లు కనుగొన్నారు. సిసి టివి పుటేజీల్లో పాతనేరస్తుడు సీతాపతి ఈ చోరీ చేసినట్లు గుర్తించారు. తదుపరి దీనిపై టిటిడి ఏవిఎస్ఓ సురేంద్ర తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టేలా సిబ్బందిని పంపారు. కాగా ఈ చోరీ జరగడంతో తిరుమల ఆలయం, లడ్డూకౌంటర్లు, కాటేజీ ప్రాంతాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదివరకు టిటిడి చరిత్రలోనే లడ్డూకౌంటర్లలో నగదు చోరీకి గురికాలేదు. తాజా సంఘటనతో టిటిడి ఉద్యోగులు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. కాగా లడ్డూకౌంటర్ల కాంప్లెక్స్‌కు అదనంగా 20మంది సెక్యూరిటీగార్డులను నియమించారు. త్వరలోనే నూతన కార్పొరేషన్ సిబ్బందికి లడ్డూ కౌంటర్ల నిర్వహణ, నగదు నిర్వహణపై శిక్షణ ఇచ్చేందుకు టిటిడి సిద్ధమవుతోంది.

## ప్రభుత్వం మొండి వైఖరి విడనాడకుంటే ఉద్యమం తప్పదు

### క్షేత్ర స్థాయి ఉద్యోగుల బాధలను ప్రభుత్వం గుర్తించాలి
### రాష్ట్ర ఎపిఎన్‌జిఓ సంఘాధ్యక్షుడు బండి శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగులు,పెన్షనర్ల జీవితాలు దుర్భరంగా మారాయని, క్షేత్రస్థాయిలో పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్న ఉద్యోగులకు శాసనం కల్పించిన హక్కులను అమలు చేయాలని' ఎపిఎన్‌జిఓ సంఘాధ్యక్షుడు బండి శ్రీనివాసులు డిమాండ్ చేసారు.అవ్వాతాతలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయటం హర్షణీయమే. కానీ ఉద్యోగులను సంక్షోభంలో తొయవద్దని కోరుతున్నామని ఆయన వివరించారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల దయనీయ స్థితిపై స్పందించారు. రాష్ట్రంలో రెండేళ్ళుగా గడ్డుకాలం సాగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలన్నారు. 1వ తేది జీతం రామచంద్రా!అని మొరబెట్టుకునే పరిస్థితి చోటుచేసుకుందన్నారు. పెన్షనర్ల గడ్డుకాలం సాగుతుందన్నారు. 30రోజుల పాటు కొలువు చేసిన ఉద్యోగులకు 1వ తేది జీతానికి సంబంధించి చట్టం ఉందన్నారు.కానీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు.ఉద్యోగులకు సంబంధించి జిపిఎఫ్, ఎపిజిసిలు తడిసి మోపెడయ్యాయి.

**ఏడాది క్రితం రూ.400కోట్లు బకాయి: నేడు రూ.12వేల కోట్లు:** రాష్ట్రస్థాయిలో ఉద్యోగులకు ఏడాది క్రితం రూ.400కోట్లు బకాయిలుండగా నేడు నేడు రూ.12వేల కోట్లుకు పెరిగిందన్నారు. గత ఏడాది కలసినపుడు వెంటనే క్లియర్ చేస్తామన్న ముఖ్యమంత్రి దానిని క్లియర్ చేయలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఏ ఏడాది కా ఏడాది డిఏలు ప్రకటిస్తుంటే సంబరాలు జరుపుకుంటుంటే రాష్ట్ర ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఆరు డిఏలు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలుందన్నారు. ఇంకా రెండు డిఏలు బకాయి ఉందన్నారు.దీనికి సంబందించి ప్రకటించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.ఫిబ్రవరిలో రివైజ్ పిఆర్‌సి ప్రకటించాల్సి ఉందన్నారు.

**సంక్షేమం మంచిదే: సంక్షోభంలో తోయవద్దు:** రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలకు, నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటం హర్షణీయమే.అయితే వారి సంక్షేమానికి ఉద్యోగుల జీవితాలను సంక్షోభంలో తోయవద్దని బండి శ్రీనివాసులు అన్నారు. సంక్షేమ పథకాలకు తాము వ్యతిరేకం కాదని అయితే వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసే ఉద్యోగుల జీవితాలను బుగ్గిపాల్జేవద్దన్నారు. తాము ముఖ్యమంత్రిని కలసినపుడు డిఏలకు సంబంధించి సంక్రాంతికి ఉత్తర్వులు జారి చేస్తామన్నారు. సంక్రాంతి పోయినా ఇంకా ప్రభుత్వం స్పందించలేదన్నారు.గ్రామ సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థను రెగ్యూలర్‌చేసిన ముఖ్యమంత్రికి అభినందించారు. అయితే



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బండి శ్రీనివాసులు, నాయకులు

భార్యభర్తలు ఒకే చోట పని చేయాలనే జిఓను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎపిఎన్‌జిఓ సంగం జిపిఎస్‌కు వ్యతిరేకమని ఓపిఎస్‌ను అమలు చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేసారు.ఎన్నికల హామీని అమలు చేయాలని కోరారు. డిఏ బకాయిలను ప్రభుత్వం ఇవ్వకుండానే పన్నులు చెల్లిస్తున్న ఉద్యోగుల దయనియ స్థితిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు.

**ఉద్యోగుల సంఘ తీరు శోచనీయం:** రాష్ట్ర ఉద్యోగుల సంఘం గవర్నర్‌ను కలవటాన్ని తాము తప్పు పట్టలేదని వారు గవర్నర్‌ను కాకుంటే ప్రధాని మంత్రిని కలుసుకోవచ్చునన్నారు.అయితే ఎపిఎన్‌జిఓ సంఘ నాయకులను తక్కువ చేసి మాట్లాడటాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు వివరించారు.ఎవరు ఎవరిని కలసిన మళ్ళీ సమస్య పరిష్కరించాల్సిందే రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ కార్యదర్శియే అనే విషయం ఉద్యోగ సంఘ నాయకులకు తెలియదా? అని ప్రశ్నించారు.ఆయనతో పాటు స్థానిక నాయకులు ఏపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు శ్రీకాళహస్తి తాలూకా ఎన్జీవో అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్, తిరుపతి అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి నాగరాజు, మహేష్,సుబ్బారెడ్డి,బాలాజి, వరప్రసాద్,సుభాకర్‌రెడ్డి,రవిశంకర్ తదితరులున్నారు.

## సిఎస్‌తో భేటీ అయిన పెట్రోలియమ్, గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు ప్రతినిధులు



సీఎస్ జవహర్‌రెడ్డితో సమావేశమైన రెగ్యులేటరీ బోర్డు ప్రతినిధులు

**సచివాలయం, జనవరి24, ప్రభాతవార్త:** పెట్రోలియమ్ నేచురల్ గ్యాస్ బోర్డు సభ్యులు ఏకే తివారి, ఏకే పాండతో కూడిన బృందం మంగళవారం ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిటీ గ్యాస్ సరఫరా పైపు లైన్ విస్తరణ సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇరు వర్గాలు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీజీడీ ఫైప్ లైన్ విస్తరణకు సబంధించి పూర్తి సహాయ సహకరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనితీరుకు సంబంధించి ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. సీజీడీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సమావేశంలో ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో శ్యామ్‌మోహన్ పీఎస్ జీఆర్‌బీ సంయుక్త సలహాదారు పవన్, డిప్యూటి అడ్వైజర్ ఆర్‌కే సాహి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు విడతలుగా షాదీతోఫా, కల్యాణమస్తు ఆర్థిక సహకారం చెల్లింపు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కల్యాణ మస్తు, షాదీ తోఫా పథక ఆర్థిక సాయాన్ని ప్రతి ఏడాది నాలుగు విడుతలగా అందిస్తామని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. ఫిబ్రవరి,మే,ఆగస్టు,నవంబరు నెలల్లో విడుదల చేస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది.వివాహ కానుకగా వివిధ వర్గాలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం పెంచుతూ గత ఏడాది సెప్టెంబరులో ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంలనే ఆ ఏడాది అక్టోబరు1వ తేది తరువాత వివాహం చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది.వధూవువరులిద్దరూ తప్పని సరిగా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధన అమలులోకి తీసుకుని వచ్చింది.దీని వలన చదువు పట్ల యువతలో ఆసక్తి పెరుగుతుందని,జీవితం పట్ల అవగాహన వృద్ధి అవుతుందని ప్రభుత్వం ప్రకటించింది.ప్రభుత్వం కల్యాణమస్తు, షాదీ తోఫాలకు సంబంధించి తాజా ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో ముఖ్యమంత్రి జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

## ఐఎఎస్, ఉన్నతస్థాయి అధికారులు బదలీ

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఐఎఎస్, పలుశాఖల ఉన్నతాధికారులను బదలీ చేసారు.ఇందులో భాగంగా ఇప్పటి వరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదిని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శిగాను, రైతు భరోసా కేంద్రాల ప్రత్యేక కమిషనర్‌గా బదలీ చేసారు. సెలవుపై విదేశీపర్యటనకు వెళ్లి వచ్చిన పాఠశాల విద్య పూర్వపు కార్యదర్శి బుడితి రాజశేఖర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ద్వివేది తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆ బాధ్యతలను నిర్వర్తిస్తారు. రాష్ట్ర అటవీ దళాల అధిపతి (పీసీసీఎఫ్)గా ఉన్న వై.మధుసూదన్‌రెడ్డి ఇప్పటి వరకు ఉన్న వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి అదనపు బాధ్యతలు ఉండవు.




## వేదభాష్యంపై రెండు రోజుల సదస్సు ఆరంభం

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో వేదభాష్య విభాగ ఆధ్వర్యంలో యజుర్వేదంలో ఉన్న అగ్న్యాధ్యాన ప్రక్రియను గురించి యజుర్వేద అగ్న్యాధాన ప్రకరణ విచారః అనేఅంశంపై రెండు రోజుల సదస్సు మంగళవారం ఆరంభమైంది. విశ్వవిద్యాలయంలో కులపతి ఆచార్య రాణిసదాశివ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్యఅతిధులుగా చెన్నైకి చెందిన ప్రముఖ వేదభాష్యపండితుడు సత్యవాగేశ్వర ఘణపాఠి,టిటిడి ఉన్నత వేదాధ్యయన సంస్థసంచాలకుడు విభీషణశర్మ, కంచికాభాషణ నిమిత్తం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఆచార్యులు కుప్పా విశ్వనాధశాస్త్రి, డాక్టర్ ఫణియాజులు, ప్రవ్వా రామకృష్ణ,రిజిస్ట్రార్ డాక్టర్ రాధేశ్యాం,వేదభాష్య అధ్యాపకుడు శ్రీనాధశర్మ, పిఆర్ఓ డాక్టర్ టి.బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు.లోకకల్యాణార్థం విశ్వవిద్యాలయంలో అనేక కార్యక్రమాలు ఆచరిస్తున్నామని, వేదాల్లోశ్రౌతాగ్ని, స్మార్తగ్ని రెండు విధాలుగా ఉందన్నారు.



## లోకేష్‌పాదయాత్ర చరిత్ర సృష్టిస్తుంది

### టిడిపి యువగళం బ్యానర్ ఆవిష్కరణ

**తిరుపతి,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ జాతీయకార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర చరిత్ర సృష్టిస్తుందని తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర బ్యానర్‌ను మంగళవారం తిరుపతిలో ఆవిష్కరించారు. రాష్ట్రంలోని యువశక్తి 51శాతం లోకేష్ వెంటనడుస్తుందని, 40 ఏళ్ల వయసులో 400రోజులు, 4వేల కిలోమీటర్లు నడుస్తారని తెలిపారు. నిరుద్యోగుల సమస్యలు లోకేష్ తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమం మొదలుపెట్టినా ఎన్టీరామారావు, చంద్రబాబు నాయుడు కుటుంబసభ్యులు శ్రీవేంకటేశ్వరస్వామి అంటే ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీవారిని ప్రార్థించిన తరువాతే చేపడతారని ఆమె గుర్తుచేశారు. బుధవారం రాత్రికి తిరుమలకు చేరుకుంటున్న లోకేష్ గురువారం ఉదయం వెంకన్నను దర్శించు కుంటారన్నారు. అనంతరం కుప్పంకు వెళతారని తెలిపారు.

## లోకేష్ పాదయాత్రపై ఆంక్షలు జగన్‌రెడ్డి అభద్రతాభావానికి అద్దం పడుతున్నాయి: కింజరాపు అచ్చెన్నాయుడు



**మంగళగిరి, జనవరి 24, ప్రభాతవార్త :** యువగళం పాదయాత్రపై ప్రభుత్వ ఆం క్షలు జగన్‌రెడ్డి అభద్రతాభావానికి అద్దం పడుతున్నాయి.లోకేష్ పాదయాత్ర ప్రకటన నాటి నుంచే జగన్‌రెడ్డి అండ్‌కోకి ఓటమి భయం పట్టుకుంది.అందుకే జగన్‌రెడ్డి పాలన గాలికొదిలి పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ఆరోపించారు.పాదయాత్రకు రక్షణ కల్పిం చాల్సి న పోలీసులే...ఆంక్షలు విధించడం సరికాదు.సీఎం జగన్‌రెడ్డి పర్యటనకు ముళ్ళకంచెలు పెట్టి మరీ రక్షణ చర్యలు చేపడుతున్న పోలీసులు లోకేష్ పాద యాత్రకు ఆంక్షలు విధించడం ఏంటి? బందోబస్తు కల్పించాల్సి న బాధ్యత పోలీసు వ్యవస్థకు లేదా? జగన్‌రెడ్డి పాదయాత్రకు టిడిపి ప్రభుత్వం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంది. కానీ నేడు జగన్‌రెడ్డి ప్రభుత్వం లోకేష్ పాద యాత్రకు అడుగ డుగునా అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది.ప్రతిపక్ష నేతలకు పాద యాత్ర చేసే హక్కు లేదా? నాడు చంద్రబాబు నాయుడు ఇలాగే వ్యవహరిస్తే జగన్‌రెడ్డి పాదయాత్ర చేసేవారా? అధికారంలోనికి వచ్చేవారా? జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా పాద యాత్రనుఅడ్డుకోలేరు.జగన్‌రెడ్డి పాలనలో దగా పడ్డ ప్రజలంతా లోకేష్ రాకకోసం ఎదురుచూస్తున్నారు.లోకేష్ పాదయాత్రతో వైసీపీ పాలనకు అంతిమ యాత్ర మొదలైనట్లే వచ్చే ఎన్నికల్లో టిడిపికి 1983నాటి ప్రభంజనం ఖాయం అన్నారు.

వార్త

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి కానీ వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.

-భర్తృహరి

# పెచ్చుమీరిన తుపాకీ సంస్కృతి!

అగ్రరాజ్యంలో కాల్పుల కలకలం ఇటీవలి కాలంలో భారీఎత్తున కొనసాగుతున్నాయి. వర్ణ వివక్షా అంటే అర్థంకాని పరిస్థితి. హఠాత్తుగా రావడం కాల్పులు జరిపి చకచకా వెళ్లిపోవడం లేదనుకుంటే కాల్పులు జరిపి తమకు తాము కాల్చేసుకోవడం ఇలాంటి సంఘటనలు ఎక్కువయ్యాయి. అన్నిరంగాల్లోను అభివృద్ధిలో అగ్రస్థానంలో కొనసాగుతున్న దేశంలో ఈ తుపాకీ సంస్కృతి మరింతగా పెచ్చు మీరింది. మైనర్ యువకుల చేతుల్లోను, వారి స్కూల్ బ్యాగ్‌ల్లోను తుపాకులుంటున్నాయంటే అమెరికాలో ఈ సంస్కృతి ఎంతమేరకు పెరిగిపోయిందో అవగతం అవుతోంది. గడచిన మూడురోజులుగా అగ్రరాజ్యంలో జరుగుతున్న కాల్పుల ఉదంతాలను పరిశీలిస్తుంటే పరిస్థితి చేయిదాటిపోతున్నట్లుగా ఉంది. గంటల వ్యధిలోనే నాలుగు వేరువేరు ప్రాంతాల్లో ఆగంతకులు జరిపిన కాల్పుల్లో 20మందికిపైగా బలయిపోయారు. రెండురోజుల్లోనే అతిపెద్ద రాష్ట్రం కాలిఫోర్నియాలోని లాస్‌ఏంజెల్స్ కౌంటీ ప్రాంతంలోని మాంటెరీ పార్కులో చైనీయులు చంద్రమాన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు. తమ దేశ నూతన సంవత్సరవేడుకలను కోలాహలంగా జరుపుకుంటూ సంబరాల్లో మునిగితేలుతున్నసమయాన్ని సాకుగా చేసుకుని ఒక వ్యక్తి ప్రవేశించాడు. వెంట తెచ్చుకున్న తుపాకీతో చెలరేగిపోయాడు. వారందరిపైనా తూటాల వర్షం కురిపించాడు. ఈ సంఘటనలో 11మంది చనిపోయారు. విచిత్రం ఏమిటంటే ఈ కాల్పులకు తెగబడిన దుండగుడు కూడా తనకుతాను పేల్చేసుకుని చనిపోవడం గమనార్హం. ఈ సంఘటన జరిగిన మరో రెండురోజులకే ఉత్తరకాలిఫోర్నియాలోని హాఫ్‌మూన్‌బే ప్రాంతంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. అక్కడ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాల్లో రెండుచోట్ల ఈ కాల్పులు జరిగాయి. మొత్తం ఏడుగురు ప్రాణాలను బలితీసుకున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నాఈ ఘటనకు పాల్పడటానికి గల కారణాలను మాత్రం ఇప్పటికీ దుండగుడు వెల్లడించలేదు. కాలిఫోర్నియా గవర్నర్ గెలివన్ న్యూసమ్ మాట్లాడుతూ ఈఘటనల విషాదం వెంట మరో విషాదంగా మారుతున్నాయని ఆందోళన ఆవేదన వ్యక్తంచేసారు. అదేసమయంలో అగ్రరాజ్యం ఐయోవా నగరంలో మరో కాల్పుల ఘటన జరిగింది. డెస్ మెయి నెస్‌ప్రాంతంలో ఒక విద్యాసంస్థమెంటార్‌షిప్ కార్యక్రమం జరుగుతుండగా దుండగుడు హఠాత్తుగా అక్కడికిప్రవేశించి తనవెంట ఉన్న తుపాకీతో గుళ్లవర్షం కురిపించాడు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు. మృతులిద్దరూ 18ఏళ్లకు మించనివారే. చదువుకుని జీవితంలో స్థిరపడాల్సిన వయసు రాకముందే అకాల మృత్యువుకు బలైపోయారు. ఇక చికాగోలో ఏకంగా మన తెలుగు విద్యార్థులపైనే నల్లజాతీయులు తమ ఆక్రోశం వెళ్లగక్కారు. ఈకాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన యువకుడే చనిపోవడం మరింత విషాదాన్ని నింపింది. ముగ్గురు విద్యార్థులు షాపింగ్‌మాల్‌కు వెళుతుండగా కొందరు నల్లజాతీయులు వారిని వెంబడించి మరీ కాల్పులు జరిపారు. ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోతే మరొకరిపరిస్థితి విషమించింది. ఇలా ఈనెలలోనే ఎక్కువగా అమెరికాలో కాల్పులకు తెగబడిన సంఘటనలు వెల్లువెత్తాయి. తుపాకీ సంస్కృతిని కట్టడిచేసేందుకు అక్కడిప్రభుత్వం కఠిన నిబంధనలతో చట్టాలు తెచ్చేందుకుప్రయత్నిస్తున్న తరుణంలో ఈసంఘటనలు జరుగుతున్నాయి. కొత్త ఏడాది మొదటినెలలోనే మొత్తం 36చోట్ల కాల్పులఘటనలు జరిగాయంటే పరిస్థితి ఎంత అధ్వాన్నంగాఉందో తెలుస్తోంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఈసంఘటనలపై బైడెన్‌సర్కారు దృష్టిపెట్టకపోతే మరింతగా దుండగులు రెచ్చిపోయే ప్రమాదం ఉంది. కాల్పుల సంఘటనలు అమెరికాలో కొత్తేమీకాదు. గత ఏడాది అగ్రరాజ్యంలో 647సంఘటనలు నమోదయ్యాయి. ఒక్కో నిందితుడి చేతిలో కనీసం నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడటం లేదా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 2022లో అయితే మొత్తం 44 వేలమంది తుపాకీ గాయాలతోనే ప్రాణాలు కోల్పోయారు. సగానికిపైగా తుపాకులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. నిందితుల మానసిక పరిస్థితి కారణంగా కొంత, మతఛాందసవాదంతో కొంత, విదేశీయులు వచ్చి తమ ఉపాధిని కొల్లగొడుతున్నారన్న అక్కసుతో మరికొంత ఈసంఘటనలు జరుగుతున్నాయి. మరీ ఎక్కువగాచూస్తే శ్వేతజాతీయులు, నల్లజాతీయులు అన్న వర్ణవివక్షకూడా ఎక్కువే. అమెరికాలో నల్లజాతీయులపై కొనసాగిన దురహంకారం అంతా ఇంతాకాదు. వీటికితోడు వారుచేసే చేష్టలు కూడా ఒక్కోసమయంలో ప్రశ్నార్థకం కావడం ఈ కాల్పుల సంస్కృతికి దారితీస్తున్నాయి. ఎక్కువగా కుటుంబ కలహాలతో విరక్తిచెంది, మానసిక ప్రకోపంతోనే ఎక్కువ మంది ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. అయితే చైనీయులపై జరిపిన కాల్పుల సంఘటనను పరికిస్తే చైనా పట్ల ద్వేషభావంతో దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడా? అన్న సందేహాలు వ్యక్తంఅవుతున్నాయి. విచారణ జరిపేందుకు వీలుకూడా లేకుండా ఆగంతకుడు తనకుతానుగా కాల్చేసుకున్నాడు. ఇలాంటి సంఘటనలే ఇపుడు వలసవాదులు అత్యధికంగా నివసించే అగ్రరాజ్యంతో పాలకులపై ద్వేషం ఏహ్యభావాన్ని పెంచుతున్నాయి. రిపబ్లికన్ల అధినేతగా ట్రంప్ పాలనలోనే నల్లజాతీయులు దేశవ్యాప్తంగా తీవ్రనిరసనలు వ్యక్తంచేయడం ఒకవిధంగా డొనాల్డ్ ట్రంప్ ఓటమికి కారణం అయింది. ఇపుడు వర్ణవివక్షకు తావులేకుండా తన కేబినెట్‌లో అందరికి సమాన స్థానం కల్పించిన డెమొక్రాట్ అధినేతబైడెన్ ఈతుపాకులసంస్కృతిని కట్టడిచేయకపోతే ప్రపంచదేశాల్లో అగ్రరాజ్యం ప్రతిష్ట మరింత దెబ్బతింటుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్. గ్లాసో

## ప్రజావాక్కు



### కేసులు ఎందుకు పెరుగుతున్నాయి?

కోర్టుకేసులు పెరిగిపోతున్నాయని గ్రామ, వార్డు సచివాలయం డైరెక్టర్ వివిధ జిల్లాల కలెక్టర్లకు, శాఖాధిపతులకు అప్రమత్తంగా ఉండాలని, నెలవారీ కేసుల నివేదికలు తయారు చేయమని ఆదేశాలు ఇచ్చారు. అయితే అసలుగతంలో ఎన్నడూలేని విధంగా ఇలాకేసులు,కోర్టుధిక్కరణలు ఎందుకు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కోర్టు కేసులకే పరిమితమైతే ఇకపాలన ఎలాసాగుతుంది. పాలకుల వివాదాస్పద నిర్ణయాలు, చట్ట విరుద్ధ జి.ఓ.లు బకాయిల చెల్లింపులో ఉదాసీనత వల్లే ఈ దురదృష్టకర పరిస్థితి వచ్చింది. ఈ కోర్టు కేసుల ఖర్చే తడిసి మోపెడు అయ్యేలా ఉంది? ఐ.ఎ.ఎస్ క్యాడర్ ఉన్నతాధికారులు ఈదుస్థితికి బాధ్యత వహించాలి. పనికిమాలిన సలహాదారులచట్టవిరుద్ధ మౌఖికఆదేశాలను పాటిస్తేఇలాంటి దుష్పరిణామాలేవస్తాయి. ఇది బాధ్యతారాహిత్య పాలనకు పరాకాష్ట.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

### భాషా పండితులకు న్యాయం చేయండి

త్వరలోరానున్న పదోన్నతుల షెడ్యూల్డులో పండితులకు న్యాయంచేసి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి. వెంటనే స్కూల్ అసిస్టెంట్ హోదాకల్పించాలి. ఉన్నత పాఠశాలల్లో చేస్తున్న వెట్టిచాకిరి నిలువరించాలి. దశాబ్దాల పోరాటానికి చరమగీతం పాడాలి. అధికారులుచిత్తశుద్ధితో న్యాయం చేయాలి. మాతృభాషబోధకుల నిరాశనిస్పృహలను తొలగించాలి.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, సిద్దిపేట

### కాటారంని డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

జయశంకర్, భూపాలపల్లిజిల్లాలో కాటారం మండలాన్ని డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం తక్షణమేప్రకటించాలి. గతంలో కాటారం కరీంనగర్‌జిల్లాలో,మంథని డివిజన్‌లోఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటువల్ల కాటారం జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకిరావడం జరిగింది. కాటారం ప్రస్తుతం వ్యాపార, వాణిజ్య,విద్యా కేంద్రంగా పేరుగాంచినది. చుట్టుపక్కల మండలాలు అయిన మహాముత్తారం,మల్లహార్,పలిమెల, మహదేవ్‌పూర్‌తో పాటు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన, త్రివేని సంగమం అయిన కాళేశ్వరం కూడా ఈప్రాంతంలోనే ఉన్నది. నిత్యం కాటారంగుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల, చెన్నూర్‌తోపాటు మహారాష్ట్రలోని గడ్చిరోలి, సిరోంచ నాగ్పూర్ తదితర ప్రాంతాలు, ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క,సారలమ్మ జాతరకు వెళ్లడానికి ఇక్కడి నుండేవెళ్లుతారు. ఇక్కడ అన్నిప్రభుత్వ కార్యాలయాలున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గాయాలు మానలేదు!

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు జగన్‌కు అండగా ఉండాలని ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డిసెలవిచ్చారు. అయితే ప్రభుత్వ వైద్యులు డా.సుధాకర్ నుంచి ఈ రోజువరకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు ఎంతో మంది వివక్షకు గురవుతున్నారు. వేధింపులు భరించలేకపోతున్నారు. పాలకపార్టీ నేతల ఒత్తిళ్లకు ఆత్మహత్యలు కూడా చేసుకున్న ఉదంతాలు ఉన్నాయి. అలాగే మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వారుకూడా వేతనాలు సరైన సమయానికి రాక, బకాయిల చెల్లింపు జరగక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడంవలన ఎక్కువగా నష్టపోతున్నది.ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలే. వారికి ఉద్దేశించిన అనేక సంక్షేమ పథకాలు అటకెక్కించారు. మరి ఇంకా జగన్‌కు అండగా ఎందుకు ఉండాలో ప్రతి ఒక్క దళితుడు సమీక్షించుకోవాలి.

-జి.భారతీదేవి, కృష్ణాజిల్లా

### విద్యుత్ కోతలతో రైతులు విలవిల!

నిరాటంకంగా వ్యవసాయానికి విద్యుత్ అంటూ ముఖ్యమంత్రి చెబుతున్నది వాస్తవం కాదు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంతోసహా రాష్ట్రంలో తొమ్మిది గంటలు నిరాటంకంగా ఇవ్వవలసిన విద్యుత్ కనీసం ఆరు గంటలు కూడా ఇవ్వడం లేదు. తగినంత నీరు అందక పైరులు ఎండిపోతున్నాయి. పాలకులు అసత్య ప్రకటనలు మాని రైతులకు రోజుకు తొమ్మిది గంటలు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలి. లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

ఈమధ్య పసిపిల్లల నుంచి టీనేజర్ల వరకు చాలా మంది ద్విచక్రమోటారు వాహనాలు,కార్లు నడుపుతూ దర్శనమిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించడం శోచనీయం. డ్రైవింగ్ లైసెన్సులకు నిర్దిష్ట నిబంధనలున్నా వాటన్నింటిని తుంగలో తొక్కి వాహనాలు నడుపుతుంటె చూస్తున్న మనకే భయమేస్తోంది. కొందరు హోదా కోసం, ఇంకొందరు సరదా కోసం ఈ సాహసాలకు ఒడిగడుతున్నారు. మోపెడ్లు, బైకులు, స్కూటీలే కాకుండా కార్లను కూడా చిన్న పిల్లలు దర్జాగా నడిపేస్తున్నారు. నగరాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా గ్రామాల్లో కూడా ఈ సంస్కృతి నానాటికీ పెరుగుతోంది. చిన్న పిల్లల చేత డ్రైవింగ్ చేయించడం వల్ల వారేగాక, రోడు మీద నడిచేవారు కూడా ప్రమాదాలకు గురయ్యే ఆస్కారముంది. ఇది ఆయా పిల్లల తల్లిదండ్రులకు చెలగాటం కావచ్చు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# త్రిపుర ఓటర్ల తీర్పు లెఫ్టా, రైటా?

**పొత్తుల సమీకరణాలతో బిజెపిని అడ్డుకోవచ్చని సిపిఐ(ఎం) భావిస్తుండగా, సిపిఐ(ఎం) కాంగ్రెస్ కూటమి ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోరుతున్న తిప్రామోతాతో పొత్తు పెట్టుకుంటే గిరిజనేతర ప్రాంతాల్లో తమకు లాభంచేకూరుతుందని బిజెపి అంచనా వేస్తోంది. కేరళవంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ముఖా ముఖి తలపడుతున్న సిపిఐ(ఎం) త్రిపురలో పొత్తుపెట్టుకోవడాన్ని రాజకీయ అవకాశవాదంగా ప్రజల ముందుకు బిజెపి తీసుకెళ్తుంది. మరోవైపు తృణమూల్ పార్టీ విడిగాపోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే జరగనున్న త్రిపుర ఎన్నికల తీర్పు దేశ రాజకీయాల్లో ప్రధానంగా బిజెపి వ్యతిరేక పొత్తుల సమీకరణాలకు నాంది పలికే అవకాశాలున్నాయి.**



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

దేశంలో తొమ్మిది రాష్ట్రాల్లో ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2024 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ముందు జరిగే ఈ రాష్ట్రాల ఎన్నికలు ఎంతో కీలకమైనవి. రెండుసార్లు వరుసగా అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వానికి సెమీఫైనల్సే అని చెప్పవచ్చు. అందుకే బిజెపికి ఈ ఎన్నికలు పెను సవాలు విసురుతున్నాయి. తొలుతగా ఫిబ్రవరిలో ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ 2014లో ఢిల్లీ పీఠం ఎక్కాక ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయడంలో సఫలమయింది. త్రిపుర ఎన్నికలు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లతోపాటు సిపిఐ(ఎం)కు అగ్నిపరీక్ష లాంటివి. 2018 వరకు సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ ఉండే త్రిపురలో బిజెపి అనూహ్యంగా అందలమెక్కింది. కేంద్రంలో మోడీప్రభుత్వం అధికారం చేపట్టాక ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయాలని భావించిన బిజెపి క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్, దాని అనుబంధ సంఘాల సహాయసహకారాలతో చురుకైన పాత్ర పోషించింది. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 1.5శాతం ఓట్లే సాధించిన బిజెపి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 44.4 ఓట్ల శాతంతో 36 సీట్లు సాధించి 25సంవత్సరాలు నిరాటంకంగా పాలిస్తున్నమాణిక్ సర్కార్ నేతృత్వంలోని సిపిఐ(ఎం) ప్రభుత్వం కోటలను బద్దలు కొట్టింది. రాష్ట్రచరిత్రలో 35సంవత్సరాలు అధికారంలో ఉన్న సిపిఐ(ఎం) 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 51.7 శాతం ఓట్లతో 49 సీట్లు సాధించగా, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 33సీట్లు కోల్పోయి 16 స్థానాలకే పరిమితం అయింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ 43.6 శాతం ఓట్లు పొందింది. రాష్ట్రంలో బిజెపిఉనికి ప్రారంభమయ్యాక తీవ్రంగా నష్టపోయింది కాంగ్రెస్ పార్టీయే. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 36.5 శాతం ఓట్లతో పది స్థానాలు సాధించిన కాంగ్రెస్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 7.4 శాతం ఓట్లు మాత్రమే పొంది ఒక్క సీటు కూడా సాధించలేదు. 2015 తర్వాత రాష్ట్రంలో బిజెపి ప్రభావం ప్రారంభంతో అధికార సిపిఐ(ఎం)కు ప్రత్యామ్నాయం బిజెపియే అనే వాతావరణం ఏర్పడింది. 2018 ఎన్నికల ముందు కాంగ్రెస్ నుండి బిజెపిలోకి పెద్దఎత్తున వలసలు జరిగాయి. నిరాటంకంగా పాలిస్తున్న మాణిక్ సర్కార్‌పై ఉండే ప్రభుత్వ వ్యతిరేక ఓటును బిజెపి అందిపుచ్చుకొని అధికారం చేపట్టింది. వామపక్షాలతో సైద్ధాంతిక వైరుధ్యం ఉన్న బిజెపి సిపిఐ(ఎం) పార్టీలు ముఖాముఖి తలపడ్డ రాష్ట్రం త్రిపురయే. దేశవ్యాప్తంగా వామపక్షాలకు పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, రాష్ట్రాలలో బలముంది. పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం బిజెపితో తృణమూల్ పార్టీ తలపడుతుండగా, కేరళలో బిజెపి బలం నామమాత్రమే. మూడవ రాష్ట్రమైన త్రిపురలో మాత్రం ఈ రెండుపార్టీల మధ్య ముఖాముఖి పోరు ఉండడంతో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొని ఉంది. దేశవ్యాప్తంగా ఎదుగుతున్న బిజెపిని అడ్డుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న వామపక్షాలు సొంత బలమున్న త్రిపుర నుండి బిజెపి పతనాన్ని శాసిస్తామనే విశ్వాసంతో అడుగులేస్తున్నాయి. బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో 2018లో బిజెపి అధికారం చేపట్టాక బిజెపి, సిపిఐ(ఎం) పార్టీల మధ్యరాష్ట్రంలో పెద్దఎత్తున హింసాత్మక ఘటనలు జరిగాయి. బెంగాలీలు అధికంగా ఉండే ఈరాష్ట్రంలో 2020 తర్వాత పశ్చిమ బెంగాల్‌లో పాలకపక్షమైన తృణమూల్ కాంగ్రెస్ ప్రభావం కూడా అధికంగానే ఉంది. సంస్థాగతంగా బలపడేందుకు బిజెపి 2021లో జరిగిన స్థానిక ఎన్నికలను సద్వినియోగించుకొని భారీ విజయాన్ని సాధించింది. స్థానిక ఎన్నికల్లో బిజెపి 59 శాతం ఓట్లను సిపిఐ(ఎం) 18 శాతంఓట్లు సాధించగా తృణమూల్ కాంగ్రెస్ 16 శాతం ఓట్లు సాధించి ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న సంకేతాలను



ఇచ్చింది. బిప్లబ్ కుమార్ దేబ్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించడంతోపాటు ఆయన తరుచు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఆయన పదవికి ఎసరు తెచ్చాయి. నాలుగు సంవత్సరాలు పాలించిన బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి బిజెపి అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది. ఆర్‌ఎస్‌ఎస్ బీజాలున్న బిప్లబ్ కుమార్ దేబ్ స్థానంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిన మాణిక్ సాహానుపార్టీ 2022 మే నెలలో ముఖ్యమంత్రిగా చేసింది. సంవత్సరంలోపు ఎన్నికలున్న సమయంలో ముఖ్యమంత్రి మార్పు బిజెపికి ఎటువంటి ప్రయోజనం చేకూరుస్తుందో చూడాలి. 2013 ఎన్నికల ప్రచారంలో ఏడవ పే కమిషన్ ఏర్పాటు, ఉద్యోగాల కల్పన, ఉచిత స్మార్ట్‌ఫోన్ల పంపిణీ, మహిళలకు డిగ్రీవరకు ఉచిత విద్యవంటి హామీలను ఇచ్చిన బిజెపి ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోవడం ఆ పార్టీకి నష్టం చేకూర్చవచ్చు. కాంగ్రెస్ నుండి భారీగా వలసలు వచ్చిన నేతలకు బిజెపి సైద్ధాంతికతో వైరుధ్యాలు, పార్టీలో అంతర్గత అసమ్మతి పెద్దఎత్తున ఉండడం బిజెపికి ప్రతికూలతలు. ఈ ఐదేళ్లలో బిజెపి సంస్థాగతంగా పటిష్టమవడం ఆ పార్టీకి ప్రత్యేకమైన బలం. క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్ బలపడడం బిజెపికి అదనపు బలం. ఇక ప్రతిపక్ష పార్టీల స్థితిగతులను పరిశీలిస్తే ప్రజాబలం గల మాణిక్ సర్కార్ నాయకత్వం సిపిఐ (ఎం)పార్టీకి ప్రత్యేక బలం. సెక్యులర్ సిద్ధాంతానికి కట్టుబడడం,సంస్థాగతంగా బలంగా ఉండడం సిపిఐ(ఎం)కు అదనపుబలం. గతంలో మాణిక్ సర్కార్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఆ పార్టీకి తోడ్పడుతాయి. పాతికేళ్ల సిపిఐ(ఎం) పాలనలో రాష్ట్రం మౌలిక సదుపాయాల కల్పనలో పేదరిక నిర్మూలనలో వెనుకబడిపోయిందనే విమర్శ ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో, 2021స్థానిక ఎన్నికల్లో సిపిఐ(ఎం) వరుసగా పరాజయాల ప్రభావం పార్టీ కేడర్‌పై పడింది. బెంగాలీయుల బలంతో రాష్ట్రంలో రాజకీయ ప్రవేశం చేసిన తృణమూల్ కాంగ్రెస్‌తో సిపిఐ(ఎం)కు నష్టం చేకూరే అవకాశాలున్నాయి. జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రస్తుతం సంస్థాగతంగా బలహీనపడింది. పెద్దనాయకుల మొదలుకొని కిందిస్థాయి కార్యకర్తలు పార్టీని వీడడంతో అభ్యర్థులను కూడా వెతుక్కోవాల్సిన పరిస్థితిలో ఆపార్టీ ఉంది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతల వలసలు, ఓటు బ్యాంకు మొత్తం వైఎస్‌ఆర్‌సిపికి బదలీ కావడంతో కాంగ్రెస్ ఎపిలో నష్టపోయిన పరిస్థితే ఇప్పుడు త్రిపురలో కూడా నెలకొంది. రాష్ట్రంలోని మైనార్టీఓట్లపైనే కాంగ్రెస్ పెద్దఎత్తున ఆశలు పెట్టుకుంది. నూతనంగా రంగప్రవేశం చేసిన తృణమూల్ కాంగ్రెస్ రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్తుంది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఆధ్వర్యంలో పార్టీ పలు కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతోంది. ఇటీవల రాష్ట్రంలో బిజెపికి తృణమూల్ కాంగ్రెస్‌కు మధ్య జరిగిన పలు హింసాత్మక ఘటనలతో తృణమూల్ కాంగ్రెస్ నిత్యం వార్తల్లో ఉంటుంది. సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీలు ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో బిజెపి ఓటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లు చీలకుండా ఉండాలని పొత్తుకు సిపిఐ(ఎం) చొరవ తీసుకుంటుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోవాలని దాదాపు నిర్ణయించిన సిపిఐ(ఎం)గ్రేటర్ త్రిపాలాండ్ డిమాండ్ చేస్తున్న 'తిప్రామోతా'తో కూడా జట్టుకట్టాలని భావిస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ తిప్రామోతాతో పొత్తుకు అయిష్టంగా ఉంది. బిజెపి ఓటమే లక్ష్యంగా సిపిఐ(ఎం) తిప్రామోతాతో పొత్తుకు సిద్ధమవుతోంది. గిరిజనప్రాంతాలతో కూడిన ప్రత్యేక రాష్ట్రడిమాండ్ చేస్తున్న తిప్రామోతా తమ డిమాండ్‌కు ఆమోదం తెలుపుతూ రాతపూర్వకంగా హామీ ఇచ్చే పార్టీతోనే పొత్తుపెట్టుకుంటామని బహిరంగంగా ప్రకటించింది. త్రిపుర రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలతోనే కాకుండా అసోం, మిజోరం రాష్ట్రాలతోపాటు బంగ్లాదేశ్ సరిహద్దులో నివసించే గిరిజనుల ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక గిరిజన రాష్ట్రం ఏర్పాటుచేయాలని వీరి డిమాండ్. పొత్తుల సమీకరణాలతో బిజెపిని అడ్డుకోవచ్చని సిపిఐ(ఎం) భావిస్తుండగా, సిపిఐ(ఎం) కాంగ్రెస్ కూటమి ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోరుతున్న తిప్రామోతాతో పొత్తు పెట్టుకుంటే గిరిజనేతర ప్రాంతాల్లో తమకు లాభంచేకూరుతుందని బిజెపి అంచనా వేస్తోంది. కేరళవంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ముఖాముఖి తలపడుతున్న సిపిఐ(ఎం) త్రిపురలో పొత్తుపెట్టుకోవడాన్ని రాజకీయ అవకాశవాదంగా ప్రజల ముందుకు బిజెపి తీసుకెళ్తుంది. మరోవైపు తృణమూల్ పార్టీ విడిగాపోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే జరగనున్న త్రిపుర ఎన్నికల తీర్పు దేశ రాజకీయాల్లో ప్రధానంగా బిజెపి వ్యతిరేక పొత్తుల సమీకరణాలకు నాంది పలికే అవకాశాలున్నాయి. ●

# నిర్వీర్యమవుతున్న విద్యావ్యవస్థ!


జి.అశోక్‌కుమార్

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ఏర్పడినటువంటి వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వాలను నిర్దేశించే నియంతలు కానీ అది ఎంతవరకు నిజం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మన భారతదేశం. కానీ నిజానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉందా! అంటే అది ఎవరి కోసం!భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లయినా సమస్య ప్రజలు ఇంకా చీకటి గదిలోనే, అరకొర ఆదాయంతో రోజువారీ జీవితాలను సాగదీస్తూ వస్తున్నారు. అయితే స్వతంత్ర్యం సిద్ధించింది ఎవరికీప్రజలకు లేకా పాలకులకా! దేశం మొత్తం అధమంలో 40.5శాతం కేవలం ఒక శాతం వ్యాపారం చేసే వారి దగ్గరే ఉంది. దీన్ని చూసి అర్థం చేసుకోవచ్చు మనదేశం ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో. అయితే స్వతంత్ర్యం సిద్ధించిన సమయంలో ఒక్క మహా మనిషి ఏమడంటే స్వతంత్రం రూపంలో అధికారం తెల్ల దొరలచేతుల నుండి నల్లదొరల చేతుల్లోకి మారుతుంది. అంతే కానీ పెద్దమార్పు సంభవించేదేమీలేదు. ఈ మాటలు ఇప్పటి పరిస్థితులకు సరిపోతాయి. ఇదంతా పక్కన పెడితే స్వతంత్ర్య నంతరం నుండి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. అయినా మనదేశ స్థితిగతులు మార్చింది అంతంత మాత్రమే. విద్యకు మాత్రమే దేనినైన మార్చగల శక్తి ఉంది. అలాంటి వ్యవస్థకు ప్రభుత్వాలు ఎంత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే అంత దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ నిజానికి ప్రభుత్వాలు ఇలా చేయడం లేదు. భారతదేశంలో ఉన్న విద్యావ్యవస్థ ఒక వ్యక్తి మనుగడకు తోడ్పడడం చాలాకష్టం. అంతేకాకుండా ప్రభుత్వాలు ఈ విద్యావ్యవస్థను ఇంకా నిర్వీర్యం చేస్తున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం విద్యఅనేది ప్రతిపౌరుడి ప్రాథమిక హక్కు. కానీ అది ఇప్పుడు వ్యాపారం అయిపోయింది. అందువల్ల భారత దేశంలో నాణ్యమైన విద్య సామాన్యప్రజలకు అందుబాటులో లేదు. ప్రభుత్వం ప్రజలను ఎప్పుడూ విజ్ఞానవంతులనుచేయ్యదు. చేస్తున్నట్టు నటిస్తుంది అంతే. నిజంగా వారు జ్ఞానవంతులు. అయితే వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. దానివల్ల ప్రభుత్వం మనుగడ కష్టమవుతుంది. అందువల్ల ప్రభుత్వాలు అలా చేయవు. ప్రజాస్వామ్యం అనేది భారతదేశంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎక్కువకాలం కొనసాగదు అనిపిస్తుంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలదే పైచేయి ఉండాలి. కానీ నాయకులది కాదు. కానీ ఇప్పుడున్న పరిస్థితులు దీనికిపూర్తిగా విరుద్ధంగాఉన్నాయి. ప్రజల్లో విజ్ఞానంకరవై అజ్ఞానంతో ఒకపార్టీపైన ఒక నాయకుడు పైన అభిమానం పెంచుకొని ఆ అభిమానం తలకెక్కి బానిసలుగా మారి వాళ్లు ఏదిచేసినా దానిని సమర్థిస్తూ వారిని వారు మోసం చేసుకుంటున్నారు. వీరు చేసే ఈ పనులు భావితరాలపైన ఏవిధంగా ప్రభావితం చూపుతాయో కనీసం అవగాహన ప్రజలకు లేదు. ప్రజలు బానిసత్వానికి అలవాటు పడ్డారు. అప్పుడేమో బ్రిటిష్‌వారికి ఇప్పుడేమో సొంత పార్టీలు అనుకుంటున్న ప్రభుత్వాలకు. ఒకచట్టం ప్రవేశపెట్టిన ఒక పథకం తెచ్చినా, చర్చ ఉండదు. బిల్లు ప్రవేశపెట్టే ప్రోటోకాల్ అసలు పాటించరు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎక్కువకాలం కొనసాగదని ఆనాడే బి.ఆర్ అంబేద్కర్ బిసిసికి ఇచ్చిన ఇంట ర్వ్యూలో అన్నారు. ఎందుకంటే దానికి ఎన్నికల పద్ధతి కారణం. అది ఎలావుంటే ప్రభుత్వాలు తమ అభ్యర్థులను ఎలా ఎంపిక చేస్తుందో ప్రజలకు తెలియదు. ఒకవేళ పార్టీలు తమ అభ్యర్థులను ఒక అసమర్థుడిని నిలబెట్టిన ప్రజలుపార్టీ గుర్తునుచూసి మాత్రమే ఓటువేస్తారుకానీ సమర్థవంతుడు కాదా అని ఎవ్వరూ చూడరు. పార్టీ ఎవరినైతే పోటీకి పంపుతుందో వారుమాత్రమే సరైన అభ్యర్థి అని ఓటు వేస్తారు. అలా అక్కడ గెలిచేది పార్టీయే కానీ అక్కడ పోటీ చేసిన వ్యక్తికాదు. అలాంటప్పుడు అతను పార్టీచెప్పిన పనులు మాత్రమే చేస్తాడు ప్రజలు చెప్పినవికావు. అలా ఈవిధంగా అసమర్థ రాజకీయ నేతలు దేశాన్ని ఏలుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభ్యర్థి కన్నాపార్టీ ముఖ్యం. ఇలా జరగడం వల్ల అభ్యర్థి అర్హత నిర్ణయించడం లేదు. ఈ తంతుకు ఎప్పుడైతే స్వస్తి పలుకుతామో అప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. ●

# ప్రజాస్వామ్య పరిరక్షణకే ఓటు!

మిద్దె సురేష్

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ముఖ్యమైనది. 18 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుష తారతమ్య బేధం లేకుండా వయోజనులైన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది భారత రాజ్యాంగం. బ్రిటిష్ పరిపాలన కాలంలో తొలి విడతగా 1884లో స్థానిక సంస్థలకు, 1892లో ప్రాంతీయ మండలితోపాటు 1937లో ఎన్నికలను నిర్వహించారు. అయితే ఈ ఎన్నికల్లో కొంతమంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో విద్యావంతులు, పన్ను చెల్లింపుదారులు, సంపన్నులు మాత్రమే ఉండేవారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 326 ప్రకారం దేశంలో 18ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది. 1950 జనవరి 25న కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011 జనవరి 25నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రతియేడాది జరుపుకుంటారు. ఓటుహక్కుపై ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విద్యార్థులకు అవగాహనకై ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం ఇస్తుంది. కానీ ఓటు హక్కు నమోదుకు, ఓటు వినియోగించుకోవడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని పలు నివేదికలు తెలుపుతున్నాయి. గతంలో ఓటరు అర్హత వయసు 21 ఏళ్లుకాగా దానిని 1988లో 18ఏళ్లకు తగ్గించారు. 1998 నాటి అరవై-మొదటి సవరణ బిల్లు భారతదేశంలో ఓటరు అర్హత వయస్సును తగ్గించింది. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ఏర్పాటు చేసిన సంస్థ,భారత ఎన్నికల సంఘం. ఈ కమిషన్ సుప్రీంకోర్టు వల్లనే, రాజ్యాంగం ఏర్పరచిన స్వతంత్ర వ్యవస్థ. ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉండదు. భారత ఎన్నికల సంఘం ఓటరు నమోదుకు చాలాసందర్భాలలో అవకాశం ఇస్తుంది. అప్పుడు ఓటరు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25ని జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఇది కమిషన్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 25 జనవరి 2011న ప్రారంభమై ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం. ఈ మేరకు న్యాయ మంత్రిత్వశాఖ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని అప్పటి సమాచార, ప్రసార శాఖమంత్రి




నేడు జాతీయ ఓటరు దినోత్సవం

అంబికా సోనీ విలేకరులతో తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వసంస్థలు ర్యాలీలు నిర్వహిస్తాయి. మన దేశంలో ఎన్నికలపై యువతీ, యువకుల్లో ఆసక్తిని పెంచేందుకు 18ఏళ్లు దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు యేటా జనవరి 25న జరుపుకుంటున్నదే జాతీయ ఓటర్ల దినోత్సవం. ఈ రోజున ఓటు ఎందుకు ఉపయోగించుకోవాలి? దాని గొప్పదనం ఏమిటి? ఓటు వేయకపోతే ఏం జరుగుతుంది? అనే అంశాలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తాయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు. ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకుంటారు. అందుకే దేశంలో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. తన ఓటు హక్కుతో నచ్చినవారిని అందలం ఎక్కించగలరు. నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగలరు. ఎంతో విలువైన ఈ ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం వంటిది. ప్రపంచంలో పేరుగడించిన వారు కూడా ప్రజావ్యతిరేక విధానాలు ప్రవేశపెడితే ఓటుతో ప్రభుత్వాలను పడగొట్టిన సందర్భాలు ఉన్నాయి. ప్రముఖులు నేనే గొప్ప నాకు ఎవ్వరూ పోటీ లేరని ప్రగల్భాలు పలికిన నేతలు ప్రజావ్యతిరేక ఓటుతో ఓటమి పాలైన ఘటనలు చూశాం. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రధానమైనది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే వజ్రాయుధాన్ని మనకు భారతరాజ్యాంగం మనకు కల్పించింది. ఓటుహక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చు. ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకుగాను యేటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మనది. భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజైన 1950 జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 2011 నుంచి యేటా ఒక్కో నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. గతేడాది 11వ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన అంశాలు ప్రధానంగా ' మా ఓటర్లను శక్తివంతం చేయడం, అప్రమత్తంగా, సురక్షితంగా సమాచారం ఇవ్వడం' అనేనినాదంతో జరుపుకున్నాం. నిత్యం అవినీతి, కుళ్లు రాజకీయాలను చూసే యువతకు ఓటు పట్ల ఆసక్తి తగ్గుతోంది. నేను ఒక్కన్ని ఓటువేయకపోతే ఏమవుతుంది, ఏంకాదులే అని చాలామంది ఆలోచిస్తున్నారు. నీటి చుక్కలన్నీ కలిస్తేనే కదా సముద్రం అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది. అంతేకాదు ఓటు వేయడం మన బాధ్యత. ప్రభుత్వాన్ని ధైర్యంగా ప్రశ్నించగలం. నడిరోడ్డున నిలబెట్టి నిలదీయగలం అని గ్రామీణ ప్రాంతాల వారు ఎక్కువగా నమ్ముతారు. ఏ ఎన్నికలు వచ్చినా ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు. ఓటు వేయకపోవడం అంటే పోరాటంకాదు లొంగిపోవడమే – కీత్‌ఎల్లిసన్. ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వాలను తిరిగి ఇంటికి పంపగల శక్తి ఓటర్లకు ఉంది. ఈ యేడాది 12వ జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నాం. ●

# 27న పొన్నూరుకు సిఎం రాక

**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 27వ తేదీ సాయంత్రం పొన్నూరుకు రానున్న నేపథ్యంలో అధికారులు మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు.



ముఖ్యమంత్రి పొన్నూరు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

పొన్నూరు మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి కుమారుడు వివాహానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి హాజరుకానున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలీ శర్మ పరంధయ్య కళ్యాణ మండప హాలును, హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్న టీచర్స్ కాలనీలో ఓ స్థలాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి బారికేడింగ్, బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, తెనాలి సబ్ కలెక్టర్‌లతో చర్చించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అడిషనల్ ఎస్పీ అనిల్, తెనాలి డియస్పీ స్రవంతిరాయ్, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, అర్బన్ సిఐ మాతంగి బాబి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన వైకాపాతోనే సాధ్యం

### వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి రజని

**మాచర్ల, జనవరి 24 ప్రభాతవార్తః** రాష్ట్రంలో సుపరిపాలన అందించడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని అన్నారు. సోమవారం రాత్రి మాచర్ల పట్టణంలోని మార్కెట్‌యార్డులో జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు.



మార్కెట్‌యార్డు పాలక వర్గ ప్రమాణ స్వీకారంలో మంత్రి రజని

రాష్ట్రంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామాన అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి పేదవాని ఇంటికే వైద్య సేవలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే పాతికేళ్ల పాటు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్నారు. రానున్న ఎన్నికలు చంద్రబాబునాయుడుకు చివరివని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. అనంతరం మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా తాడి వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా కొత్తమాసు పాండు రంగారావు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజ్యోత్ హనుమంతునాయక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, కామనబోయిన కోటయ్య యాదవ్, శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

# జాగర్లమూడి వాటర్ ప్లాంట్ తనిఖీ

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 24, ప్రభాతవార్త :** వేసవికాలంలో గుంటూరు నగరంలో తాగునీటి సరఫరాలో సమస్యలు లేకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు,కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.మంగళవారం గుంటూరు నగరంలోని ఎల్‌ఎల్‌ఆర్ రిజర్వాయర్‌కు నీటిని సరఫరా చేయుట సంగం జాగర్లమూడి వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు.పర్యటనలో తొలుతగా జాగర్లమూడి ప్లాంట్ నుండి ఎంత వాటర్ ఎల్‌ఎల్‌ఆర్ రిజర్వాయర్ కు సరఫరా



అగుతుంది,తాగునీటి సరఫరా సమయాలు,క్లోరినేషన్ వంటి వివరాలను ఇంజనీరి ంగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగం జాగర్లమూడి లోని రిజర్వాయర్ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 1948లో నిర్మాణం ప్రారంభించి 1956లో ప్లాంట్‌ను వినియోగంలోనికి తెచ్చారన్నారు.రానున్న వేసవికాలంలో గుంటూరు నగరంలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,లీకులు ఏమైనా ఏర్పడి ఉంటే వెంటనే వాటికి మరమ్మత్తులు నిర్వహించాలని అధికారులన ఆదేశించారు.ప్రస్తుతం నూతన ప్లాంట్ ద్వారా 25మిలియన్ లీటర్స్ ఫర్ డే(ఎంఎల్‌డి) తాగునీటి సరఫరా అవుతుందని మరమ్మత్తులకు లోనైన పాటప్లాంట్‌ను కూడా మరమ్మత్తులు చేసి వినియోగంలోనికి తెస్తే మరో 25ఎంఎల్‌డి తాగునీరు అందుబాటులోనికి వస్తుందన్నారు.సదరు పర్యటనలో నగర పాలక సంస్థ ఎస్‌ఈ భాస్కర్,ఈఈ శాంతిరాజు,ఇతర ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# క్రీడారంగంలోని మురికిని మరోసారి బహిర్గతం చేసిన మహిళా రెజ్లర్ల ఆందోళన

### --పోరాడుతున్న క్రీడాకారిణులకు సంఘీభావం తెలపటం ప్రతి ఒక్కరి బాధ్యత

**గుంటూరు కల్చరల్, జనవరి 24, ప్రభాతవార్త :** భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు,పార్లమెంట్ సభ్యుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ పై దిగ్భ్రాంతి కరమైన ఆరోపణలు చేస్తూ జరుగుతున్న మహిళా రెజ్లర్ల ఆందోళన భారత క్రీడారంగంలో మురికిని మరోసారి బహిర్గతం చేసిందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.తమను ఆ పార్లమెంట్ సభ్యుడు లైంగికంగా వేదిస్తున్నారని నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన అగ్రశ్రేణి భారతీయ మహిళా రెజ్లర్ల ఉద్యమానికి సంఘీభావం తెలియజేయడం ప్రతిఒక్కరి బాధ్యత అని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.క్రీడాకారిణులను వేదించే కేసుల్లో అవసరమైన సమర్థ న్యాయప్రక్రియను తక్షణం ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని క్రీడా విభాగాలు అన్నింటిలో లైంగిక వేధింపుల వ్యతిరేక కమిటీలను ఏర్పాటుచేయాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.తమకు న్యాయం జరగాలని పోరాడుతున మహిళా రెజ్లర్లకు సంఘీభావం పలకటం ప్రతిఒక్కరి బాధ్యత అని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# ఎన్‌హెచ్‌ఆర్‌జేసీ గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా మెండెం కోటేశ్వరరావు

**తుళ్లూరు, జనవరి24, ప్రభాతవార్తః** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్(ఎన్‌హెచ్‌ఆర్‌జేసీ) గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా తుళ్లూరు మండలానికి చెందిన మెండెం కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్‌హెచ్‌ఆర్‌జేసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతబ్ రే మంగళవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఏడాదిపాటు ఆయన ఈ పదవిలో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయం చేసేందుకు కృషి చేస్తానని మెండెం కోటేశ్వరరావు తెలిపారు.



# గుంటూరు వార్త





ఏర్పాట్ల పరిశీలనలో ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి.

# తిక్రోటేశ్వరుని తిరునాళ్ళకు సకల ఏర్పాట్లు

**-సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు**

**-పాల్గొన్న జిల్లా అధికారులు**

**నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త :** శివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద నిర్వహించే త్రికోటేశ్వరుని తిరునాళ్ళకు సకల ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్‌గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. బుధవారం కోటప్పకొండ వద్ద తిరునాళ్ళ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జిల్లా స్థాయి అధికారులతోవారు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ కోటప్పకొండ తిరునాళ్లను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 18న నిర్వహించే తిరునాళ్ళకు వచ్చే భక్తులకు అవసరమైన త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్‌రవాణా ఇతర సౌకర్యాలు అన్నీ కల్పిస్తామని తెలిపారు. ఇతర జిల్లాల నుండి భక్తులు, యాత్రికులను దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక వసతులు కల్పించేందుకు జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించామని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ తిరునాళ్ళకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. కొండకు వచ్చేందుకు తిరిగి వెళ్లేందుకు పూర్తిగా వన్‌వే మార్గలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకలెక్టర్, స్థానిక శాసనసభ్యుల సూచనల మేరకు పమిడిమర్రు మీదుగా, పెట్లూరివారిపాలెం వైపు, కాలువకట్ట వైపు, ఎల్లమంద మార్గంతదితర రూట్లు సిద్దంగా ఉంటాయన్నారు. అదే విధంగా దొంగతనాల నియంత్రణకు, ఇతర అవాంఛనీయ సంఘటనలకు అవకాశంలేకుండా గట్టి భద్రతా చర్యలు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ వై రవిశంకర్ రెడ్డి ఈ సందర్భంగా వివరించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది తిరునాళ్లకు 17లక్షల మంది రావాటం జరిగిందన్నారు. ఈ ఏడాది 20లక్షల వరకు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఏర్పాడిన తర్వాత నిర్వహిస్తున్న తిరునాళ్ల మహోత్సవాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు పర్యాయాలు సమీక్ష సమావేశాలు నిర్వహించామని వివిధ విభాగాల అధికారులకు ప్రత్యేకంగా వారు నిర్వహించే విధులపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. క్యూలైన్లు, ప్రసాదాలు, ట్రాఫిక్, విద్యుత్, మంచినీరు ఇతర అవసరమైన అన్నీ వసతులు ఎటువంటి లోపాలు తలెత్తకుండాసామాన్యులు ప్రశాంత వాతావరణంలో దైవ దర్శనం చేసుకుని క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు, ఇవో వేమూరి గోపి, జిల్లా అదనపు ఎస్పీ బిందు మాధవ్, డిఎస్పీ సిహెచ్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, అధికారులు

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నవసమాజ నిర్మాణానికి దోహదపడాలి

### - రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి24, ప్రభాతవార్త:** జాతీయ సేవా పథకం వాలంటీర్లు నవసమాజ నిర్మాణానికి దోహదపడాలని రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి అన్నారు. వర్సిటీలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రెక్టార్ మాట్లాడుతూ వాలంటీర్లు సామాజిక సైనికాధికారులుగా పనిచేయాలన్నారు.




ఎన్.ఎస్.ఎస్ సేవలను పాఠ్యాంశాలలో భాగంగా చేర్చి టైంటేబుల్‌ను రూపొందిస్తామన్నారు. మరొక అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిద్దిదటంతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సేవలు వెలకట్టలేనివి అన్నారు. విద్యతో పాటు సామాజిక సేవ కళాశాలల అభివృద్ధికి నాక్ అనుమతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న సిడిసి డీన్ ఆచార్య మధుబాబు మాట్లాడుతూ ప్రస్తుతం బోదనతోపాటు సామాజిక సేవలు చేయడం కష్టమని, రెండింటినీ సమన్వయం చేసుకుని కార్యక్రమాలను నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. పి.జి కో ఆర్డినేటర్ ఆచార్య ఎల్. ఉదయకుమార్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సేవా దృక్పదంతో సేవలందించాలన్నారు. ఆచార్య బ్రహ్మాజీరావు మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణ కల్గిన సామాజిక సైనికులుగా తీర్చిదిద్దటంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు యూనివర్సిటీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్లు ఆచార్య రవిశేఖర్, డా॥రవిశంకర్ రెడ్డిలు మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో వచ్చిన నూతన విధానాలను వివరించారు. ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల ప్రోగ్రాం అధికారులు, ప్రిన్సిపాల్స్, ఎస్‌బిఐలో జీరో బ్యాలెన్స్ అకౌంట్ తీయాలన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఆచార్య జి.నాగరాజు, ఆచార్య కె.వి.నిరుపమ, డా॥సి.హెచ్. రవికుమార్, డా॥సూర్యనారాయణ, అనుబంధ కళాశాలల ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

### ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో

# ఘనంగా కాసరనేని సదాశివరావు శతజయంతి వేడుకలు

**గుంటూరు విద్య, జనవరి 24, ప్రభాతవార్త :** విద్య,వైద్యరంగంలో డాక్టర్ కాసరనేని సదాశివరావు సేవలు చిరస్మరణీయం అని ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు.డాక్టర్ కాసరనేని సదాశివరావు శతజయంతిని పురస్కరించుకొని స్థానిక చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాలలో శతజయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు,కళాశాల యాజమాన్యం మరియు కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం డాక్టర్ కాసరనేని సదాశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా వచ్చిన మాజీ



రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ వైద్యరంగంలో భారతదేశం లోనే గొప్ప శస్త్రచికిత్స నిపుణులుగా పేరు కలిగి కీర్తి ప్రతిష్టలు పొందడమే కాకుండా,మారుమూల గ్రామాల్లోని ప్రజలకు,పేదవారికి వైద్యసేవలను అందించిన తన సేవానిరతిని చాటుకున్న గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ సదాశివరావు అని ఆయన అన్నారు.కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా పాల్గొన్న పి.వి.శంకరరావు,పాతూరి కోటేశ్వరరావు ఇరువురు మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమవద్దకు వచ్చే రోగులకు నిస్వార్థంగా సేవ చేయడమే తనకు ఇచ్చే గురుదక్షిణ అని తన వద్ద వైద్య శిక్షణ పొందే శిష్యులకు సూచించేవారని డాక్టర్ కాసరనేని సదాశివరావు భావాలు ఈనాటి మరియు భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని పేర్కొన్నారు.కళాశాల ప్రిని ్స పాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించడంలో ఆయన ముఖ్యపాత్ర వహించడమే కాకుండా నాగార్జున ఎడు ్యకేషన్ సొసైటీ వ్యవస్థాపక సెక్రటరీగా,అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ పరిధిలో అనేక విద్యాసంస్థలు స్థాపనకు వాటి అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు.కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీష్ మద్దినేని,కళాశాల పాలకమండలి సభ్యులు చుక్కపల్లి రమేష్,డాక్టర్ పి.గోపిచంద్,కళాశాల అకాడమిక్స్,ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ కాసరనేని సదాశివరావు మనుమడు కృష్ణవర్ధన్,కళాశాల డీన్స్,వివిధ శాఖల విభాగాధిపతులు,అధ్యాపక,అధ్యాపకేతర బృందం,డాక్టర్ కాసరనేని సదాశివరావు శతజయంతి వేడుకలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జైహింద్ అనే నినాదంతో భారతీయులందర్నీ ఏకం చేసిన సుభాష్ చంద్రబోస్

**గుంటూరు కల్చరల్, జనవరి 24, ప్రభాతవార్త :** జైహింద్ అనే నినాదంతో భారతీయులందర్ని ఏకంచేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రమశిక్షణ,దేశభక్తి,సేవాతత్పరతలకు మారుపేరని అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.స్థానిక కొత్తపేటలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద అవగాహన సంస్థ సభ్యులు జయంతి కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ ఎ.హరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో సుభాష్ చంద్రబోస్ ఒక అసాధారణ వ్యక్తిగా వెలుగొందారని ఆయన ఆచరణలో చూపించిన ధైర్యం,సాధించిన విజయాలు 20వ శతాబ్దపు భారతదేశ ముఖచిత్రంపై ఆయనను అపూర్వవ్యక్తిగా ఆవిష్కరిస్తాయన్నారు.అవగాహన సంస్థ సభ్యుడు,జర్నలిస్టు ఎ.భగత్ మాట్లాడుతూభారత స్వాతంత్ర్య సమరంలో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించకున్నవాడు సుభాష్ చంద్రబోస అన్నారు.కార్యక్రమంలో బోస్ విగ్రహా కమిటీ సభ్యులు ఎన్.మల్లేశ్వరరావు,నాగేశ్వరరావు,కొండయ్య మాట్లాడారు.



# జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో సుమేధ విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, జనవరి 24, ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్ విద్యార్థులు



జాతీయస్థాయిలో రెయిన్‌బో ఆర్ట్స్ అకాడమీ గుజరాత్ వారు గత నెలలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 29బంగారు,24 వెండి,13కాంస్య పతకాలతో మొత్తం 66బహుమతులు గెలుపొందారు. సుమేధ నుండి అత్యధిక విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించినందుకు గాను డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి కి కళారత్న అవార్డుతో అభినందించారు.గెలుపొందిన విద్యార్థులకు మెడల్ ్స,సర్టిఫికేట్స్ అందజేశారు.కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 'యువగళం' పాదయాత్రకు మద్దతుగా

# గుంటూరులో భారీర్యాలీ

### నల్లచట్టాలతో ర్యాలీలను అడ్డుకుంటే తగిన గుణపాఠం: నజీర్

**గుంటూరు, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించనున్న 'యువగళం'పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ అందుకు



మద్దతుగా మంగళవారం గుంటూరులో తూర్పు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మహమ్మద్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్ నుంచి హిందూ కళాశాల కూడలి వరకు సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా నజీర్ అహ్మద్ మట్లాడారు.చట్టచట్టాలతో ర్యాలీలను అడ్డుకుంటే తగిన గుణపాఠం చెబుతున్నామని అన్నారు.. ఈసందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.. పార్టీ సీనియర్ నేతలు ప్రత్తిపాటి పుల్లారావు, అలపాటి రాజేంద్రప్రసాద్, జూలకంటి బ్రహ్మారెడ్డి , తెనాలి శ్రావణ్‌కుమార్, దేగల ప్రభాకర్, మద్దిరాల మ్యానీ వంటి తదితరులు పాల్గొన్నారు.

# ఎ కొండూరులో 50శాతం పన్నుల వసూళ్లు..

**ఎ కొండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఆదేశాల మేరకు ఎ కొండూరు మండలంలో ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు (తిరువూరు) 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇళ్ల పన్నుల బకాయిలు, కొత్త పన్నులు కుళాయిల టాక్స్‌లు, సాపుల టాక్స్‌లు, నూటికి నూరుశాతం వసూళ్లకు ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలకు, సచివాలయాల కార్యదర్శులతో నిత్యం సలహాలు, సూచనలతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రస్తుతం 50శాతం వసూళ్లు నిర్వహించినట్లు ఇన్‌చార్జ్ ఈవోపిఆర్‌డి మిద్దే భాస్కరరావు మంగళవారం ప్రభాత'వార్త'కు తెలిపారు. మార్చి నెలాఖరు వరకు వీటిని నూటికి నూరుశాతం వసూళ్లకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎం.భాస్కరరావు తెలిపారు. మండలంలోని 21 గ్రామ పంచాయితీల్లో ఉన్న 14 సచివాలయాల గ్రేడ్-5, కార్యదర్శులు ఆయా గ్రామాల్లో విస్తృతంగా తిరిగి టార్గెట్ పూర్తి చేశారని భాస్కరరావు తెలిపారు. కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమలవిష్ణు గ్రామ పంచాయతీల కార్యదర్శులు కెటి రాజు, శోభన్ బాబు, వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాత్రయాత్ర విజయవంతం చేయాలి

**బాపట్లరూరల్, జనవరి24, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ తలపెట్టిన యువగళం మహాపాదయాత్ర విజయవంతం చేయాలని కల్లు,నీరా ఫైనాన్స్ కార్పోరేషన్ మాజి చైర్మన్ జేపి గౌడ్ కోరారు. ఈ సందర్బంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం మహాపాదయాత్ర విజయవంతంగా జరగాలని తిరుపతి వెంకటేశ్వరస్వామిని ప్రార్ధించామన్నారు. తిరుపతి వెంకటేశ్వరస్వామిని చిత్తూరుజిల్లా తెలుగుదేశంపార్టీ బీసి ఈడిగ గౌడ్,సాధికార కమిటి అధ్యక్షులు బూసానాగరాజుగౌడ్,కార్యదర్శి రెడ్డప్పలతోకలిసి తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకొవడంజరిగిందని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**బాపట్ల, జనవరి24, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పదకం నిధుల అనుసందానంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్ధానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ భవనాల నిర్మాణాల పనులపై పంచాయితి రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను అధికారులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ భవనాలను గడువులోగా పూర్తి చేయాలనాన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు మొదులు కాని ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధుల సహాకారం తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించిన ప్పటికి నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. జిలాల్లో నేటికి 29 గ్రామ సచివాలయాల భవనాలు మొదలు కాకపోవడం పై అధికారులపై మండి పడ్డారు. రైతు భరోసా కేంద్రాలు 65, వైఎస్ఆర్‌హెల్త్ క్లినిక్‌లు 80భవణాల నిర్మాణ పనులు మొదలు కాకపోవడం పై అదికారుల పై అగ్రహం వ్యక్తం చేశారు. చీరాల పట్టణంలో అధికంగా పెండి ంగ్‌లో ఉండటం పై అరా తీసారు. ప్రభుత్వ భూములు అక్రమణలకు గురవడం నీరు నిల్వఉండటం వివాదాస్పదంగా ఉన్న భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చెపడుతున్న పనులన్నిటికి బిల్లులు తక్షణమే అన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. ఎంపి ల్యాండ్స్ నిధులతో చెపడుతున్న అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలన్నారు. రేపల్లె నియోజకవర్గంలో మంజూరైన 10 అభివృద్ధి పనులకు రూ.1.90కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికి వరకు రెండు పనులు పూర్తికాగా ఆరు పనులు పురోగతిలో ఉన్నాయని మిగిలిన రెండు పనులు ప్రారంబం ఎందుకు కాలేదని ప్రశ్నించారు. పర్చూరులో రూ.22లక్షల నిదులతో చెపట్టిన 22 పనులు పురోగతి ని అడిగి తెలుసుకున్నారు. చీరాల నియోజకవర్గంలో రూ.46,4లక్షల నిధులతో చెపట్టిన 14 పనుల పురోగతిపై అరాతీసారు. మిగిలిన నియోజకవర్గాలల్లో మంజూరైన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. పురోగతి లేని 13 పనులకు సంబందించి గుత్తేదారులకు నోటీసులు జారీ చేసామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన 469 పనులను ఇంజనీరింగ్ అధికారలు యుద్ద ప్రాతిపధికన పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు కేవలం 242 పనులు మాత్రమే పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన పనులన్నిటిని త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరిసే్త క్షమించేదిలేదన్నారు. ఇప్పటి వరకు చెపట్టిన పనులకు సంబందించిన బిల్లులు తక్షణమే ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రజా అవసరాలను గురించి మంజూరు చేసిన పనులు వెగంగా పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఈ శ్రీనివాసులు, డీఈలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

## బాల్యంలో బాలబాలికల ఇద్దరికీ సమానంగా ఇంటిపనులు నేర్పించాలి

**తాడేపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :** జాతీయ బాలికా దినోత్సవం ప్రోగ్రాం గుడ్ షెఫర్డ్ సిస్టర్స్‌హ్యూమన్ రైట్ ్స ఇన్‌చార్జీ సిస్టర్ లతా ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. మంగళగిరి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ అంకమ్మరావు జాతీయ బాలికా దినోత్సవం సందర్బంగా పోస్టర్స్‌ను రీలిజ్ చేశారు. సీఐ అంకమ్మరావు మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్బంగా బాలబాలికందరికీ సమాన హక్కులు అందించాలని, బాల్యం నుండే ఇద్దర్ని సమానంగా చూడాలనే పోస్టర్స్‌ను రీలిజ్ చేయడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ పి.శిరోమణి మాట్లాడుతూ బాల్యవివాహాలు అరికట్టాలని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని తెలియజేశారు. కార్యక్రమంలో టౌన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ పగడాల శిరోమణి, మహేష్‌బాబు సిబ్బంది, బిఎన్ఆర్ స్కూల్ హెచ్ఎం ఏడుకొండలు సిబ్బంది అంగనా ్వడీ టీచర్స్ సచివాలయం మహిళా పోలీస్ ఆత్మకూర్ చి ల్డ్రన్స్ పార్లమెంట్ చిల్డ్రన్స్ సిబ ్బంది, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ కరుణాలయం ఇన్‌చార్జ్ సిస్టర్ ఊర్మిళ, హ్యూమన్ రైట్స్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ కె.అనూష మంగళగిరి మండల కో-ఆర్డినేటర్ నేలటూరు నాగమణి, నాగలక్ష్మీ కరుణాలయం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కామ్రేడ్ బావిరెడ్డి వెంకటేశ్వర్లు 43వ వర్ధంతి

**కొల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త:** పేదల కోసం అనేక ఉద్యమాలను కామ్రేడ్ బావిరెడ్డి వెంకటేశ్వర్లు చేశారని సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ అన్నారు. బావిరెడ్డి వెంకటేశ్వర్లు 43వ వర్ధంతి సందర్భంగా పెసర్లంక అడ్డరోడ్డు వద్ద ఉన్న వెంకటేశ్వర్లు స్మారక స్థూపానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు సేవలను, ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కనపర్తి బెన్‌హర్, గంటా రాంబాబు, ప్రభాకరరావు, అరవ రామకృష్ణ, అమర్తలూరి కృపానందం, గళ్ళా చంద్, సుంకర సాంబశివరావు, బొల్లిముంత వెంకటనారాయణ, తాడికొండ చిన్నబ్బాయి, వేపూరి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

**కొల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త:** జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించామని కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ తెలిపారు. మంగళవారం కొల్లూరు జడ్‌పి బాలికోన్నతపాఠశాలలో జరిగిన జాతీయ బాలికా దినోత్సవంలో సూపర్‌వైజర్లు మాట్లాడుతూ ఆడపిల్లను రక్షిద్దాం, ఆడపిల్లను చదివిద్దాంపై అవగాహన కల్పించారు. ఉన్నతమైన చదువులు చదువుకోవటం వల్ల భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉషారాణి, నాగరాజకుమారి, మాధవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ అనంతభోగేశ్వరస్వామికి అభిషేకాలు

**కొల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లూరులో వేంచేసియున్న శ్రీగంగాపార్వతి సమేత శ్రీ అనంతభోగేశ్వరమల్లేశ్వరస్వామి దేవస్థానంలో స్వామికి కుబేర పాశుపతాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహన్యాస పూర్వక ఏకరాదురాభిషేకం, అనంతరం ఆవునేయితో కుబేర పాశుపత రుద్రాభిషేకం జరిగింది. స్వామివారిని తామరపూలతో విషేకంగా అలంకరించారు. ఆభిషేక ప్రసాదంగా ఆవునేయిని భక్తులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ వాసులు చిలుకూరు వెంకటభాస్కరసీతారామాంజనేయులు, ఆలయ అర్చకులు అనంతశర్మ నిర్వహించగా దేవస్థాన బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పర్యవేక్షించారు.



## రిపబ్లిక్ డే పరేడ్‌కు విజ్ఞాన్స్ ఎన్‌సీసీ విద్యార్థులు ఎంపిక

**పొన్నూరు, జనవరి 24, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఇద్దరు విద్యార్థులు చాగం రాఘవి(బీబీఏ ఎల్ఎల్‌బీ-రెండో సంవత్సరం) షేక్ అస్విల్ అహ్మద్(బీసీఏ మూడో సంవత్సరం)లు ఈ నెల 26న న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎన్‌సీసీ విభాగంలో ఎంపికయ్యారని యూనివర్సిటీ వీసి కార్యాలయం బుధ మంగళవారం తెలియజేసింది. 26న జరిగే రిపబ్లిక్ డే కవాత్ ప్రోగ్రాంలో యూనివర్సిటీకి చెందిన ఇద్దరు వవిద్యార్థులు ప్రధానమంత్రి ర్యాలీతోపాటు ఫ్లాగ్ ఏరియా కాంపిటీషన్ అనే రెండు విభాగాలలో పాల్గొనడానికి ఎంపికవడం గర్వకారణమని తెలియజేసింది. రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఎఎన్ఓ శివకోటేశ్వరరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.



## ప్రభుత్వ సలహాదారు సజ్జలను కలిసిన మైనార్టీ నాయకులు

**పొన్నూరు, జనవరి 24, ప్రభాతవార్త:** ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని పొన్నూరు ముస్లీం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ కార్పొరేషన్‌ల పదవీ కాలాన్ని రెండు సంవత్సరాలు పొడిగించిన నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపేందుకు వెళ్ళి సజ్జలను, చెల్లుబోయిన వేణుగోపాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సజ్జలను కలిసిన వారిలో షేక్ నాజర్, నన్నపనేని ప్రసాద్, అనిల్, ఖయ్యూం, అబ్దుల్లా, మురళీ, జాఫర్, మౌలాలి, చాన్‌బాషా తదితరులున్నారు.



## స్వామి దర్శనానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు

**పొన్నూరు, జనవరి 24, ప్రభాతవార్త:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకొనేందుకు ఆర్టీసిలో దర్శనం టిక్కెట్లు నమోదు చేసుకొన్నట్లుగానే శ్రీశైలం శ్రీ మల్లిఖార్జునస్వామివారిని దర్శించుకునేందుకు కూడా ఆర్టీసి బస్సులలో దర్శనం టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చని ఆర్టీసి మేనేజర్ తోట శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశం ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తుందన్నారు. ప్రయాణీకులు ఈ విషయాన్ని గ్రహించి ఆర్టీసి బస్సులలో ప్రయాణించి మీ ప్రయాణాన్ని సురక్షితం, సుఖమయం చేసుకోవాలని కోరారు. స్పర్శ దర్శనానికి రూ.500, అతి శ్రీఘ్రదర్శనమునకు రూ.300లు, శ్రీఘ్రదర్శనమునకు రూ.150లో పాటు సర్వీస్ చార్జీ కింద ప్రతి దర్శనమునకు రూ.20అదనంగా చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అభివృద్ధి దిశగా పయనిస్తున్న సంగం

### -సంగం ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ-సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 24, ప్రభాతవార్త:** సంగం డెయిరీ ఉత్పత్తులతో పాటు ఆహార ఉత్పత్తుల రంగంలో గణనీయమైన వాటాను సాధించే దిశగా సంగం డెయిరీ పయనిస్తుందని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి సంగం డెయిరీలో మంగళవారం నూతనంగా తయారు చేసి పలు రకాల ప్రొడక్ట్ ్సను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఔత్సాహికులను సమన్వయం చేసుకొంటూ కొత్త రకాల ఉత్పత్తులను మార్కెట్లోకి తెస్తున్నట్లు చెప్పారు. తాను డెయిరీ ఛైర్మన్ అయ్యే నాటికి 40వేల లీటర్ల పాలను సేకరిస్తున్న సంగం డెయిరీ నేడు ఆరు లక్షల పైగా లీటర్ల పాలను పాడి రైతుల నుండి సేకరిస్తున్నట్లు చెప్పారు. గతంలో గుంటూరు జిల్లాకు పరిమితమైన ఈ డెయిరీ రాష్ట్రంలోని ఏడు జిల్లాల నుంచి నేడు పాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. డెయిరీ ఉత్పత్తులతోపాటు సామాన్యులు వినియోగించే ఆహార ఉత్పత్తుల రంగంలో మరికొంత భాగాన్ని సంగం డెయిరీ ఆక్రమించడం ద్వారా, వినియోగదారులకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులను అందిస్తూ డెయిరీకి లాభాలను తీసుకురావాలని పాలకవర్గం నిర్ణయించిందన్నారు. సంగం డెయిరీ తయారు చేస్తున్న శీతల పానీయాలు సబ్జా లస్సీ, ఆరెంజ్, మ్యాంగో డ్రింక్ వంటివి మార్కెట్లో సంగం డెయిరీ బ్రాండ్‌కు అత్యంత ప్రాముఖ్యత తెచ్చాయన్నారు. పాడిరైతుల అభివృద్ధి కోసం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసం సంగం డెయిరీ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ గోపాలకృష్ణన్, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా వివిధ రకాల ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేశారు. సంగం డెయిరీ మాజీ ఛైర్మన్ స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి 30వ వర్ధంతి సందర్భంగా డెయిరీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 13రకాల కొత్త ఉత్పత్తులను ఆవిష్కరించారు.





## సీఎం జగన్‌ను కలిసిన డాక్టర్ రూత్‌రాణి కుటుంబ సభ్యులు

**పొన్నూరు, జనవరి 24, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని పొన్నూరు మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ రూత్‌రాణి కుమారుడు వివాహం ఈ నెల 27వ తేదీన పట్టణంలోని పరంధయ్య పంక్షన్ హాలులో జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌కు శుభలేఖ అందచేశారు. వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని రూత్‌రాణి జగన్‌ను కోరారు. అందుకు జగన్మోహనరెడ్డి తప్పని సరిగా వివాహానికి హాజరవుతానని వారికి హామీ ఇచ్చారు. రూత్‌రాణి వెంట వైకాకా రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు ఉన్నారు.



## షారోన్ హైస్కూల్లో క్రీడల పోటీలు

**తెనాలి, జనవరి 24, ప్రభాత వార్త :** స్ధానిక షారోన్ హైస్కూల్లో వార్షిక క్రీడల పోటీలను మంగళవారం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఎం.శ్యామ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పౌరులందరూ రాజ్యాంగ బద్ధులై ఉండాలి

**బాపట్లరూరల్, జనవరి24, ప్రభాతవార్త :** దేశంలోని పౌరులందరూ రాజ్యాంగ బద్దులై ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఫోరం పర్‌బెటర్ అద్వర్యంలో ప్రచురించిన కరపత్రాలను ఆయన అవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిత్యజీవితంలో అందరూ రాజ్యాంగ విలువలను అచరించాలన్నారు. రాజా ్యంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని రాజా ్యంగ లక్ష్యాల సాధన కోస ం తమవంతు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం ప్రభోదిస్తున్న సమానత్వం భావాలను ప్రతి ఒక ్కరూ నిత ్యం నెమరువేసుకోవాలన్నారు. అనంతరం ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు మాట్లాడుతూ రాజా ్యంగ ప్లాటినం జూబ్లీ ఉత్స వాలు సమీపిస్తునందున రాజ్యాంగ అక్షరాస్యత ఉద్యమాన్ని చెపట్టినట్లు అయన తెలిపారు. బాపట్ల జిల్లాను సంపూర్ణ రాజ్యాంగ అక్షరాస్యత కల్గిన జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష ్యంగా పెట్టుకున్నామన్నారు. రాజా ్యంగ సందేశాన్ని ప్రతి ఒక్కరి వద్దకు తీసుకువెలతామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు జీవి తదితరులు పాల్గొన్నారు.



## యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

**బాపట్ల, జనవరి24, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27వ తేదిన కుప్పం నుంచి చేపట్టబోయే యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. స్ధానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో యువగళం పాదయాత్ర వివరాలను తెలియస్తూ బ్రోచర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భం గా వేగేశన నరే ంద్రవర్మ మాట్లాడుతూ బ్రీటీష్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బ ందులకు చలించి ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్య సాధించి ప్రజలకు స్వేచ్ఛావాయువును ప్రసాదించారు. ప్రస్తుతం వైసిపి పాలనలో మన రాష్ట్ర పరిస్ధితి కూడా అలాగే ఉందన్నారు. ప్రజలకు అండగా ఉంచి వారి కష్టాలను స్వయంగా చూసి వారికి భరోసా ఇవ్వడానికి చేపడుతున్న మహోత్తర కార్యక్రమమే యువగళం అన్నారు. యువగళం కార్యక్రమానికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఈ నెల 25వ తేది ఉదయం 8 గంటలకు కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వద్ద నుంచి బాపట్ల నియోజకవర్గ టిడిపి కార్యాలయం వరకు మహాపాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. దారి పోడవునా ఉన్నదేవాలయాలు, చర్జ్‌లు, మసీదులలో యువగళం కార్యక్రమం విజయవతం కావాలని ప్రత్యేక ప్రార్ధనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణా అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అద్యక్షులు ముక్కామలశివ, నాయకులు దయాబాబు, అంద్రేయ, పరీద్‌మస్తాన్, అబ్రార్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బిజేపి దృతరాష్ట్ర కౌగిలి ముస్లీంలకు వద్దు

**బాపట్ల, జనవరి24, ప్రభాతవార్త :** బిజేపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముస్లీంల పై అనేక దాడులు చేస్తూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముస్లీంల పై కపట ప్రేమను చూపిస్తూ దృతరాష్ట్ర కౌగిలి చూపించటం హాస్యాస్పదంగా ఉందని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు పఠాన్‌రాజేష్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజేపి పరిపాలనలో ఉన్న రాష్ట్రాలైన యూపి. గుజరాత్‌లలో ఒక ఎంఎల్యే, ఎంయలసీ, రాజ్యసభ సభ్యులు, కేంద్ర మంత్రి వర్గంలో సభ్యులు ఒక్కరైనా ముస్లీంలు లేకుండా చేసి వారిని రాజకీయంగా సామాజికంగా అణిచివేసిన ప్రభుత్వం బిజేపి ప్రభుత్వం అని అన్నారు. విద్యాపరంగా ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్, భారత తోలి విద్యాశాఖా మంత్రి మౌలానా అజాద్ ఎర్పాటు చేసిన స్కాలర్‌షిప్‌ను కూడా రద్దు చేసిన ఘనత బిజెపిదేనన్నారు. అటువంటి బిజేపి యెక్క దృతరాష్ట్ర కౌగిలి ముస్లీంలకు వద్దన్నారు. ఎస్టీ, ఎస్సీ, బీసి మైనార్టీల సంక్షేమానికి దేశాభివృద్ధియానికి కట్టుబడి పాలన సాగించే పార్టీ కాంగ్రెస్‌పార్టీనేనన్నారు. దేశంలో కాంగ్రెస్‌పార్టీతోనే ముస్లీంలకు పూర్వ వైభవంవస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణాధ్యక్షులు దేవరాజ్, నాయకులు రేణుక, తాజుద్దీన్, కలాం, జహిరున్నీసా. నక్కల రాంబాబు, గడ్డం ఇసాక్, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సంఘంలోనికి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల

**మంగళగిరి, జనవరి 24, ప్రభాతవార్త :** మంగళగిరిలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల మంగళవారం ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘంలో చేరారు. మంగళవారం ఆమె నివాస గృహంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘంలో ఆమె చేరారు. ఈ సందర్భంగా శంకర్రావు కాండ్రు కమలకు సంఘం కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంత రం శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు రాజకీయంగా తహ హక్కులనూ పూర్తిగా పొందలేక పోతున్నారని, రాజకీయ పార్టీలు బిసిలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తూ పదవులను మాత్రం అ గ్రకులాలకే కేటాయిస్తు న్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల మాట్లాడుతూ శంకరరావు బీసీల కోసం నిరంతరం పోరాడుతున్నారని వారితో కలసి ప్రయాణించడానికి తాను సిద్దంగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, సంఘం రా ష్ట్ర నాయకులు అన్నవరపు నాగమల్లే్శ్వరరావు, జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్, జిల్లా మహిళా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి, నాయకులు ఉడతా శ్రీనివాసరావు, వాకా మాధవరావు, తిరువీధుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కాజాలో ఉచిత పశు వైద్యశిబిరం

**తాడేపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :** కాజాలో పాల ఉత్పత్తిదారల పరస్పర సహాయక సహకార సంఘం ఆవరణంలో సంఘం డైరీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ పశువైద్యులు డాక్టర్ కె.ప్రసాద్, డాక్టర్ వి.ఉమామహేశ్వరరావు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని సంఘ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. 120కి పైగా గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు బిఎంసీ ఇన్‌చార్జీ టి.ఆనందరావు, పీల్డ్ కో-ఆర్డినేటర్ ఏ.వేంకటేశ్వరరావు, ఫీల్డ్ సూపర్‌వైజర్ ఏ.లక్ష్మీనారాయణ, సంఘ అధ్యక్ష కార్యదర్శులు బి.శ్రీనివాసరెడ్డి, యు.శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో పరిటాల రవీంద్రకు నివాళి

**మంగళగిరి, జనవరి 24, ప్రభాతవార్త :** పరిటాల రవీంద్ర 18వ వర్థంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఒక వ్యక్తిగా మొదలైన ప్రస్థానం..ఒక శక్తిగా మారి రాష్ట్రస్థాయిలో తనకంటూ ఒకముద్ర వెసుకున్న మహానీయుడు పరిటాల రవీంద్ర అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ, జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరాం ప్రసాద్, మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, పరుచూరుకృష్ణ, దేవినేని శంకరనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాలకు పార్టీలో సముచిత స్థానం

### ప్రభుత్వ విప్ రామకృష్ణారెడ్డి

**వెల్దుర్తి, జనవరి 24 ప్రభాతవార్త:** వైసీపీ పార్టీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని రచ్చుమలపాడు గ్రామానికి చెందిన 25 టీడీపీ కుటుంబాలు మంగళవారం ఆ పార్టీని వీడి వైసీపీలో చేరాయి. ఎమ్మెల్యే పీఆర్కే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.



# మున్సిపల్ కమిషనర్ రమణబాబుకు ఘన సత్కారం

**మాచర్ల, జనవరి 24 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘం జాతీయ స్కాచ్ అవార్డును సాధించడంతో మున్సిపల్ కమిషనర్ రమణబాబును మంగళవారం తహసీల్దార్ రమేష్‌కుమార్ దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ క్లీన్ మాచర్ల, గ్రీన్ మాచర్ల నినాదంతో కమిషనర్ రమణబాబు మాచర్ల పట్టణాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. వెనుకబడిన పల్నాడు ప్రాంతమైన మాచర్ల మున్సిపాలిటికీ జాతీయస్థాయి అవార్డు రావడం గర్వకారణమన్నారు. ఇటువంటి అవార్డులు ముమ్ముందు ఎన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.



# జగనన్న కాలనీలో సీపీఐ నేతలు పర్యటన

**గురజాల, జనవరి 24 ప్రభాతవార్త:** మండలంలోని జంగమహేశ్వరపురం జగనన్న కాలనీలో మంగళవారం సీపీఐ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా వారు కాలనీలో లబ్ధిదారులతో ముచ్చటించారు. జగనన్న కాలనీల పేరిట ఊర్లు నిర్మిస్తామని ప్రగల్భాలు పలికిన వైసీపీ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో ఎన్ని నిర్మాణాలు పూర్తి చేశారో చెప్పాలని సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ హుస్సేన్ ప్రశ్నించారు. గృహ నిర్మాణ సామాగ్రి పెరిగిన దృష్ట్యా ప్రతి లబ్ధిదారులకు రూ. 5 లక్షలు మంజూరు చేయాలన్నారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం లబ్ధిదారుల నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గురజాల మండల కార్యదరి ్శ అన్నపురెడ్డి పిచ్చయ్య, మాచర్ల ఏరియా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తప్పి పోయిన చల్లగుండ్ల నివాసి

**నకరికల్లు, జనవరి 24 ప్రభాతవార్త :** తమ కుటుంబ పెద్ద కనిపించటం లేదని స్దానిక పోలీస్‌స్టేషన్‌లో చల్లగుండ్ల గ్రామానికి చెందినకుటుంబసభ్యులు మంగళవారం ఫిర్యాదు చేసారు. వారి ఫిర్యాదులో వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నీలం వెంకట్రావ్‌సోమవారం ఉదయం పొలానికి వెళ్లారు. తిరిగి ఆయన ఇంటికి రాలేదు. ఉదయం టిఫిన్‌కి, మధ్యాహ్నం భోనానికి ఇంటికి రాక పోవటంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది ఆయన వద్ద ఉన్న సెల్‌ఫోన్ పని చేయక పోవటంతో ఆందోళనతో వారు పోలీస్‌లకు ఫిర్యాదు చేసారు. కాగా కనిపించక పోయిన వెంకట్రావ్‌కు కుటుంబ సమస్యలు లేవని ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని పోలీస్‌లు ఈ సందర్భంగా తెలిపారు.

# తైక్వాండ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్పీ అభినందన

**నరసరావుపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :** జాతీయ స్దాయిలో తైక్వాండోలో రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించిన కాంచనఅకాడమీ క్రీడాకారులను జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి మంగళవారం అభినందించారు. 19,20,21వ తేదీలలో తమిళనాడులో జాతీయ స్దాయిలో నిర్వహించిన ఛాంపియన్‌షిప్ పోటీలలో ఏపి నుండి 21మంది క్రీడాకారులు పాల్గొన్నారని కోచ్ యం రవిశంకర్ తెలిపారు. తమ అకాడమీ నుండి పాల్గొన్న 2సబ్ జూనియర్ బాలికలు, బాలుర విభాగంలో రుత్విక్‌లు బ్రాంజ్ మెడల్‌సాధించారని తెలిపారు. క్రీడాకారులతో పాటు కోచ్ రవిశంకర్‌ను ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి అభినందంచారు.



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన గ్రంధాలయ చైర్మన్ దేవానంద్

**నరసరావుపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్‌ను మంగళవారం గ్రంధాలయ చైర్మన్ బత్తులదేవానంద్ మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లాలో గ్రంధాలయ సంస్ద నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను ఆయన కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా గ్రంధాలయాల అభివృద్ధి గురించి తెలిపారు. పిడుగురాళ్ల శాఖ గ్రంధాలయానికి కేటాయించిన స్దలంతో పాటువినుకొండశాఖా గ్రంధాలయానికి స్దలం కేటాయించాలని కోరారు. గ్రంధాలయాల సెస్ బకాయిల, వివిధశాఖ గ్రంధాలయాలలో మరమ్మత్తులు చేసేందుకు సంబంధించి బిల్స్ సిఎఫ్ఎంఎస్ పెండింగ్‌లో ఉండటం తెలిపారు. కలెక్టర్ శివశంకర్ సమస్యలపై సానుకూలంగా స్పందిచారని చైర్మన్ దేవానంద్ తెలిపారు. కార్యక్రమంలో కందుల ఝాన్సీలక్ష్మి, ఎడ్లపాటి రాధ తదితరులు పాల్గొన్నారు.



# సైకిల్ రావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు...టిడిపి

**నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు సైకిల్ పాలన రావాలని సియంగా చంద్రబాబు ఉండాలని కోరుకుంటున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛారి ్జ డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం స్దానిక 29 వార్డులో నిర్వహించినఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో నివాసితులను, వ్యాపారులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైకాపా పాలనలో భారాలు పెరిగి పేద, మద్య తరగతి వారు భరించలేని పరిస్దితి వచ్చిందన్నారు. పన్నులు ప్రజలు చెల్లించలేకపోతున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ప్రజలు ఎంతో సంతోషంగాఉన్నారని తెలిపారు. తిరిగి రాష్ట్రానికి మంచి జరగాలంటే చ ంద్రబాబు రావాలని ప్రతి ఒక్కరు అనుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ అసమర్ద పాలన పై ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వనమా పవన్, సుబ్బారావు, శ్రీనివాసరావు, బాబు, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# గణతంత్ర దినోత్సవ వేడుకల రిహార్సల్స్ పరిశీలించిన ఎస్పి

**నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి నిర్వహించే పోలీస్ కవాతుకు సంబంధించిన రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ వై రవిశం కర్‌రెడ్డి మంగళ వారం పరిశీలించారు. జిల్లా ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ పర్యవేక్షణలో రమణ పరేడ్ కమాండర్‌గా పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను నిర్వహించారు. ఎస్పీ కవాతులో ఉన్న బలగాలను పరిశీలించారు. ఆద్యంతం సాగిన రిహార్సల్స్‌లో పోలీస్ అధికారులు, బలగాలు చేసిన కవాతు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉంటుందని అధికారులు తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో కవాతు నిర్వహించాలని ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, డిఎస్పీలు సిహెచ్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలలో ఎస్ఎస్అండ్ఎన్ విద్యార్థిని అంజలి సాయిలక్ష్మికి బంగారు పతకం

**నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త :**

రాష్ట్రస్దాయి జూనియర్ తైక్వాండో పోటీలలో ఎస్ఎస్అండ్ఎన్ కళాశాలకు చెందినఎంఎం అంజలి సాయిలక్ష్మి బంగారు పతకం సాధించారు. రేపల్లెలో జరిగిన 44కేజిల విభాగపు పోటీలలో పాల్గొని ప్రధమ స్దానం సాధించారు. ఈ నెల 27 నుండి 29 వరకు బెంగుళూరులో జరిగే జాతీయ స్దాయి పోటీలలో సాయిలక్ష్మి పాల్గొంటుందనిప్రిన్సిపల్ మల్లయ్య తెలిపారు. మంగళవారం జరిగిన సాయిలక్ష్మి అభినందన కార్యక్రమంలో పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుకపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, వ్యాయమ అధ్యాపకులు డాక్టర్ వై మధుసూధనరావులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎస్ఎస్అండ్ఎన్ విద్యార్థులు

**నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త :** విజయవాడలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్దానిక ఎస్ఎస్అండ్ఎన్‌కళాశాల విద్యార్ధులు కె ఏడు కొండలు, జి అశోక్‌లు ఎంపికయ్యారు. వివరాలను మేజర్ బిఎస్ఆర్‌కె రాజు మంగళవారం తెలిపారు. ఈనెల 26న ఇందిరగాంధీ స్టేడియంలో జరగబోవు నవ్యాంధ్రప్రదేశ్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన విద్యార్ధులను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు అభినందించారు. అదే విధంగా పాలకవర్గ సభ్యులు వేంకటేశ్వరరావు, బత్తుల మురళి, అప్పారావు, ప్రిన్సిపల్ మల్లయ్య అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వారిని అభినందించారు. మేజర్ రాజు మాట్లాడుతూ తమ విద్యార్ధులు ఏడుకోండలు, అశోక్‌లు గణతంత్ర దినోత్సవ వేడుకలలో సియం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు, రాష్ట్ర మంత్రులకు గౌరవవందనం అందిస్తారని తెలిపారు.

# ఏయంజిలో 32వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు

**చిలకలూరిపేట, జనవరి24, ప్రభాతవార్త:**

భద్రతా నియమాలను పాటించడం ద్వారానే ప్రమాదాలను నివారించగలుగుతామని స్దానిక మోటారు వాహనాల తనిఖీ అధికారి డివి నాగలక్ష్మి అన్నారు. పట్టణంలోని ఎయంజి సంస్ద ప్రాంగణంలో మంగళవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్బంగా విద్యార్దిని, విద్యార్దులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంవిఐ నాగలక్ష్మి మాట్లాడుతూ మానవ తప్పిదాలతోనే




ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపటం అత్యంత ప్రమాదకరమన్నారు. అలా నడిపిన వారికి జరిమానా వేస్తామన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి 6నెలల జైలుశిక్ష ఉంటుందని వివరించారు. ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి మాట్లాడుతూ ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి కారణం భద్రతా ప్రమాణాలు పాటించకపోవటమే అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరికి జాగ్రత్త అవసరం అన్నారు. ప్రమాదం జరిగితే జరిగిన నష్టాన్ని ఎవరూ పూడ్చలేరన్నారు. ఈ సందర్బంగా విద్యార్దులకు నిర్వహించిన వక్ర ్తృత్వపు పోటీలలో విజేతలకు యంవిఐ నాగలక్షి బహుమతలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎయంజి సిఎఓ మాసిలామణి, ప్రధాన ఉపాధ్యాయులు మేరి, కృపాదానం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లపై విచారణ

**నూజెండ్ల, జనవరి24, ప్రభాతవార్త:** మండలంలోని కమ్మవారిపాలెం, ముప్పరాజువారిపాలెం గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పీల్డ్ అసిసెంట్లు సర్పంచ్‌లకు సహకరించడం లేదన్న దానిపై వచ్చిన అభియోగాలపై క్లస్టర్ ఏపీడి ఈ బూసిరెడ్డి విచారణ చేశారు. కార్యక్రమంలో ఏపీవోలు, ఇరు గ్రామల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# ఘనంగా బాలికా దినోత్సవం

**నూజెండ్ల, జనవరి24, ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ బాలక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎంపిడివో జిలానీబాషా పాల్గొన్నారు. ఎంపిడివో మాట్లాడుతూ బాలికలు ఉన్న విద్య అభ్యసించడం ద్వారా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. క్రమం తప్పకుండా మంచి పౌషికాహారం తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం అన్నపూర్ణమ్మ, పిఎంసి చైర్మన్ వంగూరి అనంత ప్రసాద్, ఉపాధ్యాయులు సుభాష్‌చంద్రరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





**వినుకొండ.......**మండలంలోని నడిగడ్డ గ్రామంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. అనురాధ ఆధ్వర్యంలో బాలిక దినత్సోవం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడ పిల్లలను పుట్టనిద్దాం-బ్రతకనిద్దాం అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేష్‌బాబు, సూపర్‌వైజర్ ఇన్యాసమ్మ తదితరులు బాలికలకు బేటీ బచావో బేటీ పడావో, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి వివరించి అవగాహన కల్పించారు.

# ఘనంగా పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి

**వినుకొండ, జనవరి24, ప్రభాతవార్త:** రాయలసీమ ముద్దు బిడ్డ పరిటాల రవీ ంద్ర 18వ వర్ధంతి పరిటాల యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక విష్ణుకుండినగర్ కాల్వకట్ట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు హాజరయ్యారు. ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూస్వాములు, పెత్తందారులతో పోరాటం చేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి పరిటాల రవీంద్ర అని జీ.వీ అన్నారు. అనంతరం 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంతరావు, పెమ్మసాని నాగేశ్వరరావు, గన్నమనేని వెంకయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సి.వి కృష్ణయ్య మాస్టారు మృతికి ప్రముఖుల నివాళులు

**వినుకొండ, జనవరి24, ప్రభాతవార్త:** పట్టణంలోని విష్ణుకుండినగర్‌లో నివాసం ఉంటున్న విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు సి.వి కృష్ణయ్య మాస్టారు (70) గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పార్థివదేహాన్ని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తదితర పుర ప్రముఖులు సందర్శించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంతో మంది విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప వ్యక్తి కృష్ణయ్యమాస్టారు అని ఆయనతో ఉన్న జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేనివని గుర్తు చేసుకున్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.





# ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ పథకాలు

**మాచర్ల, జనవరి 24 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ అయ్యాయని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని వివరించారు. వాలంటీర్ వ్యవస్థను పటిష్ట పరిచి ప్రతినెలా ఒకటో తేదీకే ఇంటి వద్దకే పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. వార్డుల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్ మున్నా మురళి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాసరావు కుటుంబాన్ని రూ. 10 వేల ఆర్థికసాయం

**మాచర్ల, జనవరి 24 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని 25వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త దొడ్డా శ్రీనివాసరావు ఇటీవల మరణించారు. దీంతో టీడీపీ నేతలు మంగళవారం ఆయన గృహానికి చేరుకొని రూ. 10వేల ఆర్థికసాయంను కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# డొంక పోరంబోకు స్థలానికి ఎలాంటి ఆక్రమణలు జరగలేదు

### స్పందనకు వచ్చిన అర్జీలపై విచారించిన తహసీల్దార్



**కారంపూడి, జనవరి 24 ప్రభాతవార్త:** వివాదాస్పదమైన డొంక పోరంబోకు స్థలం ఎలాంటి ఆక్రమణలకు గురి కాలేదని తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కారంపూడిలోని 393 సర్వే నంబరులోని 1.95 సెంట్ల పోరంబోకు స్థలాన్ని పరిశీలించారు. కారంపూడికి చెందిన ముత్యాలంపాటి మల్లికార్జునరావు, పద్మలు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం వద్ద పురుగు మందు డబ్బాలతో పొలానికి వెళ్లే బాట ఆక్రమణకు గురైందని, పొలానికి రానివ్వడం లేదని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన విచారణ చేసి నివేదికను పంపాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డొంక పోరంబోకు స్థలాన్ని పరిశీలించారు. పొలాలకు వెళ్లే బాటను తనిఖీ చేశారు. ఎవరు రానివ్వడం లేదని బాధితులు మల్లికార్జునరావు, పద్మలను ప్రశ్నించారు. పొలాలకు వెళ్లే దారి ఆక్రమణకు గురైందా అని బాధితులను అడిగారు. వారి పొలం నుంచి బాట వరకు పరిశీలించారు. భవిష్యత్తులో డొంక పోరంబోకుకు పట్టాలిస్తే, ఇళ్ల నిర్మాణాలు జరుగుతాయనే ఆలోచనతోనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. విద్యుత్ స్తంభాలు అడ్డుగా ఉన్నాయని తహసీల్దార్‌కు తెలిపారు. రెవెన్యూ పరంగా డొంక పోరంబోకు స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా చూసే బాధ్యత మాకుంది తప్ప విద్యుత్ తీగలు తీసే బాధ్యత మాకు లేదని, అది విద్యుత్ శాఖాధికారులు చూసుకోవాలని అన్నారు. పొలాల బాట రైతులందరికీ సానుకూలంగా ఉంటుందని, ఆక్రమణలు జరిగితే ఉపేక్షించేది లేదని తెలిపారు.

**ముత్యాలంపాటి కోటేశ్వరరావు**

పొలాలకు వెళ్లే బాటను ఎవరూ ఆక్రమించలేదని రైతు ముత్యాలంపాటి కోటేశ్వరరావు తెలిపారు. తనకు ఏడు ఎకరాల భూమి సాగులో ఉందని, డొంక పోరంబోకు బాట ద్వారానే పొలాలకు వెళ్తున్నామని తెలిపారు. పొలాలకు రానివ్వకుండా ఎవరూ అడ్డగించలేదని కోటేశ్వరరావు విలేకరులకు తెలిపారు.

**తహసీల్దార్ శ్రీనివాసరావు**

స్పందనలో వచ్చిన అర్జీలపై డొంక పోరంబోకు స్థలాన్ని పరిశీలించినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. ఫిర్యాదిదారులతో పొలాల బాటను పరిశీలించామని, పొలాలకు రానివ్వకుండా ఎవరూ అడ్డగించలేదని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిని విద్యుత్ శాఖాధికారులు తొలగించాలని తెలిపారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సులేమాన్‌ఖాన్, వీఆర్వోలు కృష్ణ ప్రసాద్, కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతా

## -ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** ప్రజలు నాకిచ్చిన అవశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి గడప గడపకు తిరిగి లబ్దిదారులతో మాట్లాడారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకొన్నారు. లబ్దిదారుల వద్ద నుంచి సానుకూల స్పందన రావడంతో ఎమ్మెల్యే కిలారి ఉత్సాహంగా కనిపించారు. గత ప్రభుత్వాలు నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయన్నారు. తాను ఈ మూడున్నరేళ్ళలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమల చేశానన్నారు. ప్రజలు తమపై నమ్మకంతో ఇచ్చిన అవకాశం మేరకు వారికి సేవ చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నిడుబ్రోలులో ఎన్నో ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని నాగుల చెరువును రూ.కోటితో అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, పార్కు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పట్టణంలో కూడా ప్రయాణీకులు నిలుచునేందుకు అవకాశం లేక ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తున్న నేపథ్యంలో వారి అవసరాన్ని గుర్తించి గుంటూరు బస్టాండ్‌లో నూతనంగా బస్టాండ్ ఏర్పాటు చేయడంతోపాటు ఆ బస్టాండ్‌కు మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలామ్ పేరు పెట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో సచివాయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, తదితరాలకు సంబంధించిన పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు నిర్మాణం చేసి ప్రారంభించుకోవడం కూడా జరిగిందన్నారు. పట్టణ ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఒక్కొక్క సెంటర్‌కు రూ.కోటి నిధులతో సాంబశివనగర్ కాలనీలో, జయభారత్‌రెడ్డి నగర్‌లో రెండు పట్టణ ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను నూనతంగా నిర్మాణం చేసి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు ఈ పనులన్ని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు రూపొందించుకొని ముదుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, చిట్టినేని సతీష్, పలగాని రమేష్, నన్నపనేని వెంకట సుబ్బారావు(పెద్ది), ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, భవనం వంశీరెడ్డి, యందేటి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతకు నిదర్శనం ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి

## - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** ప్రజలకు సేవ చేసేందుకు, పాడి రైతుల ప్రయోజనం కోసం, అన్ని వర్గాలక సముచితస్థానం కల్పించి ముందుకు నడిపించిన, నడిపించిన మహనీయుడు స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చదౌరి అని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. సంగం డెయిరీ అభివృద్ధికి విశేషంగా కృషిచేసి క్షీరవిప్లవ ప్రధాతగా చరిత్రలో స్థానాన్ని సంపాదించిన నాయకుడు వీరయ్యచౌదరి మాత్రమేనన్నారు. రాజకీయంగా కూడా తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి రెవెన్యూ మంత్రిగా పనిచేసి రెవెన్యూశాఖలో ఎన్నో సంస్కరణలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారన్నారు. గుంటూరు జిల్లాలో, రాష్ట్రంలోని ఇతర జిల్లాలో కూడా క్షీర విప్లవ ప్రధాతగా గుర్తింపు సాధించారన్నారు. సంగం డెయిరీ అభివృద్ధిలో వీరయ్య చౌదరిది ప్రత్యేక భూమిక అన్నారు. జిల్లా రైతాంగం మరిచిపోలేని విధంగా వీరయ్యచౌదరి సేవలు అందించారన్నారు. మంచి మారుపేరుగా, ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించి ముందుకు నడిపించారన్నారు. వీరయ్యచౌదరి వర్ధంతి సందర్భంగా జిల్లాలో అనేక ప్రాంతాలలో వర్ధంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చింతలపూడిలో వీరయ్యచౌదరి విగ్రహానికి, పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లోని విగ్రహానికి, ఇంకా పలు చోట్ల ఏర్పాటు చేసిన విగ్రహాలకు నరేంద్రకుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు చోట్ల ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. డీవీసి హాస్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి, మాజీఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నన్నపనేని ప్రభాకరరావు, బొర్రు రామారావు, మాదాల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, చెన్నుపాటి భాస్కర్, లక్ష్మీనారాయణచదౌరి, ఆరె వరప్రసాద్, పిన్నమనేని కోటేశ్వరరావుచ, కొల్లా వీరయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త గాజులవర్తి జోజి కన్నుమూత



**తెనాలి, జనవరి 24, ప్రభాత వార్త :** సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు యువతను ముందుకు నడిపించి, వారిని విద్యా రంగం వైపు నడిపించి ఉపాధి రంగాల్లో స్థిరపరచిన ప్రముఖ సంఘ సంస్కర్త గాజులవర్తి జోజి (84)కొలకలూరు గ్రామంలో సోమవారం కన్నుమూశారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు గాజులవర్తి సాంబశివరావు ఉన్నారు. ఎం.ఎ.పి.హెచ్.డి ఉద్యోగ రీత్యా ప్రస్తుతం నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. దళిత వర్గాల్లో పేదరికం వల్ల నష్టపోతున్న యువతను మేల్కొలిపి, రోడ్లు భవనాలు అనేక నిర్మాణాల వైపు మళ్ళించి గ్రామంలో అనేక మంది యువకులకు అనేక ఉపాధి రంగాల్లో, యువతకు అనుభవం నేర్పి, పేదరిక నిర్మూలనకు కృషి మరువరానిదని, దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి రమేష్ మాదిగ అన్నారు. ఆయన భౌతికాయాన్ని మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి రమేష్ మాదిగ, జనసేన పార్టీ గుంటూరు జిల్లా కన్వీనర్ గుంటూరు కృష్ణమోహన్, మండల అధ్యక్షులు దివ్వెల మధుబాబు, మండల ఉపాధ్యక్షులు మల్లవరపు ఆనంద్, వైసిపి, టిడిపి నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

# కుటుంబరావుకు సత్కారం



**తెనాలి, జనవరి 24, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత దినోత్సవ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రంగస్థలం కళాకారుడు పందూరి కుటుంబరావును తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బడుగు రామూర్మి, కనగాల శ్రీనివాసరావు, ఉరిటి శ్రీనివాసరావు, రాంబాబు, ఎస్.సాంబశివరావు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, భవాని, జగన్, ఎం.రాఘవరావు, హేమంత్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జోడోయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**తెనాలి, జనవరి 24, ప్రభాత వార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మరి ముఖ్యంగా పేదల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేసేది ఒక్క కాంగ్రెస్ పాఈర్ట మాత్రమేనని, తెనాలి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు అన్నారు. భూ పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ళు, వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉద్యోగాల్లో తగు ప్రాధాన్యత కల్పించిన కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా భారత్ జోడోయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్‌వలి, జక్క శ్రీనివాసరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కృషి..పట్టుదల..పోటీతత్వం ఉంటే క్రీడల్లో విజయం

## ఎంపిపి భీమవరపు పద్మావతి



**కొల్లిపర,జనవరి 24 ప్రభాతవార్త:**

కృషి..పట్టుదల..పోటీతత్వం ఉంటే క్రీడల్లో విజయం సాధించవచ్చని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో అవుతు రామిరెడ్డి మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ ఆద్వర్యంలో డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్న ఖోఖో,క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ అద్యక్షతన జరిగిన సభలో పద్మావతి మాట్లాడుతూ విద్యార్ధులు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు.అనంతరం ఎంపిపి పద్మావతి,వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ,క్లబ్ అద్యక్షుడు అవుతు కృష్ణారెడ్డి,క్లబ్ కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డిలు ఖోఖోలో ప్రధమ స్ధానం సాధించిన వివేకా విద్యార్ధులకు,రెండవ స్థానంలో నిలిచిన హోలీక్రాస్ విద్యార్ధులకు,క్రికెట్‌లో మొదటి స్థానంలో నిలిచిన హోలీక్రాస్ విద్యార్ధులకు,రెండస్థానంలో నిలిచిన వివేకా విద్యార్ధులకు షీల్డ్‌లను అందజేసారు.కార్యక్రమంలో ఏఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వింతా మోహనరెడ్డి,వివేకా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తీయగూర లక్ష్మీప్రసన్న,అడ్మిన్ పి.అక్షయ్,వంగా లక్ష్మారెడ్డి,వివిధ కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ ప్రొవైడర్ల సేవలు విస్తృతం

**గుంటూరు విద్య, జనవరి 24, ప్రభాతవార్త :** ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ డివైజ్ బ్రాండ్ ఎ78 5జి ఆల్‌రౌండర్‌ను విడుదల చేస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది.ఈ నూతన పరికరం 5జి సాంకేతికతల్లో ఒప్పో నైపుణ్యంతో అభివృద్ధి చేయగా,అన్ని భారతీయ సర్వీసు ప్రొవైడర్లు సేవలను అందుకునేందుకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.అధిక సామర్థ్యం కలిగిన 5,000ఎంఎహెచ్ బ్యాటరీతో వస్తుంది.ఇది రోజువారీ వినియోగాన్ని 23గంటల వరకు అనుమతిస్తుంది.బ్యాటరీ చార్జ్ తక్కువగా ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితుల్లో బ్యాటరీ శక్తిని ఆదా చేసేందుకు వినియోగదారుడు దాని సూపర్ పవర్ సేవింగ్‌మోడ్‌ను యాక్టివేట్ చేయవచ్చని పేర్కొన్నారు.

# నాదెండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం



**నాదెండ్ల,జనవరి24,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపిడిఓ జాకీర్‌హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరానికి బాలికలు సమాజానికి అవసరమని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, బాలికలను ప్రోత్సహించడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీపై విధించిన జీవో నెంబర్ 75ను రద్దుచేయాలి



**చిలకలూరిపేటటౌన్ ,జనవరి24,ప్రభాతవార్త:** ఫ్లెక్సీలు నిషేదంపై విడుదల చేసిన జీవోనెంబర్ 75ను వెంటనే రద్దుచేయాలని ఫ్లెక్సీ యూనిట్ యూనియన్ సభ్యులు మంగళవారం డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ ఫ్లెక్సీ పరిశ్రమపై 8లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని నూతనంగా తెచ్చిన జీవోతో వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, ఎటువంటి మెటీరియల్ వాడలో తెలుపకుండా. బ్యాంక్‌లోన్స్ ఇప్పించకుండా ఫ్లెక్సీ వ్యాపారులపై చూపుతున్న అనుచిత వైఖరిని వారు ఖండించారు. మిషన్ల అప్‌గ్రేడ్ కోరకు ఇస్తానన్న సహాయం అందలేదని, ఫ్యాబ్రిక్ క్లాత్ అందుబాటులో లేదని తదితర కారణాలను వారు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 12నెలల పాటు గడువు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

**చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త:** మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మంగళవారం తెలియచేశారు. కావున సభ్యులందరూ తప్పనిసరిగా సమావేశానికి హజరు కావలసినదిగా ఆయన కోరారు.

# బాలబాలికలను గౌరవించడం ఇంటినుండే ప్రారంభం కావాలి

**గుంటూరు కల్చరల్, జనవరి 24, ప్రభాతవార్త :**

బాలికల వికాసానికి ప్రధమ అడుగులు ఇంటినుండే ప్రారంభం కావాలని,అమ్మానాన్నలు కొడుకుతో సమానంగా కూతుర్లను పెంచి పోషించి విద్యాబుద్ధులు నేర్పించాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన మహిళా మేథావులు అభి ప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో మహిళల మాట-పాట బృందసభ్యుల ఆధ్వర్యంలో జాతీయ బాలికాదినోత్సవ



కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో రచయిత్రి,ఉపాధ్యాయిని ఎవికె సుజాత మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు వివక్షపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో జాతీయ బాలికాదినోత్సవాన్ని ప్రతి ఏటా జనవరి 24న నిర్వహించబడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల బేటీ బచావో,బేటీ పడావో పధకం నీరుకారిపోతుందన్నారు.లింగవివక్షతో బాలికలు రెండవశ్రేణి పౌరులుగా భావించబడుతున్నారన్నారు.కాలమిస్ట్,రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ లైంగికవేధింపులు,మానభంగాలు,అత్యాచార హత్యలు తదితర సమస్యలతో బాలికలు నేటికీ వివక్షకు గురిఅవుతుండడం జాతికే అవమానకరమన్నారు.విశ్రాంత అధ్యాపకులు జయశ్రీ మాటా్లడుతూ బాలికలకు వైద్యసదుపాయాలు,హక్కుల పరిరక్షణ,వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కలిగించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని,ప్రభుత్వాలు మహిళాభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు.కార్యక్రమంలో మాధవి,దయామణి,రాజ్యలక్ష్మీ,తదితరులు ప్రసంగించారు.

# పారిశ్రామిక అభివృద్ధితోనే దేశాభివృద్ధి

**గుంటూరు విద్య, జనవరి 24, ప్రభాతవార్త :** వోక్స్‌వ్యాగన్ ప్యాసెంజర్ కార్స్ ఇండియా,దక్కన్ ప్రాంతంలో తమ కార్యకలాపాలను మరింత విస్తరిస్తూ నూతన సేల్స్ సర్వీస్ పాయింటును విజయవాడలో ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు.రాజేష్ పాములపర్తి నేతృత్వంలోని ఈ నూతన సేల్స్ అండ్ సర్వీస్ పాయింట్ ఏనికేపాడు వద్ద ఎన్‌హెచ్-5లో ఉందన్నారు.ఈ నేపథ్యంలో ఉత్పత్తి ఫోర్ట్‌ఫోలియోను వినియోగదారులకు చేరువ చేయనుందని వోక్స్‌వేగన్ కార్స్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ అశీష్ గుప్తా తెలిపారు.

# ఫ్యాక్షన్‌మీద రాజీలేని పోరుసాగించిన పరిటాల రవి చరితార్థుడు

## : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త:** ఫ్యాక్షన్‌మీద రాజీలేని పోరు సాగించిన పరిటాల రవి చరితార్థుడు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకుడు పరిటాల రవి 18వ వర్ధంతి కార్య క్రమాన్ని




పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం పరిటాల రవి చిత్రపటానికి పూలమాలవేసి మాజీమంత్రి ప్రత్తిపాటి, నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ బీసి,ఎస్సీ,ఎస్టీలకు ఏ అండాలేని సామాన్యులకు ఒక భరోసాగా పరిటాల రవి జీవించాడని, పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం జరిపి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు పరిటాల అని కొనియాడారు. అనంతరం జంగా వినాయకరావు దంపతులు ఎర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, సెక్రటరీలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# సురుగుల వెంకాయమ్మ భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త:** మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకురాలు సురుగుల వెంకాయమ్మ మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం వెంకాయమ్మ నివాసానికి వెళ్లి ఆమె బౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు యడ్లపాడు మండల టిడిపి అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, వేలూరు గ్రామ టిడిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# రిజిస్ట్రేషన్ పూర్తి అయిన లబ్దిదారులకు టిడ్కో గృహల తాళాలు అందజేత

**చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త:** రిజిస్ట్రేషన్ పూర్తిఅయిన టిడ్కో గృహల లబ్దిదారులకు మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన సమావేశంలో తాళాలు అందచేశారు. ఈ సందర్భంగా టిడ్కో లబ్దిదారులతో ఎర్పాటుచేసిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాలమేరకు సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిడ్కో సముదాయంలో వారికి కేటాయించిన గృహలలో ఏమైనా సౌకర్యాలు లేకపోతేవాటిని తన దృష్టికి తీసుకురావాలని, అలాంటి వాటిని వెంటనే పరిష్కరించి ఎవరికి ఇబ్బందులు లేకుండా చేస్తానని ఛైర్మన్ హమి ఇచ్చారు. సదస్సుకు రాని లబ్దిదారులు ఎవరైనా ఉంటే వారికి రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకొన్నతరువాత తాళాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. తాళాలు తీసుకున్న లబ్దిదారులంతా టిడ్కో సముదా యంలోని ఇళ్లలోకి వెళ్లి నివాసం ఉండవలసినదిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, పార్టీ నాయకులు బాజీ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజేంద్రప్రసాద్‌కు సత్కారం



**చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త:** మారెక్కట్ యార్డ్ ఛైర్మన్‌గా పదవి భాద్యతలు చేపట్టిన తోట రాజేంద్రప్రసాద్‌ను మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్‌లోమున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, పట్టణ వైసిపి మైనారిటి సెల్ అధ్యక్షుడు, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 13వ వార్డుఇన్‌చార్జి బాజీలు శాలువా కప్పి సత్కరించారు.

# పలు పాఠశాలలలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త:** బాలికలు అన్ని రంగాలలో బాలురకన్నా ఎక్కువగా రాణిస్తున్నారని చిలకలూరిపేట మండల విద్యాశాఖాధికారి కె లక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని పోతవరం గ్రామంలోని కస్తూరిబా గాంధి బాలికల పాఠశాలలో జ్ఞానేశ్వరి ఆర బ్న్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలికా దినోత్సవంలో ఆమె ముఖ్య అతిధిగా పాలొ్గని ప్రసంగించారు. ఆమె తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బాలికల విద్యాభివృద్ధికిఅన్ని విధాల సహకారం అందిస్తున్న సొసైటి ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా వివిధరకాల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో సాహితివేత్తలు డాక్టర్ పివి సుబ్బారావు, చుక్కా విన్సెంట్‌పాల్, దార్ల బుజ్జిబాబు, సొసైటి ప్రతినిధులు గేరా యాకోబు, పి బుల్లిబాబు, రవి, బాజిపాఠశాల ప్రత్యేక అధికారి ఆగ్రిఫిన్, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు. మండలంలోని పసుమర్రు మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన బాలికా దినోత్స వంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు షేక్ మొహమ్మద్ యాసిన్ మాట్లాడుతూ బాలికలకు ఉన్న హక్కుల గురించి వారి భద్రత గురించి వివరించారు. పట్టణంలోని మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాధమిక పాఠశాలనందు బాలికా దినోత్సవాన్ని పేరెంట్స్ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె సుధ, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, ఎ నీలిమ, టి కుమారి, ఎడ్యుకేషన్ కార్యదర్శి కామేశ్వరరావు, మహిళా పోలీస్ మాధవి, పేరెంట్స్ కమిటి సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని బొప్పూడి గ్రామంలో పూసల సుబ్బయ్య, గుంటు వెంకటప్పయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజంలో మగపిల్లలతో పాటు అన్ని హక్కులు సమానంగా అనుభవించాలని, ప్రతిఒక్క ఆడబిడ్డను చదివించాలని, వివక్షతకు గురికాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి క్రాంతికర్, పాఠశాల ఉపాధ్యాయునిలు, మహిళాపోలీస్ నాగమణి, అంగన్‌వాడి ఉపాధ్యాయునిలు, విద్యార్ధినిలు పాల్గొన్నారు.



# ఆర్మీ సామర్థ్యానికి ఆధారాలు అవసరం లేదు రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జనవరి 24:** కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ సర్జికల్ స్ట్రైక్స, పుల్వామా ఘటనలపై చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ స్పందించారు. దిగ్విజయ్ వ్యాఖ్యలను దూరం పెట్టారు. మంగళవారం భారత్ జోడో యాత్రలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్మీ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఎలాంటి ఆధారం అందించాల్సిన అవసరం లేదని చెప్పారు. అది దిగ్విజయ్ వ్యక్తిగత కోణమని, పార్టీతో సంబంధం లేదని చెప్పారు. భారత్ సైన్యం తనకు ఎనలేని గౌరవమని అన్నారు. మరోవైపు దిగ్విజయ్ మీడియా సమావేశంలో కనిపించలేదు. కాగా సోమవారం దిగ్విజయ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ, సర్జికల్ స్ట్రైక్స్ జరిగినట్లు ఎలాంటి ఆధారాలను కేంద్రం ఇప్పటివరకు చూపించలేదని విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ తమకు సంబంధం లేదని పేర్కొంది. అయితే సైన్యాన్ని అవమానిస్తున్నారని కాంగ్రెస్ నేతను విమర్శించింది.

# మళ్లీ వేడెక్కిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్

## కౌన్సిలర్ల గొడవ, గందరగోళంతో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు బ్రేక్



**న్యూఢిల్లీ, జనవరి 24:** మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక కోసం మంగళవారం సమావేశమైన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో కొందరు కౌన్సిలర్లు గొడవకు దిగడంతో మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకోకుండానే ఎంసిడి వాయిదా పడింది. ఆప్, బిజెపి కౌన్సిలర్ల మధ్య మరోసారి గందరగోళం, కలకలం రేగడంతో ప్రెసైడింగ్ అధికారి సత్యశర్మ ఎంసిడి సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేశారు. దాంతో మంగళవారం మేయర్ ఎన్నిక ఎన్నికలు నిర్వహించలేదు. రెండు పార్టీల కౌన్సిలర్లు గొడవకు దిగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సభను నిర్వహించడం సాధ్యం కాదని, దాంతో సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రెసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ తెలిపారు. ఈ నెల 6న నిర్వహించిన ఎంసిడి సమావేశంలో జరిగిన విధంగా గందరగోళం, కలకలం మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు మున్సిపల్ కార్యాలయం లోపల, వెలుపల కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో మేయర్, డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకొనేందుకు మంగళవారం 250 మంది కొత్త సభ్యులు గల ఢిల్లీ మున్సిపల్ కార్యాలయం మళ్లీ సమావేశమైంది. ఆప్, బిజెపి కౌన్సిలర్ల మధ్య గొడవ జరగడంతో తొలి సమావేశం వాయిదా పడిన విషయం విదితమే. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు నామినేట్ చేసిన పది మందితో ప్రమాణం చేయించేందుకు వారిని ప్రెసైడింగ్ అధికారి సత్యశర్మ వారిని వేదికపైకి ఆహ్వానించడంతో సభలో ఉన్న ఆప్ కౌన్సిలర్లు షేమ్.. షేమ్ అంటూ కేకలు వేయడం మొదలెట్టారు. అయితే ఆప్ కౌన్సిలర్ల అరుపులు, కేకల మధ్యనే సదరు 10 మంది నామినేటెడ్ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మేయర్ కార్యాలయానికి వార్షిక ఎన్నికలు జరుగుతాయి. ఇదిలా ఉండగా.. మేయర్ పదవికి ఆప్ తరఫున షెల్లీ ఒబెరాయ్, ఆషు ఠాకూర్‌లు పోటీ పడుతుండగా.. బిజెపి రేఖాగుప్తాను నామినేట్ చేసింది. డిప్యూటీ మేయర్ పదవికి ఆప్ నుంచి ఆలే మహమ్మద్ ఇక్బాల్, జలాల్‌కుమార్ పోటీ చేస్తుండగా కమల్ బాగ్రీని బిజెపి రంగంలోకి దించింది. ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పటి కీ మేయర్ ఎన్నికల్లో తామే నెగ్గుతామని ఆప్, బిజెపి విశ్వాసం వ్యక్తం చేశాయి. ఇదిలా ఉండగా.. మేయర్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లోపల, వెలుపల అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా.. పెద్దఎత్తున పౌర రక్షణ సిబ్బంది, మార్షల్స్‌ను రంగంలోకి దించినట్లు సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన పది మంది సభ్యులతో తొలుత ప్రమాణస్వీకారం చేయించాలన్న బిజెపి కౌన్సిలర్, ప్రెసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 6న జరిగిన ఎంసిడి తొలి సమావేశంలోనే ఆప్ సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నామినేటెడ్ సభ్యులతో తొలుత ప్రమాణం చేయించడం ద్వారా మేయర్ ఎన్నికల్లో బిజెపి రిగ్గింగ్‌కు పాల్పడేందుకు యత్నిస్తున్నదని ఆప్ సభ్యులు ఆరోపించారు. దాని బిజెపి స్పందిస్తూ.. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్ట ప్రకారమే సభను నిర్వహిస్తుందని, అయితే సభా కార్యకలాపాలకు ఆప్ సభ్యులు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎంసిడి కార్యాలయంలో మేయర్ ఎన్నిక సందర్భంగా అన్ని సజావుగా జరిగినట్టయితే ఢిల్లీకి తర్వాతి మేయర్‌గా బిజెపి నుంచే ఎన్నికవుతారని తమకు నమ్మకం ఉందని ఆ పార్టీ ఢిల్లీ శాఖ అధికార ప్రతినిధి హరీక్‌ఖురానా విశ్వాసం వ్యక్తం చేశారు. ఇకపోతే.. ప్రమాణ స్వీకారం ముందుగా ఎవరు చేయాలన్న అంశంపై ఆయన మాట్లాడుతూ.. దానిలో సమస్య ఏముందో నాకైతే అర్థం కాలేదన్నారు. సభలో ప్రతి ఒక్క సభ్యుడు ప్రమాణం చేయాల్సిందేనని, అయితే ఆ వరుస క్రమమేదో ప్రెసైడింగ్ అధికారి నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు.

ఈ అంశంపై ఆప్‌కు చెందిన ఎంసిడి ఇన్‌చార్జి దుర్గేశ్ పాఠక్ తమ పార్టీ వైఖరిపై స్పష్టం చేస్తూ.. మంగళవారం నాటి సమావేశం ఎజెండా ప్రకారం నామినేటెడ్ సభ్యుల కన్నా ముందు కౌన్సిలర్లు ప్రమాణం చేయాల్సింది ఉండిందన్నారు. ఢిల్లీ ప్రజలు ఆప్‌కు భారీ మెజారిటీ కట్టబెట్టారని, దాన్ని తప్పకుండా గౌరవించాల్సిందే. ఈ ఎజెండా ప్రకారమే బుధవారం జరిగే ఎన్నికలకు, సభా సమావేశానికి సహకరించాల్సిందిగా తాము బిజెపికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.

భద్రతా చర్యల్లో భాగంగా ఎంసిడి వెలుపల కూడా పోలీసులు, పారామిలిటరీ సిబ్బందిని నియోగించారని సంబంధిత అధికారి ఒకరు చెప్పారు. కాగా, ఎంసిడి మేయర్ ఎన్నికలకు జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పలువురు కౌన్సిలర్లు, ఆప్ సభ్యురాలు అతిషి సహా ఢిల్లీ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారు.

# ఈసారి రిపబ్లిక్‌డే పరేడ్‌లో అన్నీ ప్రత్యేకతలే.. ఇవన్నీ తొలిసారి

**న్యూఢిల్లీ, జనవరి 24:** ఈ యేడాది రిపబ్లిక్ డే వేడుకలకు రంగం సిద్ధమవుతోంది. కరోనా కారణంగా గత రెండేళ్ల గణతంత్ర వేడుకలపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో ఈ సారి అట్టహాసంగా వేడుకలను నిర్వహించేందుకు కేంద్రం సిద్ధమైంది. అలాగే ఈ సారి గణతంత్ర వేడుకల పరేడ్‌లో పలు ప్రత్యేకతలు, ఇంకా చెప్పాలంటే తొలిసారిగా పలు అంశాలు ఇందులో దర్శనమివ్వబోతున్నాయి. గురువారం జరిగే 74వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఈ సారి అనేక తొలి ప్రదర్శనలు జరగనున్నాయి. ఇందులో ఆర్మీ ఆయుధ వ్యవస్థలతో పాటు పలు మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులు ఉన్నాయి.



రెండో ప్రపంచయుద్ధంలో వాడిన బ్రిటిష్ కాలం నాటి 25 పౌండర్ గన్‌ల స్థానంలో దేశీయంగా తయారైన 105 ఎంఎం ఇండియన్ ఫీల్డ్ గన్స్‌తో ఈ సారి సెల్యూట్ ఉండబోతోంది. అలాగే ఈ దేశీయ తుపాకుల్ని గేటెడ్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగానూ వాడినా రిపబ్లిక్ డే కు వాడడం ఇదే ప్రథమం. ఈజిప్టు సైనిక బృందం, కొత్తగా రిక్రూట్ అయిన అగ్నివీర్స్ మొదటిసారిగా కవాతులో భాగం కానున్నారు. పాకిస్థాన్‌తో ఎడారి సరిహద్దులో కాపలాగా ఉన్న మహిళా సైనికులు, బిఎస్‌ఎఫ్ ఒంటెల బృందంలో భాగంగా ఉండబోతున్నారు. నారీ శక్తిని ప్రదర్శించే 144 మంది నావికుల నావికాదళానికి ఓ మహిళా అధికారి తొలిసారి నాయకత్వం వహించబోతున్నారు. నాలుగు దశాబ్దాలుగా సముద్ర దళానికి సేవలందించిన నేవీకి చెందిన ఐఎల్-38 విమానం కవాతు కోసం చివరి టేకాఫ్‌తో చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కనుంది. ఐఎల్-38, సముద్ర నిఘా విమానం, దాదాపు 42 సంవత్సరాల పాటు నౌకాదళానికి సేవిందించింది. రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా ఉదయం 10:30 గంటలకు విజయ్ చౌక్ నుంచి కవాతు ప్రారంభమవుతుందని, ఎర్రకోట వరకు కవాతు కొనసాగుతుందని అధికారులు ప్రకటించారు. కోవిడ్ పరిమితుల కారణంగా ఎర్రకోట వరకు కవాతు సాంప్రదాయ మార్గం తగ్గించారు. తొమ్మిది రాఫెల్ జెట్‌లు, స్వదేశీయంగా ఉత్పత్తి చేసిన ప్రచండ్, మల్టీ-రోల్, లైట్ అటాక్ హెలికాప్టర్ పై పాస్ట్‌లో పాల్గొన్న 44 విమానాలలో ఉండబోతున్నాయి. ఈ సారి రిపబ్లిక్ డే పరేడ్‌లో మొత్తం 23 శకటాలు ప్రదర్శన చేయబోతున్నాయి. ఇందులో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 17, కేంద్రం నుంచి ఆరు శకటాలు ఉంటాయి. భారతదేశం యొక్క శక్తివంతమైన సాంస్కృతిక వారసత్వం, ఆర్థిక, సామాజిక పురోగతిని వర్ణించేవి ఇందులో ఉండబోతున్నాయి. అలాగే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో మొదటిసారిగా ఒక శకటాన్ని ప్రదర్శించబోతోంది.



# రిజిజు నిజంగా రత్నమే కపిల్ సిబాల్ వ్యంగ్యాస్త్రాలు

**న్యూఢిల్లీ, జనవరి 24:** అధికారాలు, పరిధులకు సంబంధించి న్యాయ వ్యవస్థ, ప్రభుత్వం మధ్య తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఈ విషయంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రస్థాయిలోనే స్పందిస్తుంటారు. ఈ తీరుపై రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ విమర్శలు చేశారు. రిజిజు మరో జెమ్ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రిజిజు రూపంలో మరో రత్నం దొరికింది. న్యాయవ్యవస్థను దెబ్బతీసేలా మోడీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని చెపుతున్నారు. అయితే మరి మీరు చేసే వివాదాస్పద వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తున్నాయా? వాటిని మీరు నమ్మొచ్చు. న్యాయవాదులమైన మేం కాదు అని కపిల్ సిబల్ వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిన్న ఢిల్లీలోని తీస్ హజారీకోర్టుల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడారు. జడ్జీలకు ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అగత్యం లేదు. పనితీరుపై తనిఖీలు ఉండవు. ప్రజలు ఎన్నుకోరు కాబట్టి న్యాయమూర్తులను తొలగించలేరు అని పేర్కొన్నా విషయం తెలిసిందే.

# ప్రపంచంలో 67.36 కోట్లకు పెరిగిన కేసులు 67.48 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జనవరి 24:** ప్రపంచదేశాల్లోకరోనా విజృంభిస్తోంది. ప్రతి దేశంలోను కొత్తకేసులు చొచ్చుకు వస్తున్నాయి. మంగళవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.36 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.48 లక్షలమందిచనిపోయారు. మరో 44,322 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు64.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.01 లక్షలమందిచనిపోయారు. మరో 6789 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25,01 లక్షలమంది ఇప్పటీకి వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.30 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.92 లక్షలమంది చనిపోయారు. మరో 9094 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.19 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.25 లక్షల మంది చనిపోయారు. మరో 17,244 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.76 కోట్లమందికి వైరస్ సోకి 13.46 లక్షల మంది చనిపోయారు. మరో 10,250 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.55 కోట్లవరకూ నమోదు కాగా మరో 6.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల మందికికరోనాసోకి వారిలో 2,58,441 మంది చనిపోయారు రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,54,297 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.38 కోట్ల మందికికరోనాసోకి వారిలో 24,682 మంది చనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.64 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు.

# బెంగళూరులో నడిరోడ్డుపై కరెన్సీ నోట్ల వర్షం!

**బెంగుళూరు, జనవరి 24:** బెంగళూరులో ఆశ్చర్యకర సంఘటన జరిగింది. నగరంలో నడిరోడ్డుపై కరెన్సీ నోట్ల వర్షం కురిసింది. కెఆర్ మార్కెట్ వద్ద సిర్సి సర్కిల్ ఫ్లై ఓవర్ పై నుంచి ఓ వ్యక్తి కరెన్సీ నోట్లు జనంపైకి విసిరేశాడు. ఆ నోట్లను అందుకునేందుకు ప్రజలు పోటీలు పడ్డారు. వాహనాలు ఆపి మరీ రోడ్డుపై నోట్ల వేటసాగించారు. దాంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నోట్లు విసిరిన వ్యక్తి సూటుబూటు ధరించి మెడలో ఓ గోడ గడియారాన్ని తగిలించుకుని విచిత్ర వేశధారణతో కనిపించాడు. చేతి సంచి నిండా ఉన్న కరెన్సీ నోట్లను ఫై ఓవర్ పై నుంచి వెదజల్లుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా ఆ వ్యక్తి వెదజల్లింది రూ.10 నోట్లు అని తెలుస్తోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 88, మృతి ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,104

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,104కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,436 మంది కోలుకోగా 1934మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,737కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,061కి చేరగా,79,88,517 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,451కి చేరింది.అందులో 67,56,656మంది కోలుకున్నారు. 71,572మంది మరణించారు.

# ఉక్రెయిన్‌లో అరాచక పోరాటానికి దిగిన కిరాయి సైన్యం

**న్యూఢిల్లీ, జనవరి24:** రష్యాకు చెందిన ప్రైవేటు సైన్యం అత్యంత క్రూరమైన వ్యూహాలతో ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన బక్ముత్ వద్ద పోరాడుతోంది. ఈ కిరాయి మూక పోరాటశైలి చూసి ఉక్రెయిన్ బలగాలు అవాక్కయ్యాయి. వందల మంది ప్రాణాలు కోల్పోతున్నా యుద్ధ క్షేత్రాన్ని మాత్రం వదలి వెళ్లడంలేదు. వాగ్నార్ గ్రూప్ పోరాట విధానంపై 2022 డిసెంబర్‌లో ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ నివేదిక ఓ ఆంగ్లపత్రిక చేతికి వచ్చింది. ముఖ్యంగా అర్బన్ వార్ఫేర్‌లో ఈ గ్రూపు ప్రమాదకరంగా పరిణమించిందని దానిలో పేర్కొన్నారు. ఈ గ్రూపులో ఎంత మంది ప్రాణాలు కోల్పోయినా రష్యాకు లెక్కలేదని ఆ నివేదిక వెల్లడించింది. వాగ్నార్ సైనికులు ఒక్కసారి పోరాటంలోకి అడుగుపెట్టాక ఆదేశాలు లేకుండా వెనక్కితగ్గరు. తగ్గినా వారిని అక్కడికక్కడే చంపేస్తారు. లొంగిపోవడానికి ప్రయత్నించినా నిర్దాక్షిణ్యంగా చంపుతారు. యుద్ధ రంగంలో గాయపడిన సహచరులను ఏ మాత్రం పట్టించుకోరు. వారిని వదిలేసి లక్ష్యాన్ని సాధించేందుకు దాడులు కొనసాగిస్తారు. ఈ గ్రూపులో మొత్తం 50వేల మంది ఉంటారన్నారు. వీరిలో 80 శాతం మంది ఖైదీలేనని అమెరికా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ వెల్లడించింది. ఈ సంస్థ ఎప్పటి నుంచో ఉన్నా 2022లో అధికారికంగా రిజిస్టరయింది. దీని హెడ్‌క్వార్టర్ సెయింట్ పీటర్స్ బర్గ్‌లో ఉంది. వాగ్నార్ గ్రూప్ డ్రోన్ల సమాచారం సేకరించి రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లతో దాడులు చేస్తోంది. అర్బన్ వార్ఫేర్‌లో ఇది ప్రత్యర్థులకు భారీ నష్టాన్ని కలిగిస్తుంది. వీరిలో కొందరు అమెరికాకు చెందిన మోటరోలా తయారుచేసిన కమ్యూనికేషన్ పరికరాలను వాడుతున్నట్లు ఉక్రెయిన్ గుర్తించింది.



మరోవైపు మోటో మాత్రం యుద్ధం మొదలుకాగానే తాము రష్యాలో కార్యకలాపాలు మూసివేశామని సిఎన్ఎన్‌కు వెల్లడించింది. వీరు ఒక ప్రదేశాన్ని స్వాధీనం చేసుకోగానే వారికి రష్యా శతఘ్ని దళం నుంచి మద్దతు లభిస్తుంది. ఆ ప్రదేశంలో స్థావరాలు ఏర్పాటు చేసుకుంటారు. వీటిల్లో ఎక్కువగా కందకాలు ఉంటాయి. వాగ్నార్ ప్రైవేట్ మిలిటరీ కంపెనీ రష్యా సైన్యంతో పాటు ఇతర దేశాల నుంచి కూడా ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. ముఖ్యంగా ఉత్తర కొరియా నుంచి వాగ్నార్‌కు ఆయుధాలు ఎగుమతి అవుతున్నాయి. వీరి వద్ద మల్టిపుల్ రాకెట్ వ్యవస్థలు ఉన్నాయి. రష్యాలో వాగ్నార్ పరపతి పెరుగుతోంది.

ఈ సైన్యం ఇటీవల ఉప్పు గనుల నగరం సొలెడార్‌ను ఆక్రమించింది. కానీ రష్యా సైన్యం దీనిని అంగీకరించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో వాగ్నార్ గ్రూప్ సొలెడార్ ఆక్రమణలో వీరోచితంగా పోరాడిందని అంగీకరించింది.


# 'పరువు' పోగొట్టుకుంటున్న పాక్

## కోర్టులోనే కుమార్తెను కాల్చేసిన తండ్రి!

**ఇస్లామాబాద్, జనవరి 24:** పొరుగుదేశం పాకిస్థాన్‌లో పరువు హత్యలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. తన ఇష్టపూర్వకంగా వివాహం చేసుకున్న కుమార్తెను ఓ తండ్రి కోర్టులోనే కాల్చి చంపాడు. ఓడరేవు నగరమైన కరాచీలో జరిగిందీ ఘటన. నగరంలోని పిరాబాద్‌కు చెందిన యువతి తల్లిదండ్రులను ఎదిరించి తన ఇష్టపూర్వకంగా ఓ యువకుడిని వివాహం చేసుకుంది. ఈ క్రమంలో తన వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు కరాచీ సిటీ కోర్టుకు హాజరయింది. బాధితురాలు ఇటీవల ఓ వైద్యుడిని వివాహం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాంగ్మూలం ఇచ్చేందుకు కోర్టుకు వచ్చిన సమయంలో ఆమె తండ్రి కాల్పులు జరిపాడని, తీవ్రంగా గాయపడిన యువతి కోర్టు హాలులోనే మరణించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ పోలీసు ప్రాణాలతో బయటపడినట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. దేశంలో జరుగుతున్న పరువు హత్యల వెనుక తండ్రి, భర్త, సోదరుడు లేదంటే మరో కుటుంబసభ్యుడో ఉంటున్నట్లు పోలీసులు వివరించారు. తాజా ఘటనలో యువతి తన ఇష్టప్రకారం పెళ్లి చేసుకున్న తర్వాత ఇంటి నుంచి వెళ్లిపోయిందని, తండ్రి ఆగ్రహానికి అదే కారణమని పేర్కొన్నారు. పరువు పేరుతో పాకిస్థాన్‌లో ప్రతి సంవత్సరం వందలాది మంది మహిళలు హత్యకు గురవుతున్నారు.

పాకిస్థాన్ మానవహక్కుల సంస్థ ప్రకారం గత దశాబ్ద కాలంలో ఏడాదికి సగటున 650 పరువు హత్యలు జరిగాయి. వెలుగులోకి రాని వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.

# న్యూఢిల్లీపరిసరాల్లో భూప్రకంపనలు



**న్యూఢిల్లీ,జనవరి 24:** నేపాల్‌లో మంగళవారం సంభవించిన భూకంపం తాలూకు ప్రకంపనలు ఢిల్లీలో కూడా కొనసాగాయి. నేపాల్‌లో రిక్టర్‌స్కేలుపై 5.8శక్తివంతమైన ప్రకంపనలు సంభవించినట్లు సీస్మాలజీ అధికారులు తెలిపారు. ఈ ప్రభావం తీవ్రస్థాయి ప్రకంపనలు ఢిల్లీపరిసర ప్రాంతాల్లోకూడాకనిపించాయి,. ఈ భూకంప కేంద్రం నేపాల్‌లో ఉందని, పితోర్‌ఘర్‌కు 148 కిలోమీటర్ల తూర్పుప్రాంతంలో సంభవించినట్లు తేలింది. ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఇందుకు సంబంధించి ప్రకంపనలు తీవ్రస్థాయిలో సంభవించాయని, ఢిల్లీప్రజలు సురక్షితమేనని ప్రకటించారు. ఢిల్లీ ఎన్‌సిఆర్‌ప్రాంతప్రజలు సోషల్‌మీడియాలో ఇందుకు సంబంధించి పలు విడియోలు పోస్టుచేసారు. సీలింగ్‌ఫ్యాన్లు, ఇంటి ఆవరణలు వణుకుతున్నట్లుగా ఉన్న విడియోలు దర్శనమిచ్చాయి. ఈ ప్రకంపనలు నిమిషంపాటుకొనసాగాయి. అయితే ఎలాంటి నష్టంజరిగిందన్న దాఖలాలు లేవు. హిమాలయన్ కొల్లిజన్‌జోన్ 2400 కిలోమీటర్లదూరంలో సంభవించిందని, హిందుకుష్ పర్వతశ్రేణుల్లో సంభవించింది. ఈ ప్రకంపనల ప్రభావం మైన్మాం వరకూ కూడా ఉంటుందని సీనియర్‌సీస్మాలజిస్టు ఒకరు తెలిపారు. హిమాలయలోఈ భూకంపాల జోన్ 5.8అయస్కాంతశక్తితో ఉంటుంది. గడచిన 24 గంటల్లో ఇదే 2400 కిలోమీటర్ల వెంబడినాలుగుసార్లు ఈ ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు చెపుతున్నారు. అస్సాంలోని కచార్ ప్రాంతంలో సోమవారం రాత్రి 7.12 గంటలకు 4.8 అయస్కాతశక్తిప్రభావితభూకంపం సంభవించింది. మరో రెండు భూకంపాలు 3.2, 2.8 అయస్కాంతశక్తియుత ప్రకంపనలు మంగళవారం భూటాన్‌లో 10.55 , 12.53 గంటలకు సంభవించినట్లు సీస్మాలజీ అదికారులు తెలిపారు.

# 'పద్మభూషణ్' ఆర్కిటెక్ట్ విఠల్‌దాస్‌దోషి కన్నుమూత



**అహ్మదాబాద్, జనవరి 24:** ప్రముఖ ఆర్కిటెక్ట్ బాలకృష్ణ విఠల్‌దాస్ దోషి 95వ ఏట పరమపదించారు. గడచిన 70 ఏళ్లుగా ఆయన అర్బన్ ప్లాన్‌గాను, విదనఆయవేత్తగా కొనసాగుతున్నారు. ప్రిట్కర్‌ప్రైజు విజేతగా మొట్టమొదటిభారతీయ ఆర్కిటెక్ట్‌గా దోషి నిలిచారు. రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రిటిష్ ఆర్కిటెక్ట్స్ నుంచి రాయల్‌గోల్డ్‌మెడల్‌ను గత ఏడాది పొందారు. అంతకుముందు పద్మభూషణ్; పద్మశ్రీ పురస్కారాలు కూడా అందుకున్న ప్రముఖ ఆర్కిటెక్ట్‌గా దోషి నిలిచారు. సర్‌జెజె ఆర్కిటెక్ట్‌స్కూలులో విద్యాభ్యాసంముగిసిన తర్వాత దోషి లండన్‌కు 1950లోనే వెళ్లారు. చలీకార్బుయిజర్ పర్యవేక్షణలో నాలుగేళ్లపనిచేసారు. ప్యారిస్‌లోని కార్బుసియర్ స్టుడియోలో కూడాపనిచేసారు. ఆ తర్వాత దోసి భారత్‌కు వచ్చి విల్లాసారాభాయి వంటి కార్బుసియర్స్ ప్రాజెక్టులను పర్యవేక్షించారు. భారత్‌లోని అనేక ప్రముఖ కట్టడాల విజైన్‌లో దోషి నైపుణ్యం కనిపిస్తుంది. బెంగళూరు, ఉదయ్‌పూర్ ఐఐఎం, ఢిల్లీ నిఫ్ట్, ఆందవాద్‌నిగుఫా భూగర్భ గ్యాలరీ, కేంద్ర పర్యావరణప్రణాళిక టెక్నాలజీ సంస్థ, టాగోర్ మెమోరియల్ హాల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండాలజీ, ప్రేమభాయి హాల్, కమలా హౌస్ వ్యక్తిగత నివాసం వంటి అన్నింటికీ ఆయనే డిజైన్ చేసారు. ప్రధాని మంత్రి నరేంద్రమోడీ ఆర్కిటెక్ట్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. డా.బివిదోషిజీ ఒక మేధావివర్గానికి చెందిన ఆర్కిటెక్ట్ అని భావితరాలకు ఆయన డిజైను స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# భవనం కుప్పకూలడంతో శిథిలాల్లో చిక్కుకున్న ఎనిమిది మంది

## ముగ్గురు మృతి, శిథిలాల్లో ఎక్కువ మంది

**లక్నో, జనవరి 24:** రాష్ట్ర రాజధాని లక్నో నగరంలోని నాలుగంతస్తులభవనం కుప్పకూలడంతో ఎనిమిది మంది శిథిలాల్లో చిక్కుకునిపోయారు. అంతకుముందు ఉత్తరభారతంతో ఈ రోజు ఉదయం పూట భూకంప ప్రకంపనలు సంభవించినట్లు సమాచారం ఉండటంతో ఈ ప్రకంపనలుఈ భవనంపై ప్రభావించూపించినట్లు చెపుతున్నారు. ఈ భవనంలోని శిథిలాలకింద ఇంచుమించు నాలుగు కుటుంబాలు చిక్కుకున్నట్లు తెలుస్తోంది.



లక్నోలోని హాజరత్‌గంజ్‌లో ఈభవనం కూలిన సంఘటనపై యుపి ముఖ్యమంత్రి వెంటనే ఆదేశాలు జారీచేసారు. ఎక్కువగా పురాతన భవనాలు మాత్రమే ఉన్న హాజరత్‌గంజ్‌లో ఈ భవనానికి అలయ అపార్టుమెంట్‌గా ఈ భవనానికి పేరుంది. యుపి డిప్యూటి సిఎం బ్రిజేష్‌పాథక్ వెంటనే ప్రమాద స్థలానికిచేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రక్షణచర్యలు చేపట్టారు. రాష్ట్ర, కేంద్ర ఉపద్రవ నివారణ బృందాలు ఈప్రాంతానికి చేరుకుని శిథిలాలకింద చిక్కుకున్నవారిని వెలికితీసే ప్రయత్నాలు వెంటనేప్రారంభించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌జిల్లాకలెక్టర్, సీనియర్‌పోలీస్ అధికారులు వెంటనే స్పాట్‌కువెళ్లిపరిస్థితిని సమీక్షించాలని,పరిసరాల్లో ఉన్న అన్ని ఆసుపత్రులను సిద్ధంచేయాలని యుపి సిఎం ఆదేశించినట్లు ఆయన కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. ఇప్పటికిప్పుడు ముగ్గురుచనిపోయినట్లు తేలింది. అలాగే సుమారు 60 మందికిపైగా శిథిఆల్లో చిక్కుకని ఉంటారని స్థానికులు పేర్కొంటున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది శిథిలాలకింద ఉన్నవారిని వెలికితీసే క్రమంలో ఉన్నారు.

# ప్రజల గుండెల్లో అస్తమించని పరిటాల రవి

18 యేళ్లైనా తరగని అభిమానం

- మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి కార్యక్రమం
- వెంకటాపురానికి పోటెత్తిన అభిమానులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు
- పరిటాల ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు
- నాన్నగారి (రవి) ఆశయ సాధన కోసం పని చేస్తామన్న పరిటాల శ్రీరామ్

**రామగిరి, జనవరి 24 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, దివంగత నేత పరిటాల రవీంద్ర అస్తమించి 18 ఏళ్లైనా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణ, ఆయన 18వ వర్ధంతి సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలే సాధ్యం. పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామం రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా నిరాడంబరంగా వర్ధంతి నిర్వహించాలని పరిటాల కుటుంబ సభ్యులు భావించారు. అయితే జిల్లా నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి అభిమానులు వస్తామని చెప్పడంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఉదయం పరిటాల ఘాట్ వద్ద పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులు అర్పించి, జోహార్ పరిటాల రవన్న అంటూ నినాదాలు చేశారు. ఉదయం 8 గంటల నుంచే జనం తాకిడి కనిపించింది. నందమూరి కుటుంబం నుంచి సినీ నటుడు తారకరత్నతోపాటు, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పారీట అధ్యక్షులు బికె.పార్థసారథి, హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్; మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పూల నాగరాజు, సవితమ్మ, ఇంకా పలువురు ప్రముఖులు తరలివచ్చారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేవలం అనంతపురం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి అలాగే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా అభిమానులు రావడం విశేషం. అభిమానులు భారీగా తరలి రావడంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు కూడా చేశారు. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



పరిటాల రవికి నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు

**నాన్నగారి (రవి) ఆశయ సాధన కోసం పని చేస్తున్నాం.. పరిటాల శ్రీరామ్**

పరిటాల రవీంద్ర మరణించి 18 ఏళ్లు గడిచినా అభిమానం చెక్కు చెదరలేదని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ స్థాయిలో జనం వచ్చి ఆయన ఘాట్ వద్ద నివాళులు అర్పించడం చూస్తే ఆయన జనంలో ఎంత బలంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆయన బ్రతికినన్ని రోజులు పేద ప్రజల పక్షాన, పెత్తందార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారని శ్రీరామ్ అన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేక పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తనతోపాటు తమ కుటుంబ సభ్యులంతా పని చేస్తున్నామన్నారు. ఆయనపై ఇంత అభిమానం చూపుతున్న వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

**నందమూరి, పరిటాల కుటుంబాలు వేర్వేరు కాదు.. నందమూరి తారకరత్న :** పరిటాల కుటుంబ, నందమూరి కుటుంబం వేర్వేరు కాదని సినీ నటుడు నందమూరి తారకరత్న అన్నారు. పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ఆయన వెంకటాపురం వచ్చారు. శ్రీరామ్‌తో కలిసి ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రవి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా తారకరత్న మాట్లాడుతూ.. పరిటాల రవీంద్ర నాకు సోదర సమానుడన్నారు. ఆయన మాట్లాడిన మాటలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయన్నారు. ఆయనకు ముప్పు ఉన్న సమయంలో కూడా మాతో వచ్చి కలసి ఉన్నారని గుర్తు చేసుకున్నారు. అనంతపురంలో పలు సినిమా షూటింగ్‌ల సమయంలో వచ్చినప్పుడు ఆయన తమ దగ్గర ఉండి భోజనం చేసే వరకు వెళ్లే వారు కాదని, ఆయన చూపే ఆప్యాయత ఎప్పటికీ గుర్తుంటుందన్నారు. మరోవైపు తనకు ముప్పు ఉందని చెప్పినా మీకు భద్రతగా ఉండటం మా బాధ్యత అనే వారన్నారు. ఆయన మరణించి 18 ఏళ్లు గడిచినా ప్రజలు ఇంతగా ఆదరించడం ఆశ్చర్యంగా ఉంటుందన్నారు. పరిటాల శ్రీరామ్‌తో పాటు వారి కుటుంబానికి నంద మూరి కుటుంబం అండగా ఉంటుందని తారకరత్న అన్నారు.

# సిఎం జగన్‌ను కలిసిన ఉత్తరప్రదేశ్ సిఎం స్పెషల్ అడ్వైజర్ సాకేత్ మిశ్రా

మంగళవారం ఉత్తరప్రదేశ్ సిఎం స్పెషల్‌అడ్వైజర్ సాకేత్ మిశ్రా సిఎం జగన్మోహనరెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన పలు విషయాలు చర్చించారు.పలు పథకాల అమలులో ఏపీ ముందంజన ఉంటుందరి సాకేత్ మిశ్రా సీఎం జగన్ ప్రశ్నించారు.సంక్షేమ క్యాలెండరును ప్రకటించి తదనుగుణంగా తాము వాటిని అమలు చేస్తామన్నారు,లబ్ధిదారులు కుడా తమ కార్యచరణను అనుసరిస్తారని తెలిపారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళా ్ళమనా ్నరు.ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు..ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్ధిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు_్తన్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.మేనిఫెసో ్టను తాము బైబిల్,ఖురాన్,గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు.ఆశా వర్కర్లు,ఎఎన్ఎంలు చేసిన కృషి గొప ్పదన్నారు.ఇంటింటి సర్వే చేసి మందులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు. మద్యనిషేదాన్ని దశల వారి అమలు చేస్తామన్న వాగ్దానానికి అనుగుణంగా అనేక మార్పులు తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో మద్యం అమ్మకాలు గణీయంగా తగ్గాయన్నారు.గతంలో ప్రైవేటు వ్యాపారులు మద్యం అమ్మకాలను ఉదయం మొదలకుని అర్ధరాత్రుళ్ళు దాటినా చేసే వారన్నారు.గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ మద్యం బెల్టు దుకాణాలు ఉండేవన్నారు.మనం అధికారంలోకి రాగానే వాటిని పూర్తి నిర్మూలించామన్నారు.ప్రైవేటు రంగంలో లిక్కరు విక్రయాలను నిలిపివేసామన్నారు.మద్యం దుకాణాలను ప్రభుత్వమే నేరుగా నిర్వహిస్తుందన్నారు.గతంలో మాదిరిగా బెల్టు దుకాణాలు లేకుండా చేయగలిగామన్నారు.మద్యం నియంత్రణ కోసం లిక్కరు ధరలు పెంచామన్నారు.గతంలో వారానికి అయిదుపసార్లు తాగేవాళ్ళు ఇప్పుడు రెండు సార్లే తాగుతున్నారన్నారు.రాష్ట్రంలో మద్యం శాతం అమ్మకాలు భారీశాతం తగ్గాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు.బడుగు,బలహీన వర్గాల,సామాన ్య కుటుంబాల విద్యార్ధుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి,.పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోదన జరుగుతుందన్నారు.ఇంగ్లీషుల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్ధుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు.కచ్ ్చితంగా తెలుగు పాఠ్యంశంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజాభిప్రాయినికి అనుగుణంగా ఒక హక్కుగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు.మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు.వారికి పాఠశాలకు వెళ్ళేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు..పాఠశాలల్లో ఉన్న పరిస్ధితులనూ ‘ మనబడి,నాడు,నేడు”తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు.16మ వైద్యకళాశాలు,మూడు వైద్యవిశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.స్వాతంత్ర్య వచ్చి 75ఏళ్ళు అయినప్పటికి చదువుకునే అవకాశం లేదన్నారు.విద్యాపరమైన అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్నాము, ప్రజా ఆరోగ్యవైద్యరంగంలో అనేక మౌలిక సంస్కరణలు చేపట్టామన్నారు.ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేసిన పరిస్ధి ్తుల్లో తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీలో పలు మార్పులు తెచ్చిందన్నారు.ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు.పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఒక అడుగు ముందుకు వేసి,దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ.అయిదువేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు.దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు.గ్రామాల్లో,వార్డుల్లో విలేజీ/వార్డు క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఈ క్లినిక్కులో నిరంతరం వైద్యసేవలు అందుబాటులో వుంటాయన్నారు.24గంటల పాటు ఇక్కడ ఒక ఎఎన్ఎం అందుబాటులో ఉంటారన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల పర్యవేక్షణలో ఉండే ఈ క్లినిక్‌లో 56రకాల మందులు అందుబాటులో ఉండటమేకాకుండా,ఇవి రిఫరల్ ఆస్పత్రులుగాను వ్యవహరిస్తాయన్నారు.రాష్ట్రంలో టెలిమెడిసిన్ వ్యవస్ధను అందుబాటులోకి తీసుకుని వచా ్చమన్నారు.దీని ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తాయన్నారు.



# ఉద్దేమర్రిలో కాల్పుల కలకలం

**శామీర్‌పేట, జనవరి 24, ప్రభాతవార్త:** ఉద్దేమర్రిలో ఉన్న వినాయక వైన్స్ ను సోమవారం రాత్రి బంద్ చేసి వెళుతున్న ఇద్దరి సిబ్బందిపై ముగ్గురు దుండగులు దాడులు చేసి కాల్పులు జరిపారు. ఉద్దేమర్రి వైన్స్ వద్ద జరిగిన కాల్పుల కలకలం పలువురిని భయాందోళనకు గురిచేసింది. అయితే వైన్స్ సిబ్బంది (ఇద్దరి) పై ముందుగా దుండగులు కర్రలతో దాడి చేసి మర్రి జైపాల్‌రెడ్డి చేతిలో ఉన్న వైన్స్ నగదు(గల్ల) 2లక్షల8వేల500రూపాయలు కిందపడటంతో దుండగులు తీసుకున్నారు. ఆ వెంటనే సిబ్బంది జైపాల్‌రెడ్డితో పాటు బాలకృష్ణ ఇద్దరు ఎదురు దాడికి దిగటంతో దుండగులు తుపాకితో కాల్పులు జరపటం జరిగింది. బుల్లెట్ నుంచి సిబ్బంది తప్పించుకోవటంతో తృటిలో ప్రమాదం తప్పింది. ఆ బుల్లెట్ వైన్స్ షెటర్‌లోకి దూసుకవెళ్లింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దేమర్రి గ్రామంలోని వినాయక వైన్స్ వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. బాధితుల, స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం ఉద్దేమర్రిలోని వినాయక వైన్‌లో ఇద్దరు సిబ్బంది బాలకృష్ణ, మర్రి జైపాల్‌రెడ్డిలు పనిచేస్తున్నారు. అయితే సోమవారం రాత్రి 10గంటల సమయంలో వైన్స్‌ను బంద్ చేశారు. ఆ తరువాత మద్యం అమ్మకాలతో వచ్చిన నగదును లెక్కించి 10.23గంటలకు వైన్స్‌ను బంద్ చేసి వెళ్లటానికి వాహనం వద్దకు వెళుతున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు ముగ్గురు వచ్చారని ఇద్దరు ముఖంకు మంకిక్యాపులు ధరించినట్లు, మరొకరు ముఖంపై కర్చీప్ దరించినట్లు తెలిపారు. వైన్స్ నగదు డబ్బు మర్రి జైపాల్‌రెడ్డి చేతిలో ఉండగ ఆ దుండగులు జైపాల్‌రెడ్డిపై కర్రలతో దాడిచేయటంతో ఆయన వద్ద ఉన్న నగదు డబ్బు కిందపడటంతో ఆ డబ్బును దుండగులు తీసుకున్నట్లు, బాలకృష్ణను,జైపాల్‌రెడ్డిలను కర్రలతో కొట్టటంతో సిబ్బంది వెను తిరిగి సిబ్బంది వారిపై దాడికి దిగటంతో దుండగుల్లో ఒకరు తుపాకితో కాల్పులు జరిపినట్లు దాని నుంచి సిబ్బంది బాలకృష్ణ తప్పించుకోవటంతో ఆ బుల్లెట్ వైన్స్ షెటర్‌లోకి దూసుకవెళ్లి లోపల ఉన్న మద్యం ఐదు ఫుల్‌బాటిల్స్ పగిలినట్లు తెలిపారు.

## ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు

# విద్యార్థి యువజన సంఘాల బస్సు యాత్ర

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు విద్యార్థి యువజన సంఘాల బస్సు యాత్ర ఈ నెల 25న అనంతలో ప్రారంభించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర నాయకుడు మధు, ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కుళ్లాయ్‌స్వామి, చిరంజీవిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 4న వరకు కొనసాగుతుందని, యాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చేరుతుందని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కుళ్లాయ్‌స్వామి చిరంజీవిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర నాయకుడు మధు, ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్‌తోపాటు విద్యార్థి, యువజన రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. ముందుగా బుధవారం ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని జడ్పి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారన్నారు.

అనంతరం ఆర్టిసి బస్టాండ్ వద్ద నున్న పివికెకె కళాశాల వరకు విద్యార్థులు యువతతో ర్యాలీ నిర్వహిస్తారన్నారు. అనంతరం బహాజరంగ సభ ఉంటుందని ఈ కార్యక్రమాలకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, విద్యార్థులు యువజన, ప్రజా సంఘాలు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# సికింద్రాబాద్-తిరుపతి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 24 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజల డిమాండ్, ప్రయాణికుల రద్దీలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్‌నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్07489 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27న శుక్రవారం సాయంత్రం 7:05 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7:50 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న శనివారం రాత్రి 8:25 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి.

## రాపూరు ఎస్టీ గురుకులం నుంచి పారిపోయిన విద్యార్థినులు 24 గంటల్లోపు పట్టుకున్న పోలీసులు

# పాఠశాలలో భద్రతపై తల్లితండ్రుల ఆందోళన

**రాపూరు(నెల్లూరు), జనవరి 24 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని రాపూరు ఎస్టీ గురుకులంలో 10 వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు సోమవారం రాత్రి గురుకులం నుంచి పారిపోయారు. రాత్రి 8 గంటల సమయంలో విద్యార్థినులు తప్పిపోయిన విషయాన్ని కనుగొన్న గురుకులం సిబ్బంది, హుటాహుటిన తప్పిపోయిన యాకసిరి అంకిత, మల్లికా జ్యోతి, బండి నాగమణి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే పారిపోయిన విద్యార్థినుల్లో ఒకరు వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తాము వెంకటగిరిలో వున్నట్లు చెప్పినట్లు సమాచారం. దీంతో విద్యార్థినుల తల్లిదండ్రులు గురుకులం వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. గురుకులం నుండి ముగ్గురు విద్యార్థినీలు పారిపోతుంటే ఇక్కడ సిబ్బంది ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఆడపిల్లలకు సరైన భద్రత కల్పించక పోవడం ఎమిటనీ ప్రశ్నించారు. గత ఏడాది కూడా ఇదే గురుకులం నుండి ఇద్దరు విద్యార్థినులు పారిపోయారు. అయితే విద్యార్థినులు వెళ్లిపోయారన్న సిబ్బంది ఫిర్యాదుతో ఎస్పీ విజయా రావు వెంటనే స్పందించి దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. దీంతో ఆత్మకూరు డిఎస్పీ కోటారెడ్డి, పర్యవేక్షణలో రాపూరు సిఐ కోటేశ్వర రావు, ఎస్ఐ కాంతి కుమార్‌లు వెంకటగిరికి చేరుకుని విచారణ నిర్వహించారు. ఈ క్రమంలో ఆర్‌టీసి బస్టాండ్‌లోని సిసి కెమెరాల్లో విద్యార్థినులు రాత్రి 9.17 సమయంలో బస్టాండ్ అవరణలో వున్నట్లు గుర్తించారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు పట్టణంలోని టీచర్స్ కాలనీలో విద్యార్థినులు ఉన్నట్లు గుర్తించి వారిని తీసుకుని రాపూరుకు వచ్చారు. కేసు నమోదు చేసిన 24 గంటల్లోపు కేసును ఛేదించిన రాపూరు సిఐ కోటేశ్వర రావును, ఎస్ఐ కాంతి కుమార్‌ను పలువురు అభినందించారు. దీంతో పాటు పోలీసులు సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకోన్న జిల్లా ఎస్పీ విజయారావుకు విద్యార్థినీల తల్లితండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# వేదపాఠశాలల్లో వేదంతో పాటు ఆధునిక విద్య - 26న వసంత పంచమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వేద పాఠశాలల్లో సాంప్రదాయ స్మార్థ/వేద విద్య నభ్యసించుచున్న వేద విద్యార్ధులకు వేద విద్యతో పాటుగా ఆదునిక విద్యను అందించడం ద్వారా భవిష్యత్‌లో స్మార్త / వేదము మాత్రమే గాక పలు రంగాలయందు రాణించాలన్న ధృడ సంకల్పంతో వేద విద్యార్ధులకు సాంప్రదాయ విద్యతో పాటుగా ఆధునిక విద్య యందు కూడ శిక్షణ అందించాల్సిందిగా రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ వారు పంపిన ఉత్తర్వుల మేరకు కృష్ణాజిల్లా, పోరంకిలో గల శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన వేద విద్యార్ధులకు ఈ సంవత్సరం నుండి సాంప్రదాయ స్మార్థ, వేద విద్యతో పాటు ఏపి ఓపెన్ స్కూల్ తరగతులు కూడా బోధించుట జరుగుచున్నది. విద్యార్ధులకు ఓపెన్‌స్కూల్‌లోని ఏ లెవెల్ - మూడవ తరగతి, బి లెవెల్ - ఐదవ తరగతి, సి లెవెల్ - పదవ తరగతులలో సుశిక్షుతులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇచ్చుట జరుగుతున్నది. ఆ క్రమంలో వేద పాఠశాలలోని 43 మంది విద్యార్ధులకు గుడివాడ సెంటర్‌లోని ఓపెన్ స్కూలు పరీక్షల హాజరవడం జరిగినది. విద్యార్ధులు పరీక్షలకు హాజరగుటకు దేవస్థానం బస్సు మరియు ఇతర ఏర్పాట్లను చేయడం జరిగినది. ఏప్రిల్ నెలలో జరుగనున్న 10వ తరగతి (ఓపెన్ స్కూలు) పరీక్షలకు పోరంకి వేదపాఠశాల విద్యార్ధులు 36 మంది హాజరవుతారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. అలాగే బుధవారం ఉదయం 7.30 గంటల నుండి హుండీ లెక్కింపులు జరుగుతాయని ఈ క్రమంలో ఆలయ ఈవో తెలిపారు.

**- 26న వసంత పంచమి వేడుకలు :** శ్రీ దుర్గమల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ శుభకృతు నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదినం“శ్రీపంచమి” రోజున శ్రీ దుర్గమ్మవారిని మరియు ప్రధాన ఉత్సవ మూర్తిని సరస్వతి దేవి అలంకారములో దర్శనమివ్వడం జరుగుతుందని, ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్ధులకు ఉచిత దర్శనము ఏర్పాటు చేయడమైనదని, యూనిఫారమ్ ధరించి గుర్తింపు కార్డులతో వచ్చి అమ్మవారి ముఖ మండప దర్శనము చేసుకొనవలసినదిగాను, ఒక కలము, అమ్మవారి ఫోటో, రక్షాకంకణం, కుంకుమ ప్రసాదం విద్యార్థిని, విద్యార్ధులకు ఇవ్వబడతాయని, శ్రీ లక్ష్మీ గణపతి మందిరం వద్ద ఉత్సవమూర్తిని సరస్వతి దేవిగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

# జీరో సర్వీసు టీచర్లకూ బదలీలకు అవకాశమివ్వాలి

## మంత్రి సబితకు టియుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోయే ఉపాధ్యాయుల బదలీల్లో జీరో సర్వీసు వారికి కూడా అవకాశం కల్పించాలని టీయూటీఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లచ్చిరాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రఘునందన్‌రెడ్డి మంగళవారం విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. బదలీల సందర్భంగా రెండేల్ల సర్వీస్ నిబంధనను సడలించి జీరో సర్వీస్ ఉపాధ్యాయులకు కూడా బదలీలకు అవకాశమివ్వాలని కోరారు. బదలీలు ఆన్‌లైన్ పద్ధతిలో జరుగుతున్నందున జీరో సర్వీస్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం వల్ల కలిగే ఇబ్బంది ఏమీ ఉండదన్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు, స్పౌజ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయుల సర్వీసు ఒక పాఠశాలలో 5 సంవత్సరాలు పూర్తయితే తప్పనిసరి బదలీ చేయాలన్నారు. వారి బదలీలకు 8 ఏళ్లకు పెంచరాదని కోరా రు. అప్‌గ్రేడ్ అయిన 10,479 పండిత, పీఈటీ పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు. 5571 పీఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు.




హైకోర్టు అనుమతితో ఎంఈవో మరియు డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులివ్వాలన్నారు. రాష్ట్రంలో కేవలం 21 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారని గుర్తు చేశారు. ఓడీ ఉన్న సంఘాల ప్రధాన బాధ్యులకు బదలీల్లో ప్రాధాన్యత పాయింట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి రఘునందన్‌రెడ్డి, లచ్చిరాం విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్సీ కవితతో కర్ణాటక, తమిళనాడు, కేరళ రైతు నేతల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణలో సిఎం కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతంగా ఉన్నాయని, అవి దేశమంతా అమలు కావాలన్నదే తమ అభిమతమని కర్ణాటక, కేరళ, తమిళనాడు రైతు సంఘాల నేతలు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. మంగళవారం ఆ మూడు రాష్ట్రాల రైతు సంఘాల నేతలు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. రైతు భీమా,రైతుబంధు వంటి పథకాలు సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి అనడానికి నిదర్శనమని ఈ సందర్భంగా వారుత తేల్చి చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించడం బిఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. రైతు సంక్షేమం కోసం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు,చేపడుతున్న పనులు దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో మార్పులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశంలో సమగ్ర మార్పు సాధ్యం అని వారు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న కెసిఆర్ నాయకత్వంలో పని చేయడానికి రైతు నేతలు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ మేరకు కవితతో చర్చలు జరిపారు. ఆయా రాష్ట్రాల్లోని రైతుల సమస్యలు కవిత దృష్టికి తీసుకొచ్చారు. గీత కార్మికుల సమస్యలపై కూడా చర్చించారు.



# నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడిన డ్రగ్స్ స్మగ్లర్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** నగర నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు మరో డ్రగ్స్ పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 15 గ్రాముల రసా యన మాదకద్రవ్యం ఎండిఎంఎతో పాటు ఒక సెల్‌ఫోన్, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది. దీనికి సంబంధించిన వివరాలను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. యూసుఫ్‌గూడలోని మధురానగర్‌కు చెందిన భరత్ తుర్కాల్ (50) ఓ ప్రైవేటు ఉద్యోగి. అయితే తన సంపాదన అంతంత మాత్రంగానే వుండడంతో ఇతను దారితప్పి మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారాడు. ముంబయిలో తనకు పరిచయం వున్న కొందరు స్మగ్లర్ల నుంచి ఎండిఎంఎ వంటి రసాయన మాదకద్రవ్యాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు తనకు తెలిసి, నమ్మకంగా వుండే వారికి అమ్ముతున్నాడు. ఈ తరహా మాదకద్రవ్యం వాడడం వల్ల కొంత మత్తు లభించే అవకాశం వున్నా దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తి నాడి వ్యవస్థ దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం వా టిల్లే అవకాశం వుంది. తుర్కాల్ గోల్‌మాల్ వ్యవహారాలపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం అతని కదలికలను పసిగట్టి సోమవారం నాడు అంబర్‌పేట్ పరిధిలో ఓ వ్యక్తిని కలిసి ఎండిఎంఎ మాదకద్రవ్యం అమ్మేందురాగా దాడిచేసి పట్టుకుంది. ఈ సందర్భంగా ఇతని వద్ద 15 గ్రాముల రసాయన మాదకద్రవ్యం ఎండిఎంఎతో పాటు ఒక సెల్‌ఫోన్, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది. కాగా పట్టుబడ్డ నిందితుడిని తదుపరి వి చారణ నిమిత్తం అంబర్‌పేట్ పోలీసులకు అప్పగించారు. ఆరుగురు వ్యక్తుల రసాయన మాదకద్రవ్యాలు కొనుగోలు చేసినట్లు తేలింది.

# కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలి

**తెలంగాణకు కేంద్ర విద్యాసంస్థల కేటాయింపుపై**

**పార్లమెంటులో ఎంపిలు నిలదీయాలి**

**ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టబోయే కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10 శాతం నిధులను కేటాయించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన కేంద్ర విద్యా సంస్థలపై పార్లమెంటులో తెలంగాణ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టే కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 10 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా రంగాన్ని చిన్నచూపు చూస్తోందని.. విద్యకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ విద్యా ప్రమాణాలను తగ్గిస్తూ.. ప్రైవేటు విద్యకు ప్రోత్సాహం ఇస్తోందని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్యా సంస్థలను కేటాయించాలన్నారు. తెలంగాణ విభజన హామీల్లో ఉన్న జిల్లాకో నవోదయ పాఠశాల ఏర్పాటు, ట్రిపుల్ ఐటీ, ఐఐఎం లాంటి విద్యా సంస్థలను తెలంగాణకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు ఉన్నత విద్యా సంస్థలను కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల చిన్న చూస్తోందని మండిపడ్డారు. తెలంగాణకు రావల్సిన కేంద్ర విద్యా సంస్థలపై పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను ఇవ్వకుండా ఆపేసిందన్నారు. అలాగే మైనారిటీ పరిశోధక విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్‌ను కేంద్రం రద్దు చేసిందని దానిని తిరిగి పునరుద్ధరించాలని మణికంఠ రెడ్డి, లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గత కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 2.6 శాతం నిధులను కేటాయించిందని.. ఈ బడ్జెట్‌లో విద్యకు బడ్జెట్‌లో 10 శాతం నిధులను కేటాయించాలని వారు డిమాండ్ చేవారు.

## గణతంత్ర దినోత్సవాన్ని రాజ్‌భవన్‌లోనే జరుపుకోవాలని నిర్ణయించడం శోచనీయం

**పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** మనం జరుపుకునే స్వతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవాలు జాతీయ పండగలని, ప్రతి ఒక్కరు ఈ పండగలను ప్రతిష్టాత్మకంగా హుందాగా, సంబరంగా జరుపుకోవాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ పండగలను ఢిల్లీలో ఎర్రకోట వద్ద, హైదరాబాద్‌లో పరేడ్‌గ్రౌండ్ వద్ద జరుపుకునే ఆనవాయితీ ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల శకటాల ప్రదర్శన అందరిని ఆకట్టుకునేవిధంగా గతంలో జరిగేదని, కానీ కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ జాతీయ పండగల ప్రాధాన్యతలను తగ్గిస్తూ వస్తున్నాన్నారు. ఈ పండగల వేదికను పెరేడ్‌గ్రౌండ్ నుంచి గొల్కొండ, ఆ తరువాత పబ్లిక్ గార్డెన్‌కు మార్చారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌ల విభేదాలు గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య విభేదాలుగా మారాయన్నారు. ఎక్కడివారు అక్కడే బిగుసుకుపోయి ఒకరి ముఖం మరొకరు చూసుకోలేని పరిస్థితి ఉండటం దురదృష్టకరం అన్నారు. ఇది జాతీయ పండగల వన్నెకే మచ్చ తెస్తుందన్నారు. ఈ పండగలు మసకబారిపోతుందన్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు హుందాగా వ్యవహరించి ప్రజలకు మార్గదర్శకులు కావాలని, రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజల నమ్మకం సన్నగిలితే అది ఆరాచకానికి దారి తీస్తుందన్నారు.




## పేద ప్రజల జీవితాల్లో మార్పు కోసం పోరాటం

**సోషల్ డెమెక్రటిక్ ఫ్రంట్ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** దేశంలోని పేద ప్రజల జీవితాల్లో మార్పుకోసం ప్రతిఒక్కరూ పోరాడాలని సోషల్ డెమెక్రటిక్ ఫ్రంట్ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షుడు ఎం.మురళీధర్‌గుప్త ఆధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ మతం పేరుతో కులం పేరుతో మనం విడిపోతే దేశాభివృద్ధి ఆగిపోతుందన్నారు. అది దేశ లౌలిక వాదాన్ని సమగ్రతను దెబ్బతీస్తుందన్నారు. దేశసమైక్యతకు, లౌకిక వాదం కోసం ప్రతిఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం పల్లెపల్లెకు కదలాలాలన్నారు. మాజీ ఐపిఎస్ అధికారి అకునూరి మురళి మాట్లాడుతూ సమాజంలో డెమెక్రటిక్ ,సెక్యూరిజం, సోషల్ జస్టిస్ అనే పదాలు డిస్టప్ అయితే పరిస్థితులు ఎలా ఉంటాయో విస్తృతమైన చర్చ జరగాదలన్నారు. రెచ్చగొట్టే నాయకులు, దేశ సమగ్రతకు దృష్టిలో ఉంచుకుని ప్రవర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్లు సింహాద్రి, బేగం, టి.శ్యాంసుందర్ రావు, విశ్వేశ్వర్‌రావు, అన్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 11 వర్సిటీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

**ఫిబ్రవరి 11లోగా సమస్యను పరిష్కరించకుంటే సమ్మె**

**విసిలకు సమ్మె నోటీసులు ఇస్తున్న అసోసియేషన్ జెఎసి**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జేఏసీ డిమాండ్ చేసింది. 11 యూనివర్సిటీల్లో పని చేస్తున్న యూని వర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యుల రైజ్ చేయాలని.. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులందరికీ 30 శాతం వేతనాలు పెంచినప్పటికీ ఇప్పటి వరకు కూడా యూనివర్సిటీల్లో పనిచేస్తున్న తమకు వేతనాలు పెంచలేదని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జేఏసీ ఛైర్మన్ డాక్టర్ ఎం రామేశ్వరరావు, కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ తెలిపారు. తక్షణమే వేతనాలు పెంచాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లతో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి సమ్మె నోటీసు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీలకు చెందిన నాయకులు డాక్టర్ మంజు, హరీష్, జితేం దర్, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు. అనంతరం జేఎన్ ఏఎఫ్ ఏయు రిజిస్ట్రార్‌కు, కాకతీయ యూనివర్సిటీవీ వీసీ, రిజిస్ట్రార్‌లక వినతిపత్ర ఇచ్చినట్టు తెలిపారు. సమస్యల పరిష్కారానికి సమ్మె నోటీసు ఇచ్చినట్టు వారు తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలోగా తమ సమస్యలను పరిష్కరిండ చాలని కోరారు. ఒకవేళ సమస్యలను పరిష్కరిం చకపోతే 11 యూని వర్సిటీల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు అందరూ సమ్మెకు దిగనున్నట్టు తెలిపారు.

## కానిస్టేబుళ్ల సమస్యలను పరిష్కరించండి

**గాంధీభవన్ ముందు పోలీసు అభ్యర్థుల ఆందోళన**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో వ్యవహరిస్తున్న తీరు బాగాలేదని ఎన్ఎస్‌యుఐ నేతలు మండిపడ్డారు. గాంధీభవన్ ముందు ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో వందలాది మంది అభ్యర్థులు తరలి వచ్చారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుబాగాలేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరకంగా నినాదాలు చేశారు. 1600/800 మీటర్ల క్వాలిఫై అయిన అభ్యర్థులను మెయిన్స్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేదని విధంగా లాంగ్ జంప్ నాలుగు మీటర్లు పెట్టారని డిమాండ్ చేశారు. పాతపద్దతిలో కొనసాగించాలన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పిఎం కిసాన్ సాయం రూ.8 వేలకు పెంపు!

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీన కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఇందులో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధి కూడా ఒక ప్రకటన వెలువడనుంది. ఈ కొత్త బడ్జెట్‌లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద రైతులకు అందుతున్న మొత్తాన్ని కేంద్రం పెంచే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం పిఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద ఏడాదికి 6 వేల రూపాయల చొప్పున కేంద్రం రైతులకు ఆర్థిక సహాయం చేస్తోంది.

అయితే ఈ కొత్త బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని 8 వేల రూపాయలకు పెంచవచ్చనే చర్చలు జరుగుతున్నాయి. దీనిపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వెల్లడించిన సమాచారం ప్రకారం పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న 6 వేల రూపాయలను రెట్టింపు చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ ఆదాయ, వ్యయాలను అరికట్టడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను నియంత్రించడం అనేది సవాళ్లతో కూడుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం కొంత అయినా పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు.

## అప్రెంటిస్‌లకు సరైన నైపుణ్యశిక్షణ ఇవ్వాలి

**పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు ఐటిఐల్లో ఉండేలా చూడాలి**

**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** అప్రెటిషిస్‌లకు సరైన నైపుణ్య శిక్షణ ఇస్తే వారే పరిశ్రమలను స్థాపించే అవకాశం ఉంటుందని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాణికుముదిని అన్నారు. నేషనల్ అప్రెంటిస్‌షిప్ అవేర్‌నెస్ వర్క్‌షాప్ సోమ, మంగళవారాల్లో విద్యానగర్‌లోని ఎన్ఎస్‌టీఐలో జరిగింది. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్‌డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్(ఎంఎస్‌డీఈ) నైపుణ్య శిక్షణను నిర్వహించారు. అప్రెంటిషిప్ సంస్క రణలపై అవగాహన కల్పించడానికి దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 250 వర్క్‌షాప్‌లను నిర్వహించింది.

హైదరాబాద్‌లో జరిగిన వర్క్‌షాపులో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, తెలంగాణ ఆర్‌డీఎస్‌డీఈ రీజినల్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఐఎంసీ ఛైర్మన్ మరియు జీఆర్ సూర్యరాజ్ వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు ఎస్ రాజా, లక్ష్మారెడ్డి, మార్వెల్‌దాస్, ఏఎ మహిషి, ఎం రాజేశ్వరీ, పునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ ప్రతి అప్రెంటిస్‌కు సరైన నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ఆమె నొక్కి చెప్పారు. తద్వారా వారు పరిశ్రమలను స్థాపించే అవకాశం ఉంటుందన్నారు. అప్రెంటిస్‌లు, అదే పరిశ్రమలో లేదా మరేదైనా ఇతర సంస్థలల్లో ఎంపిక కావడానికి విశ్వాసం పొందుతారని చెప్పారు. పరిశ్రమల యజమానులు శిక్షణ పొందిన మానవ శక్తికి కోరుకుంటారని అన్నారు.

అప్రెంటిస్ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంస్థలు ఈ రకమైన వర్క్‌షాపులు అన్ని వాటాదారులకు రియు ప్రభుత్వానికి మధ్యా వారధిగా పనిచేస్తాయని మరియు ఉమ్మడి ప్లాట్‌ఫారమ్‌గా పనిచేస్తాయని అన్నారు. ప్రస్తుతం చాలా ఖాళీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఐటీఐ సంస్థల్లో సాంకేతికతలో డైనమిక్ మార్పు రావల్సిన అవసరం ఉందన్నారు. ఐటీఐలు పరిశ్రమల అవసరాలను తీర్చాల్సిన అవసరం ఉందని రాణి కుముదిని అన్నారు. అవగాహన వర్క్‌షాప్‌లను నిర్వహించిన నిర్వహకులను ఆమె అభినందించారు.

## గురుకుల ఉపాధ్యాయుల భర్తీ నోటిఫికేషన్ జారీ చేయాలి

**రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి బదలీలు, పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రంలోని గురుకులాల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి డిమాండ్. రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో ఖాళీగా ఉన్న 12 వేల పోస్టుల భర్తీ కోసం ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి 8 నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు రోస్టర్ జాబితా పేరుతో గురుకుల బోర్డు అధికారులు నోటిఫికేషన్ జారీ చేయకుండా నిర్లక్ష్య ధోరనితో వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. గురుకుల ఉపాధ్యాయల నోటిఫికేషన్ కోసం వేలాది మంది నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అదనంగా మంజూరు చేసిన 2వేల ఖాళీలపై వెంటనే స్పష్టత ఇచ్చి.. 12 వేల ఖాళీతో వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని నిరుద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. వెంటనే గురుకులాల్లో ఖాళీగా ఉన్న 12వేల పోస్టుల భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మెస్‌చార్జీలు పెంచకుంటే ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

- ఎంపి ఆర్.కృష్ణయ్య
- మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవనాన్ని ముట్టడించిన విద్యార్థులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జనవరి 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల మెస్ చార్జీలను పెంచకుంటే గద్దె దింపుతామని రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రోజు దగ్గర పడ్డాయన్నారు. రాష్ట్రంలో విద్య నభ్యసిస్తున్న 8 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెరిగిన ధరల ప్రకారం పెంచ డంతో పాటు కాలేజ్ విద్యార్థుల స్కాల రిషిప్‌లని పెంచాలని కోరుతూ మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని బి.సి సంక్షేమ భవనాన్ని వేలాది మంది విద్యార్థులతో ముట్టడించి ధర్నాకు దిగారు. కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల క్రితం నిర్ణయించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు నేటి వరకు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవల నిత్యావసర ధరలు మూడు రెట్లు పెరగడంతో విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెను సరిపోకపోవడంతో గుడ్లు, పాలు దగ్గించారన్నారు. హాస్టల్స్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గమన్నారు. సంబంధిత మంత్రులు, కమిషనర్‌లు ఒక్కరోజు కూడా హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థుల అవస్థలు తెలుసుకోక పోవడం బాధాకరమన్నారు. బయట హోటల్స్‌లో ఒక పూట బోజనం రూ.60లు ఉందని, హాస్టల్స్‌లో మాత్రం రూ.10లు ఎలా సరిపోతాయన్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల జీతాలు మాత్రం రెండుసార్లు పెంచారు, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు మూడురెట్లు పెంచారు, వృద్దాప్య ఫెన్షన్లు ఐదు రెట్లు పెంచారు కాని విద్యార్థుల మెస్ చార్జీలు మాత్రం ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 295 బి.సి కాలేజీ హాస్టల్స్‌కు, 321 బి.సి గురుకుల పాఠశాలల్లో ఒక్కదానికి కూడా సొంత భవనం లేదన్నారు. వెంటనే సొంత భవనాలను నిర్మాంచాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బి.సి సంఘం నాయకులు గుజ్జ క్రిష్ణ, అంజి, నీల వెంకటేష్, గుజ్జ సత్యం, పగిదల సుధాకర్, సి. రాజేందర్, అనంతయ్య, టి. రాజకుమార్, నిఃల్, భాస్కర్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవనం ముందు ధర్నా దిగిన విద్యార్థులు, ఎంపి. ఆర్. కృష్ణయ్య తదితరులు

## 28 నుంచి ప్రజాప్రస్థానం పాదయాత్ర పునఃప్రారంభం

**అనుమతి రాకున్నా పాదయాత్ర ఆపేది లేదు**

**పాలేరు నుంచే పోటీ చేస్తా :**

**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడిన ఏకైన పార్టీ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీఅని ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మేం కొట్లాడేంత వరకు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉందని ప్రతి పక్షాలకు, అధికార పక్షాలకు తెలియదన్నారు. మంగళవారం లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ప్రజా ప్రస్థాన పాదయాత్ర ఫలితమే ఆయన సంక్షేమ పాలన, అద్భుత ఫథకాలు అన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయంబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత విద్యుత్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆయన పాదయాత్రకు కొనసాగింపుగానే తాము 3500 కిలోమీటర్లు ప్రజాప్రస్థానం పాదయాత్ర పూర్తిచేసుకోవడం జరిగిందన్నారు. రాజశేఖరరెడ్డి మీద ఉన్న అభిమానం, ప్రజల కష్టాలు అడుగడుగునా కనిపించాయన్నారు. ప్రతి చోట కెసిఆర్ వైఫల్యాలు ఎత్తి చూపడం జరిగిందన్నారు. తెలంగాణలో రుణామాఫీ చేయకుండా ప్రతి రైతును అప్పుల పాలు చేశాడన్నారు. వైఎస్సార్ రైతులకు ఎంతో చేసి అండగా నిలిచారని, పెట్టుబడి తగ్గించి రాబడి పెంచారన్నారు. కెసిఆర్ రైతులకు రైతుబంధు ఇస్తూ సబ్సిడీ పథకాలు అన్ని నిలిపివేశారన్నారు. మహిళలకు సున్నావడ్డీకే రుణాలు ఇస్తామని విస్మరించారని, కేజీ టూ పీజీ ఉచిత విద్య ఇస్తామని మాటతప్పారన్నారు. ఆరోగ్య శ్రీ పథకానికి తూట్లు పొడిచి, ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేశారని, పోడు భూములకు పట్టాలు, డబుల్ బెడ్ రూం మరిచి పోయారన్నారు. సిఎం కెసిఆర్ అవినీతిని ప్రశ్నించిన ఏకైక పార్టీ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అన్నారు. అడ్డంకులు, ఒడిదొడుకులు వచ్చినా పాదయాత్ర చేపడతామని, 3500 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. పాదయాత్రను ఆపేందుకు గూండాలతో దాడులు చేయించా రన్నారు. వాహనాలను ధ్వంసం చేశారన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకున్నా కేసులు పెట్టారని, రిమాండ్‌కు అడిగారన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి పాదయాత్ర పునః ప్రారంభిస్తున్నామన్నారు. నా పాదయాత్రను ఆపి సిఎం కెసిఆర్ పెద్ద తప్పు చేశారన్నారు. ఎక్కడైతే ఆపారో అక్కడి నుంచి మొదలు పెడతారన్నారు. మా పాదయాత్ర కెసిఆర్ పాలనకు అంతిమయాత్ర అన్నారు. ఫార్మాలిటీ ప్రకారం పోలీసులకు అనుమతి దరఖాస్తు పెట్టుకున్నామన్నారు. ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ వైఎస్సార్‌టిపి అన్నారు. పాదయాత్ర ఫిబ్రవరిలో ముగించి పాలేరుపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పాలేరు నుంచే పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.

### బస్వాపూర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోతే

# ప్రగతిభవన్ ముట్టడిస్తాం

- బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** నృసింహసాగర(బస్వాపూర్) రిజర్వాయర్ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, లేని పక్షంలో బాధితుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని బిజెపి సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు.నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో, పునరావాసా ప్యాకేజీ మంజూరు చేయడంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయడంలో విపరీతమైన జాప్యం జరుగుతుండడంతో నిర్వాసితులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో పంటలు కూడా పండించుకోలేకపోతున్నారన్నారు. రిజర్వాయర్ నిర్మాణం చివరి దశకు చేరుకున్నప్పటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల కింద ఇచ్చిన మేరకు కొత్త ఇళ్లు మంజూరు చేయలేదన్నారు. రిజర్వాయర్‌లో నీరు నిండితే ఇళ్లను కోల్పోతారన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 1174 ఎకరాలు భూమిని 2019లో 11 టిఎంసి నీటి నిల్వ సామర్థ్యంతో నృసింహసాగర్ రిజర్వాయర్ కోసం ప్రభుత్వం సేకరించాలని నిర్ణయించిందన్నారు. రైతుల నుంచి పరస్పర ఒప్పందంతో దాదాపు 400 ఎకరాలు సేకరించిందన్ని వీరికి రూ.107 కోట్లు అందించారన్నారు. ఇంకా చాలా మందికి పరిహారం చెల్లించాలన్నారు. పరిహారం రాకపోవడంతో పిల్లలకు ఉన్నత చదువులు, పనిదొరకడం లేదని, చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు సిఎం కెసిఆర్ కిసాన్ సర్కార్ గురించి పగటి కలలు కంటున్నారని అన్నారు. సొంత రాష్ట్రంలో రైతుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కేంద్రంలో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ గురించి మరిచిపోవాలన్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి తిమ్మాపూర్ గ్రామస్థుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. దూకుడు పెంచిన ఇడి

**ముగ్గురు నిందితుల ఆస్తుల జప్తు**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెం చింది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్టు చేసి వారి నేరాలకు రుజువులను కోర్టులో సమర్పించిన ఈడీ తాజాగా మంగళవారం నాడు ముగ్గురు నిందితుల ఆస్తుల ను జప్తు చేసింది. ఇందులో ఈ కేసులో కీలక నిందితుడులుగా వున్న సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్, అమిత్ అరోరా ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఇందులో స మీర్ మహేంద్రు ఇంటిని, దినేష్ అరోరాకు చెందిన రెస్టారెంట్‌ను, అయిత్ అరోరా ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ ఆస్తులు ఢిల్లీలోని జోర్‌బాగ్‌తో పాటు మంగోలియా లో వున్నాయని ఈడీ అధికారులు వెల్లడించారు. కాగా ఈడీ జప్తు చేసిన ముగ్గురి ఆస్తుల విలువ 200 కోట్ల రూపాయల వరకు వుండవచ్చని అంచనా. ఈ కేసుకు సం బంధించి ఈడీతో పాటు సిబిఐ వేరు వేరుగా విచారిస్తుండడం తెలిసిందే. రెండు విభాగాలు నిందితులను వేరు వేరుగా అరెస్టు చేయడం, కోర్టులో ఛార్జిషీట్లు దాఖలు చే యడం విదితమే. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈ కేసుకు సంబంధించిన విచారణ జరుగుతోంది. సిబిఐ. ఈడీ అరెస్టు చేసిన నిందితులంతా తీహార్ జైల్లో రిమాండులో ఉన్నారు.

# మద్యం తాగే విషయంలో తగాదా

**సహచరుడిని హత్య చేసిన ఇద్దరికి పదేళ్ల జైలుశిక్ష**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ పరిధిలో ఏడేళ్ల క్రితం మద్యం మత్తులో మద్యం తాగే విషయంలో తలెత్తిన తగాదా కారణంగా తమ సహచరుడిని బీరు బాటిల్‌తో తలపై మోది హత్య చేసిన ఇద్దరు వ్యక్తులకు నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు తలా ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పింది. దీనికి సంబంధించిన వివరాలను జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు.

2016 జూలై 27వ తేదీ రాత్రి పది గంటల సమయంలో యూసుఫ్‌గూడలోని రహమత్‌నగర్‌లో అదే ప్రాంతానికి చెందిన సంధ్యా రాజు అలియాస్ చెక్కు (28) అనే ఆటో డ్రైవర్, ఆవుల చంద్రశేఖర్ అలియాస్ చందు (29), శ్రీరాంనగర్‌కు చెందిన బిజ్జు రమేష్ అలియాస్ బిజ్జు (33) అనే కార్ డ్రైవర్‌లు ఒకచోట చేరి మద్యం తాగుతున్నారు. అయితే ఇదే సమయంలో మద్యం పంపకం, తాగే విషయంలో వీరి మధ్య చిన్నపాటి తగాదా జరిగింది. దీంతో చందు, బిజ్జులు ఆవేశంతో బీరు బాటిల్‌తో సంధ్యారాజు తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే కుప్పకూలాడు. అనంతరం ఇద్దరు నిందితులు పారిపోగా సంధ్యారాజు మరణించాడు. ఈ ఘటనపై హతుడి తల్లి సుగుణ పో లీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టిన జూబ్లీహిల్స్ పోలీసులు ఈ హత్యకు చందు, బిజ్జులు కారణమని తేల్చారు. ఈ కేసులో నిందితు లిద్దరిని మరుసటి రోజునే అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసును అప్పట్లో జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా వున్న వెంకట్ రెడ్డి విచారించారు. ఆ తరువాత ఈ కేసు విచారణను ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి కోర్టులో స్వల్ప వ్యవధిలోనే పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు.

ఇదే సమయంలో ఈ కేసులో 11 మంది సాక్షులను విచారించారు. దీంతో పాటు కోర్టులో 27 మందిని న్యాయమూర్తి విచారించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ ఏడేళ్ల పాటు సాగి మంగళవారం నాడు ముగిసింది. ఈ కేసుకు సంబంధించి నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు జడ్జి పాపి రెడ్డి తీర్పు ఇస్తూ ఇద్దరు నిందితులు హ త్య చేసినట్లు రుజువైనందున ఇద్దరికి పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు తలా ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. కోర్టు తీర్పు తరువాత ఇద్దరు నిందితుల ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శైలజ వ్యవహరించారు. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ నుంచి కోర్టు డ్యూటీ అధికారులుగా కానిస్టేబుళ్లు కార్తిక్, వంశీదీప్ వ్యవహరించారు. హత్య కేసులో నిందితులకు పదేళ్ల జైలు శిక్ష పడేలా చేసిన జూబ్లీహిల్స్ పోలీసులను పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్ అభినందించారు.



పదేళ్ల జైలుశిక్ష పడిన ఇద్దరు ముద్దాయిలు




# మూడో వన్డేలోనూ భారత్‌దే విజయం

## కివీస్‌తో వన్డే సిరీస్ 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసిన భారత్

## 90 పరుగుల తేడాతో మూడో మ్యాచ్ గెలుపు

**ఇండోర్:** కొత్త ఏడాదిలో టీమిండియా మంచి జోరు మీద కనిపిస్తోంది. ఇప్పటికే శ్రీలంకతో జరిగిన టి20, వన్డేసిరీస్‌లను నెగ్గినభారత్ తాజాగా న్యూజిలాం డ్‌పైనా అదే జోరుతో విజయం సాధించింది.మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఒక్కమ్యాచ్‌ను కూడా కివీస్‌కు వదలకుండా మొత్తంమూడు మ్యాచ్‌లు విజయం సాధించింది. ఇండోర్‌లో జరిగినమూడో వన్డేలోభారతక్ష్ 90 పరుగులతేడాతో న్యూజిలాండ్‌పై భారీ విజయంసాధించింది. 386 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిననూజిలాండ్ 41.2 ఓవర్లలో 295 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ డవాన్ కాన్వే 100 బంతుల్లో 138 పరుగులు చేసాడు. 12ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు సాధించాడు. ఒంటరిపోరాటమే చేశాడు. హెన్రీ నికోల్స్ 42 పరుగులతో పర్వాలేదనిపించాడు.

ఇద్దరుమినహా మిగిలిన ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. దాంతోభారత్ ఖాతాలో మూడో వన్డేకూడా చేరింది. భారీ లక్ష్యఛేదనతో బ్యాటింగ్‌కు దిదిన న్యూజిలాండ్‌ఞు హార్ధిక్ పాండ్యా తొలి ఓవర్‌లోనే దెబ్బతీసాడు. డేంజరస్ బ్యాటర్ ఫిన్ అలెన్‌ను బౌల్డ్‌చేసి భారత్‌కు తొలివికెట్‌ను అందించాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన నికోల్స్‌తోకలిసి మరో ఓపెనర్ కాన్వేజట్టును ముందుకు కొనసాగించాడు. ఇద్దరూ రెండో వికెట్‌కు 105 పరుగులజోడించారు. ప్రమాదకరంగా మారిన ఈ జంటను కుల్దీప్ విడదీశాడు. నికోల్స్ కుల్దీప్ బౌలింగ్‌లో ఎల్‌బిగా ఔట్ అయ్యాడు.

తర్వాత వచ్చిన డారిల్‌మిచెల్ 24 కాసేపు కాన్వేకు అండగా నిలిచాడు. కాన్వే మిచెల్‌జంట మూడో వికెట్‌కు 78 పరుగులు జోడించింది. అయితే ఈదశలో బౌలింగ్‌కువచ్చిన శార్దూల్ వరుస బంతుల్లో మిచేల్, టామ్ లాథమ్‌లను ఔట్‌చేసి భారత్‌కు బ్రేక్‌ఇచ్చాడు. సెంచరీ అనంతరం కాన్వేకూడా ఔట్ అయ్యాడు. ఆశలుపెట్టుకున్న బ్రేస్‌వెల్‌ను ఇషాన్‌కిషన్ స్టంపౌట్‌చేసాడు. దాంతో కివీస్‌ఓటమి ఖాయం అయింది. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన భారత జట్టులో ఓపెనర్లు శుభమన్‌గిల్,రోహిత్‌శర్మలు శతకాలతో చెలరేగారు.

గిల్ 789 బంతుల్లో 112 పరుగులు చేసాడు. 13 ఫోర్లు ఐదు సిక్సర్లు రోహిత్‌శర్మ ఐదు సిక్సర్లుసాధిం చాడు. రోహిత్‌శర్మ 85 బంతుల్లో 101పరుగులుచేసాడు.తొమ్మిదిఫోర్లు, ఆరుసిక్స్ లతో చెలరేగిపోయారు. వీరిధాటికి భారత్ ఒకదశలో 24.1 ఓవర్లలో 200 మార్కునమోదుచేసింది. ఆసమయంలో భారత్ 450కిపైగా పరుగులుచేస్తుందని అంచనావేసారు. అయితే సెంచరీలతర్వాత వీరిద్దరూ ఔట్ అవడం, తర్వాత వచ్చిన బ్యాటర్స్ విఫలం కావడంతో భారత్ 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 385 పరుగులుచేసింది. కివీస్ బౌలర్ డఫీ, టిక్నర్‌లు చెరో మూడువికెట్లుతీసారు.




## ఓపెనర్ల సెంచరీలతో కివీస్‌కు వణుకు!

**ఇండోర్:** భారత్ న్యూజిలాండ్‌జట్లమధ్య జరుగుతున్న మూడో వన్డేపరంగా స్టార్ ఓపెనర్లు రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్‌సెంచరీలుసాధించారు. న్యూజిలాండ్‌తో ఇండోర్‌వేదికగా జరుగుతున్న చివరి వన్డేలో ముందుగా రోహిత్‌శర్మ సెంచరీ సాధించగా ఆవెంటనే యువ ఓపెనర్‌శుభమన్‌గిల్ శతకం సాధించాడు. రోహిత్‌శర్మ 85 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, ఆరుసిక్స్‌లతో సెంచరీ సాధించాడు. 101 పరుగులుచేసాడు. గిల్‌కూడా 73 బంతుల్లో 13 ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 104 పరుగులుచేసి చెలరేగిపోయారు. ఈ సిరీస్‌లో గిల్‌కు ఇది రెండోసెంచరీకాగా మూడేళ్ల తర్వాత రోహిత్‌శర్మ శతకం సాధించాడు. చివరిసారిగా 2020లో బెంగలూరువేదికగా ఆసీస్ సెంచరీబాదిన రోహిత్ గడచిన మూడేళ్లుగా నిలకడలేమి ఫామ్‌తో ఇబ్బందిపడ్డాడు. ఈసెంచరీతో అత్యధిక సెంచరీలు బాదిన జాబితాలో రికీపాంటింగ్ సరసన రోహిత్ నిలిచాడు. 365 ఇన్నింగ్స్‌లో రోహిత్ రికీ 30 సెంచరీలుచేస్తే రోహిత్‌శర్మ 234 ఇన్నింగ్స్‌లోనే ఈరికార్డుసాధించాడు. సచిన్ టెండూల్కర్ 49సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 261 ఇన్నింగ్స్‌లో 46 సెంచరీలతో రెండోస్థానంలో ఉన్నాడు. మ్యాచ్‌కుముందే సెంచరీచేస్తానని చెప్పిన రోహిత్ మాట నిలబెట్టుకున్నాడు. ఆరుసిక్స్‌లు బాదిన రోహిత్‌శర్మ వన్డేక్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాటర్లజాబితాలోనిలిచాడు. ఈక్రమంలోనే శ్రీలంక దిగ్గజం సనత్‌జయసూర్య 272ను రోహిత్ అధిగమించాడు. షాహిద్ అఫ్రిది 351, క్రిస్‌గేల్ 331 రోహిత్‌కంటేముందున్నారు.

## పేసర్ షమీకి షాక్.. మాజీ భార్యకు భరణం ఇవ్వాల్సిందే!



**కోల్‌కత్తా:** భారత స్టార్‌పేసర్ మహ్మద్‌షమీకి కోర్టులో చుక్కెదురయింది. షమీ మాజీ భార్య హసీన్‌జహాన్‌కు ఆతడు నెలకు లక్షా 30 వేల చొప్పున భరణం చెల్లించాలని కోల్‌కత్తాకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఇందులో రూ.50వేలు మాజీ భార్య హసీన్‌ఖర్చుల నిమిత్తం కుమార్తెపోషణకోసం మరో 80వేలు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ జంట విడిపోయిన అనంతరం కూతురు తన తల్లి హసీన్‌జహాన్‌వద్దే ఉంటోంది. ఈ భరణంపై హసీన్ అసంతృప్తి వ్యక్తంచేసింది. తమ ఖర్చులకోసం భరణం కింద నెలకు రూ.10 లక్షలు ఇవ్వాలని ఆమెకోరుతోంది. ఇందులో రూ.7 లక్షలు తన ఖర్చులకోసం కాగా మిగిలిన ఖర్చులుమూడు లక్షలు తన కుమార్తెకోసమని ఆమె చెపుతోంది. ఈ కేసుపై ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు సోమవారం తీర్పుచెప్పింది. ఈతీర్పుపై అసంతృప్తి వ్యక్తంచేసిన హసీన్‌జహాన్ ఉన్నతన్యాయస్థానంలో అప్పీలుచేస్తామని ప్రకటించింది.

## రాహుల్ అతియాల వివాహబంధం

### ఖండాలాలో ఇరుకుటుంబాలమధ్య ఒక్కటయిన జంట



ముంబయి: భారత స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఇంటివాడయ్యాడు. కొన్నేళ్లుగా తానుప్రేమిస్తున్న సినీ నటి అతియాశెట్టిని సోమవారం వివాహమాడాడు. మహారాష్ట్రలోని ఖండాలాలో అతియా తండ్రి బాలివుడ్‌నటుడు సునీల్‌శెట్టికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో వీరి పెళ్లిజరిగింది. ఇరుకుటుంబాల సభ్యులు సన్నిహితు లసమక్షంలో రాహుల్, అతియాలు ఒక్కటయ్యారు. పెళ్లి అనంతరం ఈ జంట బయట వేచిచూస్తున్న మీడియా ప్రతినిదుల ముందుకువచ్చి ఫోటోలకు ఫోజులిచ్చింది. తమ పెళ్లిఫోటోలను రాహుల్ అతియా సామాజిక మాధ్యమాల్లోకూడా పోస్టుచేసారు. అతియా వెలుగులో నేను ప్రేమించడం నేర్చుకున్నా. ఈరోజు అత్యంత ఇష్టమైన వ్యక్తులమధ్య మా ఇంట్లోమేం పెళ్లిచేసుకున్నామని తెలిపారు. ఇది మాకెంతో ఆనందాన్నిచ్చే అంశమని, మా ఈ ప్రయాణానికి మీ అందరి ఆశీస్సులుకావాలని రాహుల్ అన్నాడు. 30 ఏళ్ల రాహుల్ తనతో సమాన వయసున్న అతియాతో కొన్నేళ్లనుంచి ప్రేమలో ఉన్నాడు. కొంతకాలం తమ ప్రేమను దాచి ఉంచిన ఈ జంట తర్వాత బహిరంగపరిచింది. పెళ్లికోసమే రాహుల్ న్యూజిలాండ్‌తోవన్డే, టి20 సిరీస్‌లకు దూరంగా ఉన్నాడు.

## ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్ ఎంపిక

### మహిళల్లో ముగ్గురు, పురుషుల్లో ఇద్దరు భారత్‌జట్టునుంచి ఎంపిక



**న్యూఢిల్లీ:** వన్డేఫార్మాట్‌లో గత ఏడాది అద్భుతంగా రాణించిన ఆటగాళ్లతోకూడిన వన్డే టీమ్ ఆఫ్‌ది ఇయర్ 2022ను ఐసిసి ప్రకటించింది. పురుషులు, మహిళల జట్లను ఐసిసి విడుదచలేసింది. వీటిలో ఐదుగురికి ఛాన్స్‌రాగా ముగ్గురు మహిళా క్రికెటర్లున్నారు. పురుషులవిభాగంలో టీమిండియా నుంచి ఇద్దరు ఆటగాళ్లకు అవకాశం దక్కింది. ఇందులో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ,మాజీ సారథి విరాట్‌కోహ్లీ. డబుల్‌సెంచరీసాధించిన ఇషాన్‌కిషన్, గిల్‌లకు స్థానం దక్కలేదు. ఐసిసి ప్రకటించిన జట్టుకు పాక్‌సారథి బాబర్ ఆజమ్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసింది. భారత్‌నుంచి మిడిలార్డర్ బ్యాటర్‌తోపాటు బౌలర్‌నుమాత్రమే సెలక్ట్‌చేయడం విశేషం. గత ఏడాది వరుసగా అర్ధశతకాలుసాధించిన శ్రేయస్ అయ్యర్‌తోపాటు వన్డేల్లో అద్భుతంగా బౌలింగ్‌చేసిన సిరాజ్‌కు మాత్రమే అవకాశం దక్కింది. అయ్యర్ 17 మ్యాచ్‌ల్లో 724 పరుగులుసాధించగా సిరాజ్ 15 వన్డేల్లో 24 వికెట్లుతీసాడు. జింబాబ్వేకు సంచలన విజయాలు అందించిన ఆ జట్టు బ్యాటర్ సికిందర్‌రజాను ఎంపికచేసిన ఐసిసి బంగ్లా ఆల్‌రౌండర్ మెహిదీ హసన్‌ను కూడా తీసుకుంది. ఆస్ట్రేలియా యువబ్యాటర్ ట్రావిస్ హెడ్, వెస్టిండీస్‌నుంచి షైహోప్, న్యూజిలాండ్ తాత్కాలిక కెప్టెన్ టామ్ లాథమ్‌ను ఎంపికచేసింద.ఇ మొత్తం11మంది సభ్యుల్లో ఇద్దరు ఆల్‌రౌండర్లుకాగా, ఐదుగురు స్పెసలిస్టు బ్యాటర్లు, మరోనలుగురు బౌలర్లు ఉన్నారు. కేవలం ఒకేఒక్క స్పిన్నర్ ఆడమ్‌జంపానుమాత్రమే తుదిజట్టులోకి తీసుకున్నారు. ఎలంక, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్‌లనుంచి ఒక్కరికీ ఛాన్స్‌లేదు. ఇక మహిళా జట్టులో మహిళల వన్డే టీమ్ ఆఫ్‌ది ఇయర్జట్టులోనూ ముగ్గురుభారత్‌ప్లేయర్లుస్థానం సంపాదించారు. ఇద్దరు బ్యాటర్లు కాగా మరొకరు బౌలింగ్ జాబితాలో దక్కించుకున్నారు. టీమ్ ఇండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్, వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన, టాప్ బౌలర్‌రేణుకాసింగ్‌ను ఐసిసి ఎంపికచేసింది. స్మృతి మంధాన గత క్యాలెండర్‌సంవత్సరంలో ఒకసెంచరీ ఆరు అర్ధశతకాలను నమోదుచేయగా కెప్టెన్ హర్మన్ రెండుసెంచరీలు, ఐదు అర్ధశతకాలను చేసింది. ఇకరేణుకాసింగ్‌కేవలం ఏడు మ్యాచ్‌ల్లోనే 18 వికెట్లుతీసింది. ఐసిసి ప్రకటించిన 2022 జట్టులో ఆలీసా హీలీ, బెత్‌మూనీ, స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్‌కౌర్, రేణుకాసింగ్, లారా వోల్వార్ట్, అయబొంగ ఖాకా, షబ్నిమ్ ఇస్మాయిల్, నాట్‌స్కివెర్‌సోఫీ ఎక్లెస్టోన్ అమేలియా కెర్ వంటి స్టార్లుఉన్నారు.

## ఆటో రంగంలోనూ ఉద్యోగాల కోత షురూ

**వాషింగ్టన్, జనవరి 24:** ఇప్పటి వరకు ఐటి రంగంలోని కంపెనీలు మాంద్యం, ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో భారీగా ఉద్యోగుల కోతలను ప్రకటించాయి. అయితే ఇప్పుడు ఈ కోతలు దావానలం ఇతర రంగాలకు కూడా పాకుతోంది. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ప్రముఖ కార్ల తయారీదారు ఫోర్డ్ కూడా ఉద్యోగుల తొలగింపులకు దిగుతోంది. యుఎస్ కార్ల తయారీ సంస్థ ఫోర్డ్ యూరప్‌వ్యాప్తంగా 3,200 మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్రయత్నిస్తోంది. దీనికి తోడు కంపెనీ కొన్ని ఉత్పత్తుల అభివృద్ధి పనులను యుఎస్‌కి మార్చాలని ప్లాన్ చేసినట్లు తెలిసింది. అందుకే కంపెనీ అభివృద్ధి పనులలో 2,500 మందిని, అడ్మిన్ డిపార్ట్‌మెంట్లో 700 మందిని తొలగించాలని చూస్తోంది. కంపెనీ తీసుకోనున్న ఈ నిర్ణయం వల్ల జర్మనీకి చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభావితమవుతారని తెలుస్తోంది. కార్‌మేకర్ కొలోన్ సైట్‌లో దాదాపు 14వేల మంది ఉద్యోగులను కలిగి ఉంది. అలాగే ఐరోపాలో సుమారు 45వేల మంది ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తోంది. అయితే ఈ తొలగింపులు ఇక్కడికి పరిమితం అవుతాయా లేక రానున్న కాలంలో మరింతగా పెరుగతాయా అనే విషయంపై ఎలాంటి స్పష్టత లేదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రవాణా వాహనాలను శిలాజ ఇంధనం నుంచి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. దీనిలో భాగంగా అటు తయారీ సంస్థలకు,ఇటు వినియోగదారులకు మంచి ప్రోత్సాహకాలను కూడా అందిస్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ఫోర్డ్ మోటార్స్ కొత్తగా 7 ఎలక్ట్రిక్ మోడళ్లను మార్కెట్లోకి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. వీటి కోసం జర్మనీ, టర్కీలలో తయారీ సైట్లను కూడా ప్లాన్ చేస్తోంది.




## సంపన్నుల్లో అదానీ నంబర్ 4

**న్యూఢిల్లీ, జనవరి 24:** ప్రపంచ సంపన్నుల జాబితా నుంచి బిలియనీర్, అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, గౌతం అదానీ నాలుగో స్థానానికి పడిపోయారు. తాజా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అదానీ ఈ జాబితాలో మూడో స్థానం నుంచి ప్రస్తుతం నాలుగవ స్థానంలో ఉన్నారు. గత 24 గంటల్లో అదానీ నికర విలువ 872 మిలి యన్ డాలర్లకు పడిపోయింది. గత యేడాది నుంచి అదానీ 683 మిలియన్‌డాలర్ల సంపదను కోల్పోయారు. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, ఫ్రెంచ్ విలాసవంతమైన బ్రాండ్ లూయిస్ విట్టన్ వ్యవస్థాపకుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ మొత్తం నికర విలువ 188 బిలియన్ డాలర్లు టాప్‌లో ఉన్నారు. టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ 45 బిలియన్ డాలర్లతో నికర విలువతో రెండో స్థానంలో ఉండగా, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 121 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలోకి దూసుకొచ్చారు. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ 84.7 బిలియన్ డాలర్ల నికర విలుతో ప్రపంచంలోని పన్నెండవ సంపన్న వ్యక్తిగా నిలిచారు. అంతకుముందు ముఖేష్ అంబానీ తొమ్మిదో స్థానంలో ఉన్నారు. మరో వైపు చైనాలో మాంద్యం దెబ్బ చైనాకు చెందిన బిలియనీర్ హుయ్ కా యాన్‌ను గట్టిగా తాకింది. అతిపెద్ద రియల్ ఎస్టేట్ ఎవర్‌గ్రాండే గ్రూప్‌కు చైర్మన్ యాన్ సంపద ఏకంగా 93శాతం కుప్ప కూలింది. 42 బిలియన్ డాలర్ల సంపద కాస్తా 3 బిలియన్ డాలర్లకు పడిపోయింది.



## ఐఐఎఫ్ఎల్ ఫలితాలు భేష్

**ముంబై, జనవరి 24:** ఐఐఎల్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసిక ఫలితాలను తాజాగా విడుదల చేసింది. ఈ క్రమంలో 10శాతం ఆదాయ వృద్ధిని నమోదు చేస్తూ రూ.415 కోట్లకు చేరుకుంది. మూడవ త్రైమాసికంలో మంచి ఫలితాలతో పాటు తన ఇన్వెస్టర్లకు మరిన్ని లాభాలను అందించాలని కంపెనీ నిర్ణయించింది. మంచి ఆర్థిక ఫలితాలను నమోదు చేసిన కంపెనీ ప్రతి షేరుకు రూ.17 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. దీనికి తోడు ఇన్వెస్టర్లు కలిగి ఉన్న ఒక్కో షేరుకు మరో షేరును బోనస్ రూపంలో ఐఐఎఫ్ఎల్ అందించనుంది. దీనికి తోడు షేర్లను 1:2 రేషియోలో స్ప్లిట్ చేయాలని నిర్ణయించింది. ఈ ప్రకటనల నేపథ్యంలో స్టాక్ తన యేడాది గరిష్టస్థాయి ధర అయిన రూ.2,029.65 స్థాయికి చేరుకుంది. డివిడెండ్ చెల్లింపుకు జనవరి 30, 2023ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది. కంపెనీ డివిడెండ్ సొమ్మును ఇన్వెస్టర్లకు ఫిబ్రవరి 18, 2023 శనివారం లేదా అంతకుముందు చెల్లిస్తుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో మార్చి 18, 2023 నాటికి స్టాక్ స్ప్లిట్ పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు మార్కెట్లో లిక్విడిటీని పెంచాలని కంపెనీ భావిస్తోంది. దీనికి తోడు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను కూడా ప్రకటించారు. ఐఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్ డిసెంబర్ త్రైమాసికంలో నికర లాభం 12.2శాతం పెరిగి రూ.171.54 కోట్లకు చేరుకుంది. మూడవ త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.530.95 కోట్లుగా ఉంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.570.62 కోట్లతో పోలిస్తే ప్రస్తుతం 7శాతం తగ్గింది.

## 'లాకర్' గడువు పొడిగించిన ఆర్‌బిఐ

**ముంబై, జనవరి 24:** సవరించిన సేఫ్ డిపాజిట్ లాకర్ల ఒప్పందాలను కస్టమర్లతో బ్యాంకులు కుదుర్చుకోవాల్సి ఉండగా, ఇందుకు ఈ యేడాది చివరి వరకు గడువును ఆర్‌బిఐ పొడిగించింది. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుగుణంగా లాకర్ల ఒప్పందాల్లో మార్పులు చేసి, వాటిపై కస్టమర్ల సమ్మతి తీసుకోవాలంటూ 2021 ఆగస్టులోనే ఆర్‌బిఐ అన్ని బ్యాంకులను కోరింది. "పెద్ద సంఖ్యలో కస్టమర్లు నవీకరించిన లాకర్ ఒప్పందాలపై సంతకాలు చేయాల్సి ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది. గడువులోపు లాకర్ ఒప్పందాలను తిరిగి కుదుర్చుకోవాలంటూ కస్టమర్లకు చాలా వరకు బ్యాంకులు తెలియ చేయలేదు. కనుక 2023 ఏప్రిల్ 30 నాటికి లాకర్ ఒప్పందాలను తిరిగి కుదుర్చుకోవాల్సిన విషయాన్ని కస్టమర్లకు బ్యాంకులు విధిగా తెలియచేయాలని కోరాం. జూన్ 30నాటికి కనీసం 50శాతం, సెప్టెంబర్ 30నాటికి కనీసం 75శాతం కస్టమర్లతో ఒప్పందాలు చేసుకోవాలి. ఒప్పందం కాపీని కస్టమర్‌కు అందించాలి" అని తాజా ఆదేశాల్లో ఆర్‌బిఐ పేర్కొంది. జనవరి1 నాటికి ఒప్పందాలు చేసుకుని లాకర్లను స్తంభింపచేస్తే, వాటిని తిరిగి విడుదలచేయాలని ఆదేశించింది.





## 'వాషింగ్టన్ పోస్ట్' అమ్మేస్తున్న బెజోస్

**న్యూయార్క్, జనవరి 24:** అమెరికాలో ప్రధాన వార్తాపత్రిక అయిన వాషింగ్టన్ పోస్ట్‌ను దాని యజమాని జెఫ్ బెజోస్ విక్రయించనున్నారంటూ అగ్రరాజ్యంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఫుట్‌బాల్ క్రీడను అమితంగా ఇష్టపడే ఆయనే ఓ జట్టును కొనుగోలు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అందుకోసమే ఆయన వాషింగ్టన్ పోస్ట్‌ను విక్రయించాలనుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'న్యూయార్క్ పోస్ట్' ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. వాషింగ్టన్ పోస్ట్ అధికార ప్రతినిధులతో పాటు స్వయంగా జెఫ్ బెజోస్ కూడా వార్తల్ని ఖండించినట్లు 'సిఎన్ఎన్' తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్‌ను విక్రయించే ఆలోచన లేదని బెజోస్ స్పష్టం చేసినట్లు వెల్లడించింది. న్యూయార్క్ పోస్ట్ ప్రచురించిన కథనంలో ఏ మాత్రం వాస్తవం లేదని వారు పేర్కొన్నట్లు తెలిపింది. ఇదేవిషయాన్ని ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ సీనియర్ ఉద్యోగులతోనూ బెజోస్ స్పష్టం చేసినట్లు రాసుకొచ్చింది. అయితే ఇటీవల ఆయన సిఎన్ఎన్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో 'వాషింగ్టన్ కమాండర్స్' అనే ఫుట్‌బాల్ జట్టును కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్నామనిమాత్రం పరోక్షంగాసంకేతాలిచ్చింది. 'వాషింగ్టన్ కమాండర్స్' జట్టు యాజమాన్యంలో చాలా నిర్వహణలోపాలు ఉన్నట్లు వాషింగ్టన్ పోస్ట్ గతంలో పలు కథనాలను ప్రచురించింది. స్వయంగా జట్టుయజమాని డ్యాన్స్ స్నైడర్‌పైనా అనేక ఆరోపణలున్నాయని తెలిపింది.

## వాణిజ్యం

## కంపెనీ వృద్ధి కోసమే తొలగింపులు: పిచాయ్

**వాషింగ్టన్, జనవరి 24:** కంపెనీ వృద్ధి నెమ్మదించిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు విషయంలో కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ అన్నారు. ఈ విషయంలో స్పష్టమైన కచ్చితమైన, ముందస్తుగా నిర్ణయం తీసుకోకపోయి ఉంటే సమస్య మరింత పెద్దదై పరిస్థితి చాలా దారుణంగా మారి ఉండేది అని ఆయన అన్నట్లు బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. ఉద్యోగులతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు వెల్లడించింది. కేవలం ఉద్యోగుల తొలగింపుల ఈ ప్రక్రియ ఆగిపోదని కూడా పిచాయ్ తాజా సమావేశంలో స్పష్టం చేసినట్లు సమా చారం. బోనస్‌లు కంపెనీ వృద్ధికి అను సంధానించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో బాధ్యతాయుత నాయకత్వ హోదాల్లో ఉన్న అందరికీ ఈ యేడాది బోనస్‌లు తగ్గుతాయని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు సుదీర్ఘ కాలం కంపెనీలో పనిచేసి తాజాగా ఉద్యోగం కోల్పోయిన వారికి పరిహార ప్యాకేజీని సిద్ధం చేస్తున్నట్లు మరో ఉన్నతోద్యోగి పేర్కొ న్నారు. ప్రాధాన్య అంశాల్లో పెట్టుబడులను కొనసాగించి, కంపెనీ భవిష్యత్‌ను పరి రక్షించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రుత్ పోరట్ అన్నారు. ఈ విషయంలో వీలైనంత త్వరగా, స్పష్టంగా వ్యవహరిస్తేనే దీర్ఘ కాల పెట్టుబడులు పెట్టే సామర్థ్యం ఏర్పడుతుందని తాము భావించినట్లు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయంగా 12వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గత శుక్రవారం గూగుల్ వెల్లడించిన విషయం విదితమే.




## సెన్సెక్స్ లాభం, నిఫ్టీలో నష్టం

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 37.08 పాయింట్లు పెరిగి 60,978.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ మాత్రం 0.25శాతం క్షీణించి 18,118.30 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.64గా ఉంది. టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా కమ్యూనికేషన్స్ షేరు మంగళవారం 4.26శాతం క్షీణించి రూ.1,324 వద్ద నిలిచింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీలాభం 7.3 శాతం కుంగడమే దీనికి కారణం. ఈయేడాది మూడో త్రైమాసికంలో జెన్సార్ టెక్ లాభాలు వార్షిక ప్రాతిపదికన రూ.56.8 కోట్ల నుంచి రూ.76.5 కోట్లకు పెరిగాయి. దీంతో కంపెనీ షేరు 3.18 శాతం పెరిగి రూ.228.50 వద్ద నిలిచింది. డిసెంబరు త్రైమాసికంలో మారుతీ సుజుకీ లాభం రెండింతలకుపైగా పెరిగింది. దీంతో ఈ సంస్థ షేరు 3.27 శాతం పెరిగి రూ.8,698.60 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14